

నంది పత్రిక

మా కలం - సామాన్యుడి బలం

జాతీయ తెలుగు దిన పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

RNI-APTEL/2023/88162



ఎడిటర్: మహేష్ యాదవ్ | ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ | సంపుటి : 4 | No: KNL/3-77(D)/2026-2028 | సంచిక : 294 | మంగళవారం 03- నవంబర్ - 2026 | పేజీలు : 12 | వెల-3

Published From : KURNOOL circulated at Nandyal Alluri SitharamaRaju,Anakapalli,Anantapur,Annamayya,Bapatla,Chittoor, Konaseema,East Godavari,Eluru,Guntur,Kakinada,Krishna,,NTR, Palnadu,Parvathipuram Manyam,Prakasam,Nellore,Sri Sathya Sai,Srikakulam,Tirupati,Visakhapatnam,Vizianagaram,West Godavari, YSR Kadapa,Hyderabad,Ranga Reddy,Medchal-Malkajgiri,Warangal,Hanamkonda,Nizamabad,Karimnagar, Khammam,

చొరబాటుదారుల ఓట్లు తొలగించాల్సిందే!

దేశంలో లేని వారి ఓట్లు 3 కోట్లకు పైనే..

అమిత్ షా సంచలన వ్యాఖ్యలు

కాంగ్రెస్‌ది ఓటు బచావో ర్యాలీ కాదు..

చొరబాటుదారులను కాపాడే ర్యాలీ

ఈవీఎంలు, ఎస్ఐఆర్‌పై చర్చకు సిద్ధం..

రాహుల్, రేవంత్‌కు సవాల్

హైదరాబాద్, నందిపత్రిక

దేశంలో చొరబాటుదారుల ఓట్ల వ్యవహారంపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో లేని వారి ఓట్లు 3 కోట్లకు పైగా ఉన్నాయని పేర్కొన్నారు. అలాంటి చొరబాటుదారుల ఓట్లను తొలగించాలా? వద్దా? అని కాంగ్రెస్



నవంబర్ 11 నుంచి కేటీఆర్ బస్సు యాత్ర..

హైదరాబాద్, నందిపత్రిక

29న భారీ బహిరంగ సభ



కేటీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ బస్సు యాత్రకు సన్నాహాలు

మేడిగడ్డ నుంచి గోదావరి బేసిన్ వరకు యాత్ర

రైతుల సాగునీటి కష్టాలను ఎండగట్టడమే లక్ష్యం



బాలసుబ్రహ్మణ్యం మృతి బాధాకరం

విశ్రాంత ఐపీఎస్ అధికారి బాలసుబ్రహ్మణ్యం పార్థివదేహానికి నివాళులర్పించిన చంద్రబాబు

క్యాన్సర్‌తో పోరాడుతూనే విధుల్లో కొనసాగారని గుర్తు చేసుకున్న ముఖ్యమంత్రి

పాలనలో విప్లవాత్మక మార్పులు తెచ్చారని కొనియాడిన సీఎం

ఆయన మృతి పోలీసు శాఖకు తీరని లోటు అని వ్యాఖ్య

2లో



మురసు పంజా

ఈ అర్ధరాత్రి తీరం తాకనున్న 'మురసు' తుపాను..

నేటి అర్ధరాత్రి నెల్లూరు-నర్సాపురం మధ్య తీరం దాటే అవకాశం

ఒంగోలుకు 170 కి.మీ దూరంలో కేంద్రీకృతం

గంటకు 120 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీచే ప్రమాదం

కోస్తాంధ్ర, రాయలసీమ, తెలంగాణలో అతి భారీ వర్షాలు

మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని అధికారుల హెచ్చరిక

2లో

మురసు తుపాను ఎఫెక్ట్

ఏపీలో పలు జిల్లాల్లో స్కూళ్లు, కాలేజీలకు సెలవు

మురసు తుపాను హెచ్చరికలతో ఏపీ అప్రమత్తం

పలు జిల్లాల్లో విద్యాసంస్థలకు సెలవు ప్రకటన

నెల్లూరునర్సాపురం మధ్య ఒంగోలు సమీపంలో తీరం దాటే అవకాశం

2లో

కృష్ణా, గుంటూరు సహా ఐదు జిల్లాలకు రెడ్ అలర్ట్

ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన 'మురసు' తీవ్ర తుపాను ఆంధ్రప్రదేశ్ తీరం వైపు వేగంగా దూసుకొస్తోంది. ఇది ఏపీపై పెను ప్రభావాన్ని చూపేందుకు సిద్ధమైంది. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, ఈ తుపాను నవంబర్ 2వ తేదీ (సోమవారం) అర్ధరాత్రి 11:30 గంటల నుంచి మరుసటి రోజు, నవంబర్ 3వ తేదీ (మంగళవారం) తెల్లవారుజామున 4:00 గంటల మధ్యలో నెల్లూరు, నర్సాపురం మధ్య, ఒంగోలుకు దక్షిణంగా తీరాన్ని దాటే అవకాశం ఉంది. తీరం దాటే సమయంలో గంటకు 100 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీస్తాయని, గరిష్ఠంగా గాలి వేగం గంటకు 120 కిలోమీటర్లకు చేరుకోవచ్చని అధికారులు హెచ్చరించారు. ప్రస్తుతం ఈ తుపాను పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో, నెల్లూరుకు ఆగ్నేయంగా 110 కిలోమీటర్లు, బాపట్లకు 190 కిలోమీటర్లు, తిరుపతికి 160 కిలోమీటర్లు, కావలికి 130 కిలోమీటర్లు, ఒంగోలుకు ఆగ్నేయంగా 170 కిలోమీటర్ల

రీపోలింగ్ అన్ని కేంద్రాల్లో నిర్వహించాలి



ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంపై ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో అధికార కూటమి భారీ ఎత్తున రిగ్గింగ్, దౌర్జన్యాలకు పాల్పడిందని, ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ

చంద్రబాబు ప్రభుత్వంపై ఏపీసీసీ చీఫ్ షర్మిల తీవ్ర విమర్శలు

ఎన్నికల్లో భారీగా రిగ్గింగ్, దౌర్జన్యాలకు పాల్పడ్డారని ఆరోపణ

రిగ్గింగ్‌లో చంద్రబాబు సొత్ బీహార్‌ను మించిపోయారని వ్యాఖ్య

అక్రమాలు జరిగిన చోట ఈ-పోలింగ్ నిర్వహించాలని ఈసీకి డిమాండ్

దోషులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

2లో

మురసు తుపానుపై పవన్ కల్యాణ్ సమీక్ష..

నాలుగు జిల్లాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం

అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ సీఎం ఆదేశం

లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచన

విద్యుత్, తాగునీటి పునరుద్ధరణకు తక్షణ చర్యలు చేపట్టాలన్న పవన్

2లో



మురసు తుఫాను ముంచుకొస్తున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. తుపాను పరిస్థితులపై అధికారులతో చర్చించి, యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండాలని కీలక ఆదేశాలు జారీ చేశారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల అధికారులతో ఆయన సమావేశమయ్యారు.

ప్రతి మండలంలో కూటమి జెండాలు రెపరెపలాడాలి


జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలపై చంద్రబాబు దిశానిర్దేశం

రాష్ట్రంలోని 28 జిల్లా పరిషత్ స్థానాలనూ కైవసం చేసుకోవాలని లక్ష్య నిర్దేశం

కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచన

పట్టణ స్థానిక ఎన్నికల కౌంటింగ్‌లో అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం

తుఫాన్ల సమయంలోనూ ఎన్నికలు, పాలనపై ఏకకాలంలో దృష్టి సారించామన్న సీఎం



రాష్ట్రంలోని ప్రతి మండలంలోనూ తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి జెండాలు రెపరెపలాడాలని, ఆ దిశగా ఎంపీటీసీ స్థానాల్లో పైచేయి సాధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా కూటమి పార్టీల ముఖ్యనేతలతో ఆయన సోమవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.

2లో

పులివెందుల పులి అన్నారు.. ఓటేయకుండా వెళ్లారు



పులివెందులలో ఓటు హక్కు వినియోగించుకోని జగన్

ఇది జగన్ రాజకీయ పిరికితనానికి నిదర్శనమన్న అచ్చెన్నాయుడు

2లో

ఓటమి భయంతోనే వైసీపీ హింసను ప్రేరేపిస్తోందని విమర్శ

నవంబర్ 11 నుంచి కేటీఆర్ బస్సు యాత్ర..

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బస్సుయాత్రకు సిద్ధమవుతున్నారు. ఈ విషయాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ వెల్లడించారు. నవంబర్ 11 నుంచి 14వ తేదీ మధ్య రెండు రోజుల పాటు కేటీఆర్ బస్సు యాత్ర చేపడతారని తెలిపారు. మేడిగడ్డ నుంచి ప్రారంభమయ్యే ఈ యాత్ర, గోదావరి పరీవాహక ప్రాంతంలోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల మీదుగా సాగుతుందని వివరించారు. ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిని పరిశీలిస్తూ, రైతుల ఇబ్బందులను ఆధారాలతో ప్రజలకు వివరిస్తామని పేర్కొన్నారు. మరోవైపు, తెలంగాణ ఉద్యమంలో చారిత్రక ఘట్టమైన దీక్షా దివస్‌ను పురస్కరించుకుని నవంబర్ 29న భారీ బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించినట్లు గంగుల తెలిపారు. 2009లో కేసీఆర్‌ను అరెస్టు చేసిన అలుగునూరు లేదా నుస్తులాపూర్ ప్రాంతంలో ఈ సభను ఏర్పాటు చేయనున్నామన్నారు. ఈ సభకు సుమారు 50 వేల మంది ప్రజలను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.

రీపోలింగ్ అన్ని కేంద్రాల్లో నిర్వహించాలి:

చేయడమేనని ఆమె ఆరోపించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. "రిగ్గింగ్ అనే పదానికి కూటమి ప్రభుత్వం కొత్త నిర్వచనం ఇచ్చింది. రిగ్గింగ్ చేయడంలో చంద్రబాబు సౌత్ బీహార్‌ను మరిపించారు. ప్రజల్లో మద్దతు లేక, ఓటమి భయంతోనే బూత్ క్యాప్చరింగ్, దొంగ ఓట్లతో గెలవాలని చూడటం సిగ్గుచేటు" అని షర్మిల విమర్శించారు. ఎన్నికల సంఘాన్ని బానిసగా చేసి, ప్రజల తీర్పును అపహాస్యం చేశారని, ఇది దేశ ఎన్నికల చరిత్రలోనే ఒక చీకటి అధ్యాయమని ఆమె అభివర్ణించారు. ఒకవైపు పారదర్శకత అని నీతులు చెబుతూ, మరోవైపు అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఎన్నికల వ్యవస్థను శాసించడం ఎలాంటి ప్రజాస్వామ్యమని షర్మిల ప్రశ్నించారు. ప్రశాంత వాతావరణంలో కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా భయానక పరిస్థితుల్లో, దాడులు, దౌర్జన్యాల మధ్య ఎన్నికలు జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అక్రమాలపై రాష్ట్ర ఎన్నికల సంఘం తక్షణమే స్పందించాలని షర్మిల డిమాండ్ చేశారు. బూత్ క్యాప్చరింగ్, దొంగ ఓట్లు, దౌర్జన్యాలు జరిగినట్లు వీడియో ఆధారాలు ఉన్న ప్రతి పోలింగ్ కేంద్రంలో వెంటనే పోలింగ్ రద్దు చేసి, రీ-పోలింగ్ నిర్వహించాలని కోరారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లోని వెబ్‌కాస్టింగ్, సీసీటీవీ ఫుటేజ్‌లను నిష్పక్షపాతంగా పరిశీలించాలని, అక్రమాలకు సహకరించిన రిటర్నింగ్, ప్రిసైడింగ్ అధికారులు, పోలీసులపై కఠిన క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.


పులివెందుల పులి అన్నారు.. ఓటేయకుండా వెళ్లారు:

పులివెందుల పులి అని గొప్పలు చెప్పుకునే వైసీపీ అధినేత జగన్ తన సొంత నియోజకవర్గంలో ఓటు హక్కు వినియోగించుకోకుండానే వెనుదిరిగారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రంగా విమర్శించారు. ఇది జగన్ రాజకీయ పిరికితనానికి నిదర్శనమని, ప్రజల తీర్పును ఎదుర్కొనే ధైర్యం లేకే ఎన్నికల ప్రక్రియను వివాదాస్పదం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. పులివెందుల మున్సిపల్ ఎన్నికల సందర్భంగా చోటుచేసుకున్న పరిణామాలపై ఆయన స్పందించారు. ఐదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన వ్యక్తి, కనీసం తన ఓటు హక్కును కూడా వినియోగించుకోలేకపోవడం సిగ్గుచేటని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలను ఎదుర్కోవడం చేతకాక, హింసాత్మక వాతావరణం సృష్టించి లబ్ధి పొందాలని వైసీపీ చూస్తోందని ఆరోపించారు. మహిళలు, వృద్ధులు స్వేచ్ఛగా ఓటు వేయడానికి వస్తుంటే వైసీపీ శ్రేణులు రాళ్ల దాడులు, బెదిరింపులతో భయోత్పాతానికి పాల్పడుతున్నాయని అన్నారు. విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులపై దాడులు జరగడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఇది ప్రజాస్వామ్యానికే ప్రమాదకరమని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పులివెందుల జగన్ కుటుంబానికి రాజకీయ జాగీరు కాదని, అక్కడి ప్రజలు ఎవరికీ బానిసలు కారని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ప్రజలను భయపెట్టి ఓట్లు పొందే రోజులు పోయాయన్నారు. ఓటు వేయడానికి వచ్చి, అది కూడా చేయకుండా వెనుదిరిగిన వ్యక్తి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని జగన్‌ను ఉద్దేశించి ఎద్దేవా చేశారు. ప్రజల తీర్పును గౌరవించడం నేర్చుకోవాలని హితవు పలికారు. పులివెందులలో ఫ్యాక్షన్ రాజకీయాలకు కాలం చెల్లిందని, ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ నిర్ణేతలని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

మురసు తుపానుపై పవన్ కల్యాణ్ సమీక్ష..

మురసు తుపాను కారణంగా శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, కృష్ణా జిల్లాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని పవన్ కల్యాణ్ అధికారులకు వివరించారు. భారీ వర్ష సూచన ఉన్న ప్రాంతాల్లో ప్రజలను ముందుగానే హెచ్చరించాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను గుర్తించి, వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వాగులు, వంకల వద్దకు ఎవరూ వెళ్లకుండా కట్టడి చేయాలన్నారు. తుపాను అనంతరం తాగునీరు, విద్యుత్ సరఫరాను వీలైనంత త్వరగా పునరుద్ధరించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తుఫాను ప్రభావం పూర్తిగా తగ్గే వరకు ప్రజలు సురక్షిత ప్రాంతాల్లోనే ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాగా, మురసు తుపాను తీవ్ర తుఫానుగా మారి దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాన్ని దాటే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే.

ప్రతి మండలంలో కూటమి జెండాలు రెపరెపలాడాలి:



ఈ సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు మాధవ్‌తో పాటు పలువురు ముఖ్య నేతలు పాల్గొన్నారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై, పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల కౌంటింగ్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు అత్యంత కీలకమని చంద్రబాబు నొక్కిచెప్పారు. రాష్ట్రంలోని 28 జిల్లా పరిషత్ ఛైర్మన్ స్థానాలనూ కూటమి పార్టీలే కైవసం చేసుకోవాలని, అందుకు అనుగుణంగా జెడ్పీటీసీ స్థానాలను గెలుచుకోవాలని లక్ష్యం నిర్దేశించారు. కేంద్రం, రాష్ట్రంతో పాటు స్థానికంగానూ ఎన్డీఏ ప్రభుత్వమే ఉంటే అభివృద్ధి పరుగులు పెడుతుందని ఆయన అన్నారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో రూ. 1.50 లక్షల కోట్ల విలువైన అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ప్రతి ఇంటికీ సంక్షేమం అందించామని గుర్తుచేశారు. ప్రజల ఆశలు నెరవేర్చేలా సుపరిపాలన అందిస్తున్నామని, ఈ విషయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. ఈ లక్ష్య సాధన కోసం కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు పూర్తి సమన్వయంతో పనిచేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు. కూటమి స్ఫూర్తితో అందరూ ఉమ్మడి కార్యాచరణ చేపట్టాలన్నారు. స్థానిక ఎన్నికలపై తాను, పవన్ కల్యాణ్, మాధవ్ నిరంతరం చర్చించుకుంటున్నామని తెలిపారు. ఇటీవల జరిగిన పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోలింగ్ శాతం తక్కువగా నమోదైందని, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో మాత్రం పెద్ద ఎత్తున పోలింగ్ జరిగేలా చూడాలని ఆదేశించారు. కూటమి ఓటర్లందరూ తమ ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా జరగడంపై సంతృప్తి వ్యక్తం చేసిన సీఎం, పులివెందులలో హింస సృష్టించేందుకు కొందరు ప్రయత్నించినా కూటమి నేతలు సంయమనం పాటించారని అభినందించారు. త్వరలో జరగనున్న కౌంటింగ్ ప్రక్రియలోనూ అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఒకవైపు ఎన్నికల హడావుడి ఉన్నప్పటికీ, మరోవైపు 'అర్నబ్', 'మురసు' తుపానుల సహాయక చర్యలను సమర్థంగా చేపడుతున్నామని, విరిగిన స్తంభాలను పునరుద్ధరించి విద్యుత్ సరఫరాను గాడిలో పెట్టామని చంద్రబాబు వివరించారు. ఏపీలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ నవంబరు 5న జరగనుండగా, నవంబరు 7న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడించనున్నారు.

చైనా విజయం మనకు చెబుతున్నదేమిటి?

ఇరవయ్యో శతాబ్ది రెండు మహాయుద్ధాల మధ్యకాలంలో (191939) మూడు రకాల ప్రభుత్వ వ్యవస్థలు ప్రపంచ ఆధిపత్యం కోసం పోటీపడ్డాయి. జర్మనీలో హిట్లర్, ఇటలీలో ముస్సోలినీ ఫాసిస్ట్ సమాజాల్ని నిర్మించారు. స్వల్పకాలంలోనే నివ్వెరపరిచే ప్రగతిని సాధించారు. పూర్వ వైభవాన్ని సాధించిన జర్మనీలో ద్రవ్యోల్బణం పూర్తి నియంత్రణలోకి వచ్చింది. మౌలిక వసతులు భారీగా విస్తరించాయి. పనిచేయగల వారందరికీ ఉపాధి అవకాశాలు లభించాయి. సైనిక పాటవం తేరిపార చూడలేని స్థాయికి పెరిగింది. జాతీయతా భావం తిరిగి ప్రజలను ఉద్విగ్న పరచసాగింది. కమ్యూనిజానికి కేంద్రబిందువుగా నిలిచిన సోవియట్ యూనియన్... మౌలిక వసతులను పెద్దఎత్తున నిర్మించటం, సమష్టి సంపద సృష్టి కార్యక్రమాలు, సైనికీకరణ, క్షిపణి, వైజ్ఞానిక సామర్థ్యాలు, విద్య, ప్రజల నిత్యావసర వస్తువులను అందుబాటులోకి తేవటం వంటి మార్గాల్లో తన ఆధిపత్యాన్ని ప్రదర్శించే ప్రయత్నం చేసింది. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ ఉదార ప్రజాస్వామ్యాన్ని, ఆర్థిక పోటీ, వినియోగదారులకు ఎంపిక స్వేచ్ఛ, మార్కెట్ క్యాపిటలిజం మార్గాన్ని కొనసాగించాయి. ఆ క్షణాన ఫాసిజం అజేయమైన శక్తిగా ప్రపంచానికి కనిపించింది. ఫాసిజం చిత్తుగా ఓడిపోవటంతో రెండో ప్రపంచ యుద్ధం ముగిసింది. అమెరికా ప్రపంచ ఆర్థిక, సైనిక సూపర్ పవర్‌గా ఆవిర్భవించింది. బ్రిటన్ తన రవి అస్తమించని సామ్రాజ్యాన్ని, ప్రపంచ రాజకీయాల్లో పలుకుబడిని కోల్పోయింది. ఫాసిజంను ఓడించటంలో, నిలువరించటంలో వీరోచిత పోరాటం, అసమాన త్యాగాలు చేసిన దేశంగా సోవియట్ యూనియన్ అమెరికా గుత్తాధిపత్యానికి ఏకైక సవాలుదారుగా నిలిచింది. మరోవంక, తన కమ్యూనిస్టు విప్లవాన్ని ప్రపంచవ్యాప్తంగా ఎగుమతి చేయాలన్న లక్ష్యంతో సోవియట్ యూనియన్ ప్రారంభించిన అంతర్జాతీయ కమ్యూనిజం కార్యక్రమాన్ని నిలువరించే ఏకైక శక్తిగా అమెరికా మోహరించింది. దీంతో ప్రచ్ఛన్న యుద్ధం మొదలైంది. దేశాల మధ్య పోరాటంగా కాకుండా.. మానవ ఆకాంక్షల్ని ఏ రాజకీయ వ్యవస్థ మెరుగ్గా నెరవేర్చగలుగుతుంది? సోవియట్ కమ్యూనిజమా, అమెరికా స్వేచ్ఛా మార్కెట్ క్యాపిటలిజమా? అనే వాదోపవాదాలు వివిధ దేశాలు, రంగాలకు విస్తరించాయి. 1959లో సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి కృశ్చేవ్, అమెరికా ఉపాధ్యక్షుడు నిక్సన్‌ల మధ్య జరిగిన సుప్రసిద్ధ వంటింటి సంవాదం (కిచెన్ డిబేట్) అంతా "ఏ వ్యవస్థ వల్ల అభివృద్ధి జరిగింది, ఏది నిలదొక్కుకుంటుంది?' అన్న విషయం చుట్టూ తిరిగింది. చివరికి, రాజుగారి గంగాళంలో పాలు పోసిన తరహాలో గుంపులో గోవిందం పనిసంస్కృతి, రాజ్యవ్యవస్థ గుత్తాధిపత్యం సోవియట్ ప్రజల జీవితాలను ఎలా దుర్భరం చేశాయో ప్రపంచానికి వెల్లడైంది. 1991 పరిణామాలతో పాశ్చాత్య దేశాలు ఈ సైద్ధాంతిక పోరాటంలో విజయం సాధించాయనే అభిప్రాయం ఏర్పడింది. తూర్పు జర్మన్ల పదఘట్టనలే ఓట్లుగా మారి బెర్లిన్ గోడ గత కాలపు చిహ్నంగా మిగిలిపోయింది. గోడకు పేర్చిన ఇటుకలు మ్యూజియం వస్తువులయ్యాయి. దేశం తర్వాత దేశం కమ్యూనిస్టు నియంతృత్వాలపై తిరుగుబాటు చేయటంతో ఇనుప తెర కాస్తా పేకమేడలా కూలిపోయింది. చివరికి, అనూహ్యరీతిలో సోవియట్ యూనియన్ తనను తాను రద్దు చేసుకుంది. ఒక్క తుపాకీ గుండు కూడా పేలకుండా డిసెంబర్ 26, 1991న ఆ చారిత్రక పతనం సంభవించింది. కమ్యూనిజం నామమాత్రమవటంతో పాశ్చాత్య ప్రభుత్వ నమూనా అజేయమన్న అభిప్రాయం కలిగింది. 1945 నుంచి 2010 వరకు చాలా ఏళ్లపాటు ఉదార ప్రజాస్వామ్యం, స్వేచ్ఛా మార్కెట్లు, పెట్టుబడిదారీ వ్యవస్థ చెట్టాపట్టాలుగా సాగాయి. సంపద సృష్టిలో ఈ సమీకరణ పైచేయి కూడా అనివార్యమన్నట్లు కొనసాగింది. ఆ విశ్వాసాన్నే ప్రచ్ఛన్న యుద్ధం తర్వాత సుప్రసిద్ధ రాజకీయ ఆర్థికవేత్త ఫ్రాన్సిస్ ఫుకుయామ చాలా నిశ్చితంగా వినిపించారు. అయితే, ఇప్పుడు 21వ శతాబ్దంలో చైనా మరో నమూనాను విజయవంతమైనదిగా నిరూపించింది. భౌతిక ప్రగతి, సాంకేతిక ఆవిష్కరణలు, సైనిక పాటవంలో అమెరికాను సైతం ఆత్మరక్షణలోకి నెట్టింది. మావో నమూనా వైఫల్యం తర్వాత డెంగ్ జియావో పింగ్ 1978లో నాలుగు గొప్ప ఆధునిక, సంస్కరణ ప్రక్రియల్ని ప్రారంభించారు. ఈ నేపథ్యంతో, చైనా అద్భుత ప్రగతి 2001 నుంచి మొదలైంది. ఆ ఏడాది చైనా ప్రపంచ వాణిజ్య సంస్థలోకి ప్రవేశించటం ఇందుకు దోహదం చేసింది. 2010 నాటికి చైనా ప్రపంచంలోనే వస్తు తయారీ రంగంలో అగ్రస్థానం సాధించింది. ఎగుమతుల్ని ఇబ్బడిముబ్బడిగా చేసింది. ఏ దేశంలో, ఏ విభాగంలో, ఏ మారుమూల ప్రాంతంలో చూసినా చైనా వస్తువులే. 2025 వచ్చేసరికి గణాంకాలు చైనా బలిమిని ఇంకా స్పష్టంగా చాటాయి. ఇప్పుడు ప్రపంచ పారిశ్రామిక ఉత్పత్తుల రంగంలో చైనా వాటా 35 శాతానికి పెరిగింది. తయారీ రంగంలో ఎగుమతులు 20 శాతానికి చేరాయి. మొత్తం అంతర్జాతీయ వాణిజ్యంలో 13 శాతం చైనీయులదే. ప్రపంచంలోనే అత్యధిక వాణిజ్య మిగులు 1.2 ట్రిలియన్‌డాలర్లు సాధించిన దేశం చైనా. ఉక్కు (53 శాతం), లిథియం ఇయాన్ బ్యాటరీలు (75 శాతం), సౌర పలకలు (80 శాతం), యంత్రాలు, పరికరాలు (33 శాతం), విద్యుత్ ఉపకరణాలు (40 శాతం), అరుదైన ఖనిజాల వెలికితీత (రేర్ ఎర్త్ మైనింగ్) (60 శాతం), అరుదైన ఖనిజాల ప్రాసెసింగ్ (91 శాతం), శాశ్వత అయస్కాంతాలు (94 శాతం), విద్యుత్‌వాహనాలు (75 శాతం), లిథియం ఐరన్‌ఫాస్ఫేట్ (95 శాతం), బ్యాటరీ సెల్స్ (80 శాతం), సౌర విద్యుత్తు (40 శాతం), థర్మల్ విద్యుత్తు (53 శాతం), బొగ్గు (58 శాతం), సిమెంట్ (53 శాతం)... మొదలైన వాటికి సంబంధించి ప్రపంచంలోనే అతిపెద్ద ఉత్పత్తిదారుగా నిలిచింది. కళ్లు చెదిరే అంకెలివి. ఉదార ప్రజాస్వామ్యం, స్వేచ్ఛా మార్కెట్లు, పెట్టుబడిదారీ వ్యవస్థను చైనా నమూనా మెరుగుపరిచిందా? అవుననే అభిప్రాయాన్ని ఆ గణాంకాలు ఎవరిలోనైనా స్థిరపరిస్తే ఆశ్చర్యపోనక్కర్లేదు. ఈ నేపథ్యంలో, గత ఎనిమిది దశాబ్దాల సంప్రదాయ అభిప్రాయాల్ని పాశ్చాత్య ఉదారవాద దేశాలు పునః సమీక్షించుకోవాలి. చరిత్ర అంతం కాలేదన్నది సుస్పష్టం! ఈ వాస్తవాల నుంచి రెండు ప్రశ్నలు తలెత్తుతాయి. చైనా ఈ స్థాయి విజయాన్ని ఎలా సాధించింది? ఉదార ప్రజాస్వామ్యాలు ఆధిపత్యాన్ని ఎలా కోల్పోయాయి? ఈ రెండు ప్రశ్నల్నీ కొంత పరిశీలిద్దాం. మొదటిది, చైనా పెరగటం కంటే ముందు.. ఉదారవాద ప్రజాస్వామ్యాలు మాత్రమే అధిక వృద్ధిని, సాటిలేని ఆవిష్కరణల్ని నమోదు చేశాయన్న వాదన సరికాదు. ఈనాటి ఉదార ప్రజాస్వామిక వ్యవస్థలు, ఆ రకమైన పద్ధతులు లేకుండానే దక్షిణ కొరియా, తైవాన్ గణనీయ ప్రగతిని, ఆవిష్కరణల్ని సాధించాయి. కొంతవరకు, సింగపూర్ ప్రగతిని కూడా ప్రజాస్వామిక నమూనాగా చెప్పలేం. రెండో ప్రపంచ యుద్ధానికి ముందు జర్మనీ, జపాన్ సాధించిన గొప్ప ప్రగతి సైతం ప్రజాస్వామ్యం ద్వారా వచ్చినది కాదు. కాబట్టి.. ఆవిష్కరణలు, పోటీ, అభివృద్ధికి తగిన విధానాలు, వాతావరణం ఉదార ప్రజాస్వామ్యం లేకున్నా సాధ్యమని హేతుబద్ధంగా భావించవచ్చు. చైనా ప్రగతి ఇదే విషయాన్ని రుజువు చేస్తుంది. చైనా జీవనశైలి బలమైన కుటుంబ వ్యవస్థ గల ఆసియా సాంస్కృతిక విలువలను అనుసరిస్తున్నది. అలాంటి సమాజంలో పిల్లల ప్రతిభా పాటవాలను వికసింపజేయటానికి అత్యధిక ప్రాధాన్యమిస్తారు. ఇందుకోసం మంచి చదువు, నైపుణ్యాలు, వ్యక్తిగత హక్కుల కన్నా ఉమ్మడి హితానికి పెద్దపీట వేశారు. ఆధునిక సాంకేతికతను, మార్కెట్ ఆర్థిక వ్యవస్థను, స్వేచ్ఛా వాణిజ్యాన్ని అత్యంత సమర్థంగా వినియోగించటం ఈ నమూనాలో భాగం. నాణ్యమైన విద్య, నైపుణ్యాలపై చైనా నిరంతరం దృష్టి కేంద్రీకరించింది. పెద్ద అంశాలు, జాతీయ ప్రాధాన్యం గల విషయాలపై విధాన నిర్ణయాలు పై స్థాయిలో తీసుకున్నా.. వాటి అమలు అత్యధికంగా స్థానిక స్థాయిలోనే జరుగుతుంది. చైనా ప్రభుత్వ వ్యయంలో 54 శాతానికి పైగా స్థానిక ప్రభుత్వాలే నియంత్రిస్తాయి, ఖర్చు చేస్తాయి. ఇది ప్రపంచంలోనే అత్యధిక వాటా! ఒక అర్థవంతమైన విధానంతో, అభివృద్ధి, ఆవిష్కరణలకు దోహదం చేసే పోటీ ఆర్థిక నమూనాకు.. కమ్యూనిస్టు పాలన నుంచి వచ్చే సుస్థిరతను, క్రమశిక్షణను చైనా జోడించింది. తక్షణ రాజకీయ మూల్యం చెల్లించాల్సి ఉంటుందనే భయం లేకుండా దీర్ఘకాల లక్ష్యాలను సాధించే హేతుబద్ధ విధానాలను అనుసరించటానికి చైనా సమాజంపై కమ్యూనిస్టు పార్టీ (సీసీపీ) నియంత్రణ దోహదం చేసిందనటంలో అనుమానం లేదు. నిర్ణీత పదవీకాలం తర్వాత ఎన్నికలను ఎదుర్కోక తప్పని ఉదార ప్రజాస్వామ్యంలో... దీర్ఘకాల విధానాన్ని కొనసాగించటం తరచూ ప్రతికూలతగా మారే అవకాశముంది. ప్రజలకు తాత్కాలిక ఉపశమనం, సంతృప్తి కలిగించటం రాజకీయ మనుగడకు కీలకం కావటం ఈ నమూనాలో ప్రస్ఫుటంగా కనిపించే లక్షణం. అది ప్రజాస్వామ్యం తప్పు కాదు. వర్తమాన అవసరాలు, దీర్ఘకాల ప్రయోజనాల మధ్య సమతూకం పాటించే వ్యవస్థీకృత ఏర్పాట్లు చేయకపోవటం మన లోపం. తక్షణ, స్వల్పకాల రాజకీయ మూల్యం సమస్యను ఎదుర్కోవటానికి పటిష్ఠమైన వికేంద్రీకరణే మార్గం. స్థానిక ప్రభుత్వాలు ప్రజలకు, అక్కడుండే వివిధ సమూహాలకు (కమ్యూనిటీలు) దీర్ఘకాల ప్రగతిలో క్రియాశీల పాత్ర, భాగస్వామ్యం కల్పిస్తాయి. అటువంటి హేతుబద్ధ నిర్ణయాల వల్ల తమకు కలిగే పలు రకాల లాభాలను ప్రజలు గ్రహించగలుగుతారు. దురదృష్టవశాత్తూ, భారత్‌లో ప్రభుత్వ వ్యయంలో కేవలం 3 శాతం స్థానిక ప్రభుత్వాల్లో ఖర్చు చేస్తున్నారు. జీ 20 దేశాలన్నిటిలోకీ ఇది అత్యంత తక్కువ! విద్యాప్రమాణాల్లో, చట్టబద్ధపాలనలో మన ఘోర వైఫల్యం ప్రజాస్వామ్యం వల్లా? కాదు. అసమర్థ, ఉదాసీన ప్రభుత్వాల వల్ల. అంటే, మన వైఫల్యాలకు ప్రజాస్వామ్యాన్ని సాకుగా చెప్పి తప్పించుకోవటం సాధ్యం కాదు. పటిష్ఠ ప్రజాస్వామ్యంలో ఈ లొసుగులన్నిటినీ హేతుబద్ధ బహిరంగ చర్చతో అధిగమించగలం. మన ఎన్నికల వ్యవస్థను, రాజకీయ పార్టీలను విద్య, చట్టబద్ధపాలనను సంస్కరించటం ద్వారా మాత్రమే మన సామర్థ్యాన్ని వికసింప చేసుకోగలం.



ఏపీ తీరం వైపు దూసుకొస్తున్న 'మురసు' పంజా

దూరంలో కేంద్రీకృతమై ఉంది. వాయవ్య దిశగా కదులుతూ ఇది వేగంగా తీరానికి చేరువవుతోంది.

భారీ నుంచి అతి భారీ వర్షాలు 'మురసు' తుపాను ప్రభావంతో రానున్న రెండు రోజులు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురవనున్నాయి. ముఖ్యంగా నవంబర్ 2, 3 తేదీల్లో కోస్తాంధ్ర, యానాం, రాయలసీమ ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు, కొన్నిచోట్ల అత్యంత భారీ వర్షాలు (21 సెం.మీ కంటే ఎక్కువ) నమోదయ్యే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. నవంబర్ 3న తెలంగాణలోనూ అక్కడక్కడా అత్యంత భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయి.

సముద్రం అల్లకల్లోలం.. 2 మీటర్ల ఎత్తున అలలు తుపాను తీరం దాటే సమయంలో సముద్రం తీవ్రంగా అల్లకల్లోలంగా మారుతుంది. ముఖ్యంగా దక్షిణ కోస్తాంధ్రలోని లోతట్టు ప్రాంతాలను ఉప్పెన ముంచెత్తే ప్రమాదం ఉంది. అలల ఉద్ధృతి సాధారణం కంటే 1.5 నుంచి 2 మీటర్ల ఎత్తు వరకు ఎగసిపడే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. బాపట్ల, కృష్ణా, ప్రకాశం జిల్లాలపై ఈ ప్రభావం అధికంగా ఉండొచ్చని తెలిపారు. నవంబర్ 2 సాయంత్రం నుంచి 3వ తేదీ ఉదయం వరకు సముద్రపు అలల తీవ్రత ఎక్కువగా ఉంటుందని హెచ్చరించారు. కృష్ణా, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, గుంటూరు, ఏలూరు, ఎన్టీఆర్, పల్నాడు, పశ్చిమ గోదావరి జిల్లాల తీర ప్రాంతాల్లో గంటకు 80-90 కిలోమీటర్ల వేగంతో గాలులు వీయడం మొదలై, రాత్రికి 120 కిలోమీటర్లకు చేరుకుంటుంది.

అధికారులు అప్రమత్తం.. మత్స్యకారులకు హెచ్చరిక తుపాను హెచ్చరికల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. తీర ప్రాంత జిల్లాల యంత్రాంగాలను సిద్ధం చేసి, సహాయక చర్యలకు ఏర్పాట్లు చేస్తోంది. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. తుపాను తీరం దాటిన తర్వాత కూడా దీని ప్రభావం కొనసాగుతుంది. నవంబర్ 3వ తేదీ ఉదయానికి గాలి వేగం గంటకు 70-80 కిలోమీటర్లకు తగ్గి, సాయంత్రానికి మరింత బలహీనపడనుంది. పరిస్థితి పూర్తిగా అదుపులోకి వచ్చే వరకు మత్స్యకారులు ఎట్టి పరిస్థితుల్లోనూ వేటకు వెళ్లరాదని అధికారులు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. నవంబర్ 4వ తేదీ ఉదయం వరకు నైరుతి బంగాళాఖాతంలోకి వెళ్లవద్దని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారిక ప్రకటనలను అనుసరించాలని విజ్ఞప్తి చేశారు.

మురసు తుపాను ఎఫెక్ట్: ఏపీలో పలు జిల్లాల్లో స్కూళ్లు, కాలేజీలకు సెలవు

బంగాళాఖాతంలో ఏర్పడిన 'మురసు' తుపాను తీవ్రరూపం దాల్చడంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ముందుజాగ్రత్త చర్యగా కోస్తాంధ్రలోని పలు జిల్లాల్లో విద్యాసంస్థలకు సెలవు ప్రకటించింది. నవంబర్ 2వ తేదీన (సోమవారం) స్కూళ్లు, కాలేజీలను మూసివేయాలని ఆయా జిల్లాల కలెక్టర్లు అధికారికంగా ఆదేశాలు జారీ చేశారు. బాపట్ల జిల్లాలో రేపు కూడా సెలవు ప్రకటించారు. భారత వాతావరణ శాఖ (×వీణ) అంచనాల ప్రకారం, 'మురసు' తీవ్ర తుపానుగా బలపడి, నవంబర్ 2 అర్ధరాత్రి నుంచి 3వ తేదీ తెల్లవారుజాము మధ్య నెల్లూరునర్సాపురం మధ్య, ఒంగోలు సమీపంలో తీరం దాటే అవకాశం ఉంది. తీరం దాటే సమయంలో గంటకు 100 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీస్తాయని, గరిష్ఠంగా 120 కిలోమీటర్ల వేగానికి చేరవచ్చని హెచ్చరించింది. ఈ హెచ్చరికల నేపథ్యంలో కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, ఏలూరు జిల్లాల్లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కాలేజీలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాలకు కూడా సెలవు వర్తిస్తుందని అధికారులు స్పష్టం చేశారు. బాపట్ల జిల్లాలో నవంబర్ 2, 3 తేదీల్లో రెండు రోజుల పాటు విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. తుపాను ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉన్న కృష్ణా, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. విద్యార్థులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని అధికారులు సూచించారు. ఈ సెలవులను తదుపరి ప్రభుత్వ సెలవు రోజుల్లో భర్తీ చేయనున్నట్లు విద్యాశాఖ వర్గాలు తెలిపాయి. తుపాను పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, అధికార యంత్రాంగం సహాయక చర్యలకు సిద్ధంగా ఉంది.

బాలసుబ్రహ్మణ్యం మృతి బాధాకరం

విశ్రాంత ఐపీఎస్ అధికారి బాలసుబ్రహ్మణ్యం హఠాన్మరణం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన పార్థివదేహానికి నివాళు లర్పించిన అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ.. బాలసుబ్రహ్మణ్యం అత్యంత సమర్థుడైన, ప్రజాహితం కోరిన అధికారని కొనియాడారు. పదవీ విరమణ చేసిన రెండు నెలలకే ఆయన మృతి చెందడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. బాలసుబ్రహ్మణ్యం మూడు దశాబ్దాల పాటు పోలీసు శాఖలో అందించిన సేవలను చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. "ఉమ్మడి రాష్ట్రంలో జగిత్యాల లాంటి సమస్యాత్మక ప్రాంతాల్లో పనిచేసి మంచి పేరు తెచ్చుకున్నారు. ఆర్టీసీ ఎండీగా సంస్థను సమర్థంగా నడిపించారు. టెక్నాలజీపై ఆయనకు ఉన్న ఆసక్తితో 'ఈ-ప్రగతి' వంటి విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారు. ప్రతి విభాగంలోనూ తనదైన ముద్ర వేసి సంస్కరణలు అమలు చేశారు" అని చంద్రబాబు ప్రశంసించారు. క్యాన్సర్‌తో పెద్ద యుద్ధమే చేస్తూ, చికిత్స పొందుతూ కూడా విధులను నిర్వర్తించారని సీఎం గుర్తుచేసుకున్నారు. రాష్ట్ర విభజన సమయంలో బాలసుబ్రహ్మణ్యం చాలా బాధపడ్డారని తెలిపారు. పోలీసు శాఖకు వన్నె తెచ్చిన గొప్ప అధికారిని కోల్పోయామని, ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని చంద్రబాబు పేర్కొన్నారు.

విశ్రాంత ఐపీఎస్ అధికారి బాలసుబ్రహ్మణ్యం హఠాన్మరణం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన పార్థివదేహానికి నివాళు లర్పించిన అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ.. బాలసుబ్రహ్మణ్యం అత్యంత సమర్థుడైన, ప్రజాహితం కోరిన అధికారని కొనియాడారు. పదవీ విరమణ చేసిన రెండు నెలలకే ఆయన మృతి చెందడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. బాలసుబ్రహ్మణ్యం మూడు దశాబ్దాల పాటు పోలీసు శాఖలో అందించిన సేవలను చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. "ఉమ్మడి రాష్ట్రంలో జగిత్యాల లాంటి సమస్యాత్మక ప్రాంతాల్లో పనిచేసి మంచి పేరు తెచ్చుకున్నారు. ఆర్టీసీ ఎండీగా సంస్థను సమర్థంగా నడిపించారు. టెక్నాలజీపై ఆయనకు ఉన్న ఆసక్తితో 'ఈ-ప్రగతి' వంటి విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారు. ప్రతి విభాగంలోనూ తనదైన ముద్ర వేసి సంస్కరణలు అమలు చేశారు" అని చంద్రబాబు ప్రశంసించారు. క్యాన్సర్‌తో పెద్ద యుద్ధమే చేస్తూ, చికిత్స పొందుతూ కూడా విధులను నిర్వర్తించారని సీఎం గుర్తుచేసుకున్నారు. రాష్ట్ర విభజన సమయంలో బాలసుబ్రహ్మణ్యం చాలా బాధపడ్డారని తెలిపారు. పోలీసు శాఖకు వన్నె తెచ్చిన గొప్ప అధికారిని కోల్పోయామని, ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని చంద్రబాబు పేర్కొన్నారు.

చౌరబాటుదారుల ఓట్లు తొలగించాల్సిందే!

నాయకులను ప్రశ్నించారు. హైదరాబాద్‌లో బీజేపీ నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. ఎస్ఐఆర్ (ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ), ఈవీఎంల పనితీరుపై చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరారు.

2014, 2019లోనూ మోదీనే గెలిచారు! ఎన్నికల్లో బీజేపీ విజయాలకు ఎస్ఐఆర్ ప్రక్రియే కారణమంటూ కాంగ్రెస్ ఆరోపిస్తోందని అమిత్ షా అన్నారు. 2014, 2019 ఎన్నికల్లో ఎస్ఐఆర్ లేదని, అయినప్పటికీ నరేంద్ర మోదీ విజయం సాధించలేదా? అని ప్రశ్నించారు. కొన్నేళ్లుగా దేశంలో బీజేపీకి ప్రజాదరణ పెరుగుతోందని పేర్కొన్నారు. ఎస్ఐఆర్, ఈవీఎంలపై బహిరంగ చర్చకు రావాలని కాంగ్రెస్‌కు సవాల్ విసిరారు. ఈవీఎంల ద్వారానే బీజేపీ గెలుస్తోందన్న ఆరోపణలపైనా ఆయన స్పందించారు. ఈవీఎంల ద్వారా బీజేపీ గెలుస్తుంటే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఎలా అధికారంలోకి వచ్చిందని ప్రశ్నించారు. ఎన్నికల ఫలితాలపై అనుమానాలు వ్యక్తం చేసే ముందు ఈ అంశాలపై చర్చించాలని సూచించారు.

కాంగ్రెస్‌ది చౌరబాటుదారులను కాపాడే ర్యాలీ తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం రావాలా? వద్దా? అని అమిత్ షా ప్రజలను ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు కార్యకర్తలు సంకల్పం తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, అరాచకత్వాన్ని అంతం చేయాలని అన్నారు. హైదరాబాద్ విముక్తి చరిత్రను ప్రస్తావిస్తూ నిజాం పాలన నుంచి నగరానికి విముక్తి కల్పించడంలో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. సర్దార్ పటేల్ నిజాం పాలకులను లొంగదీసుకోవడం వల్లే హైదరాబాద్ విముక్తి సాధ్యమైందని వ్యాఖ్యానించారు.

చౌరబాటుదారులకు ఓటు హక్కు దక్కనివ్వం

కాంగ్రెస్ నిర్వహిస్తున్న ఓటు బచావో ర్యాలీపై అమిత్ షా విమర్శలు గుప్పించారు. అది ఓటు హక్కును కాపాడే ర్యాలీ కాదని, చౌరబాటుదారులను కాపాడే కార్యక్రమమని ఆరోపించారు. రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్ని ప్రయత్నాలు చేసినా చౌరబాటుదారులకు ఓటు హక్కు దక్కనివ్వబోమని స్పష్టం చేశారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ పార్టీ శ్రేణులు ప్రజల్లోకి వెళ్లాలని అమిత్ షా పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రాజకీయ మార్పు కోసం కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు.

ఓట్ల లెక్కింపునకు పటిష్ట ఏర్పాట్లు

అడిషనల్ ఎలక్షన్ అథారిటీ, కమిషనర్ చల్లా ఓబులేసు

నంది పత్రిక కర్నూలు బ్యూరో : కర్నూలు నగరపాలక సంస్థ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వహించేందుకు అన్ని విధాలా పటిష్ట ఏర్పాట్లు పూర్తి చేశామని అడిషనల్ ఎలక్షన్ అథారిటీ, కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. నగరంలోని 68 వార్డుల పరిధిలో 487 పోలింగ్ కేంద్రాల్లో ఆదివారం నిర్వహించిన ఎన్నికల్లో 2,58,035 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, మొత్తం 53.77 శాతం పోలింగ్ నమోదైందన్నారు.ఎన్నికల అనంతరం బ్యాలెట్ బాక్సులను అథెనా స్కూల్‌లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలో భద్రపరిచామని, స్ట్రాంగ్ రూం వద్ద నిరంతర నిఘా కోసం సీసీ కెమెరాలతో పాటు రెండు అంచెల పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు.మంగళవారం ఉదయం 8 గంటలకు అథెనా స్కూల్ ప్రాంగణంలోని స్పోర్ట్స్ బిల్డింగ్



(ఇండోర్ స్టేడియం) లో ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమవుతుందని, మేయర్ స్థానానికి మొత్తం 13 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని పేర్కొన్నారు. మేయర్ స్థానానికి సంబంధించిన ఓట్ల లెక్కింపు కోసం 73 టేబుళ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి టేబుల్ వద్ద అభ్యర్థుల తరఫున ఒక్కో ఏజెంట్‌కు మాత్రమే అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. అదేవిధంగా నగరంలోని 68 వార్డులకు గాను 53వ వార్డు ఏకగ్రీవం కాగా, మిగిలిన 67 వార్డులకు నిర్వహించిన ఎన్నికల్లో 299 మంది అభ్యర్థులు పోటీ పడ్డారని తెలిపారు. వీటి ఓట్ల లెక్కింపు కోసం 62 వార్డులకు ఒక్కో టేబుల్ ఏర్పాటు చేశామని, ఓటర్ల సంఖ్య అధికంగా ఉన్న 27, 37, 45, 49, 52 వార్డులకు అదనంగా మరో టేబుల్ చొప్పున ఏర్పాటు చేసినట్లు వివరించారు. కార్పొరేటర్ అభ్యర్థుల ఓట్ల లెక్కింపునకు మొత్తం 72 టేబుళ్లను ఏర్పాటు చేశామని తెలిపారు.

ప్రతి కౌంటింగ్ టేబుల్ వద్ద సంబంధిత అభ్యర్థి, ఎన్నికల ఏజెంట్ లేదా కౌంటింగ్ ఏజెంట్లలో ఒక్కరికి మాత్రమే అనుమతి ఉంటుందని పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో తొలుత మేయర్, కార్పొరేటర్ అభ్యర్థులకు సంబంధించిన బ్యాలెట్ పత్రాలను వేరు చేసి, అనంతరం ఓట్ల లెక్కింపు చేపడతారని తెలిపారు. 25 ఓట్ల చొప్పున 40 కట్టలుగా విభజించి, మొత్తం 1,000 ఓట్లను ఒక రౌండ్‌గా పరిగణిస్తారని పేర్కొన్నారు. నాలుగు రౌండ్లలో తుది ఫలితాలు వెలువడే అవకాశం ఉందని, సాయంత్రానికి ఓట్ల లెక్కింపు పూర్తి అవుతుందన్నారు. ప్రతి కౌంటింగ్ టేబుల్‌కు ఒక కౌంటింగ్ సూపర్‌వైజర్‌తో పాటు నలుగురు సహాయక సిబ్బందిని నియమించామని, వీరితో పాటు అదనపు సిబ్బందిని కలిపి మొత్తం 1,000 మందిని ఓట్ల లెక్కింపు విధులకు నియమించినట్లు కమిషనర్ చల్లా ఓబులేసు వివరించారు.

ఈ ఒక్కసారి చూడబ్బా!



బండి ఆత్మకూరు నంది పత్రిక అక్టోబర్ 2: మిమ్మల్నే నమ్ముకున్నాను .. ఈ ఒక్కసారి నాపై కనికరం చూపండి. మీరే నన్ను గట్టెక్కించాలి అంటూ స్థానిక సంస్థల ఎన్నికలలో వివిధ పార్టీల నుండి పోటీ చేస్తున్న అభ్యర్థులు ప్రజలను అభ్యర్థిస్తున్నారు. ఓటర్ మహాశయులను ప్రసన్నం చేసుకోవడానికి నాయకులు నానా తంటాలు పడుతున్నారు. ఎన్నికల ప్రచార పర్వానికి మంగళవారం తెరపడ నున్నడంతో అభ్యర్థులు తమ ప్రచారానికి జోరు పెంచారు. సభలు సమావేశాలు నిర్వహించేందుకు సమయం లేకపోవడంతో, ప్రత్యేకంగా ఇంటింటా ప్రచారం పైనే అభ్యర్థులు దృష్టిపెట్టారు. ఎంపీటీసీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వ్యక్తులు, గ్రామస్థాయిలో ఉన్న నాయకులపైనే ఆధారపడ్డారు. వారి అండదండలతోనే గ్రామాలలో ప్రచారంలో పడి మునిగి తేలుతున్నారు. ఎన్నికల ప్రచారంలో అభ్యర్థులకు ఖర్చులు తడిసి మోపిడౌతుండటంతో, వారి జేబులకు చిల్లులు పడే పరిస్థితులు నెలకొంటూ ఉన్నాయి. పౌరుషాలకు పంతాలకు పోయి అభ్యర్థులు డబ్బును భారీగా ఖర్చు పెట్టేందుకు వెనుకాడటం లేదు. ప్రజలకు ఉదయమే టిఫిన్లు ఏర్పాటు చేసి వారి మద్దతును కూడగట్టుకునే ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఇక సాయంత్రం అయితే చాలు మందుబాబుల గొంతులు కూడా తడుపుతున్నారు. మందుబాబుల తాకిడికి చాలా లేక కొందరు అభ్యర్థులు మొహం చాటేసుకుంటున్నారు. ఎందుకొచ్చిన గొడవ! రెండు ఇస్తే పోలా! అంటూ మందు బాబులను బుజ్జగించుకునే పరిస్థితులు కూడా నెలకొంటూ ఉన్నాయి. గొంతులు తడుపుకోని వ్యక్తులు కొందరు నాయకుల వద్ద మద్యం సీసాలు తెచ్చుకొని ఇతరులకు అమ్ముకొని సొమ్ము చేసుకుని పరిస్థితులు కూడా అక్కడక్కడ నెలకొంటూ ఉన్నాయి. ఏం చేస్తాం! ఎన్నికలలో దిగాక ఇటువంటివన్నీ తప్పదన్నట్టుగా కొందరు అభ్యర్థులు పెదవి విరుస్తున్నారు.

కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్/జిల్లా ఎన్నికల అధికారి డా.ఏ.సిరి

నంది పత్రిక కర్నూలు బ్యూరో : పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా, ప్రశాంతంగా, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్/జిల్లా ఎన్నికల అధికారి డా.ఏ.సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ఉదయం పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ అంశం పై సంబంధిత అధికారులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కౌంటింగ్ సిబ్బంది, ఏజెంట్లు తమకు కేటాయించిన టేబుళ్ల వివరాలు, విధులపై ముందుగానే స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని, కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించి రిహార్సల్ నిర్వహించుకోవాలన్నారు. రేపు మధ్యాహ్నం 3 గంటలలోపు కౌంటింగ్ పూర్తి చేసి ఫలితాలు ప్రకటించేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని కలెక్టర్ తెలిపారు.కౌంటింగ్ కేంద్రాల్లో టవర్ ఏసీలు, ఇంటర్నెట్ కనెక్షన్లు, ప్రింటర్లు, ఫర్నిచర్ తదితర ఏర్పాట్లను ముందుగానే తనిఖీ చేసి సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. వర్షాలు పడే అవకాశం ఉన్నందున అవసరమైన జాగ్రత్తలు ముందస్తుగా తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.. బ్యాలెట్ పేపర్ బాక్సులను తెరిచే సమయంలో, కౌంటింగ్ అనంతరం వాటిని తిరిగి సీల్ చేసే సమయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, ఒక్క బ్యాలెట్ పేపర్ కూడా బయట పడకుండా, అన్ని బ్యాలెట్ పేపర్లు భద్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించి మీడియాకు ఎప్పటికప్పుడు అవసరమైన సమాచారం అందించాలని, ఏదైనా టేబుల్ వద్ద సమస్య తలెత్తినప్పుడు సంబంధిత మున్సిపల్ కమిషనర్ లు , రిటర్నింగ్ ఆఫీసర్ లను సంప్రదించి వెంటనే పరిష్కరించుకోవాలన్నారు.

కౌంటింగ్ ప్రక్రియలో రౌండ్‌వారీ, వార్డువారీ వివరాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని, అభ్యర్థుల పేర్లతో సహా కౌంటింగ్ షీట్లను కంప్యూటర్‌లో సాఫ్ట్‌కాపీ రూపంలో తయారు చేసుకోవాలన్నారు. ప్రతి వార్డుకు సంబంధించిన పోటీ అభ్యర్థుల పేర్లను ముందుగానే టైప్ చేసి, రౌండ్‌వారీ డీటైల్డ్ కౌంటింగ్ షీట్లను సిద్ధం చేసుకుంటే కౌంటింగ్ పూర్తయిన వెంటనే వివరాలను నమోదు చేయవచ్చన్నారు. ప్రతి రౌండ్‌కు సంబంధించిన టోటల్స్‌తో పాటు క్యూములేటివ్ వివరాలను కూడా ముందుగానే



సాఫ్ట్‌కాపీలో సిద్ధం చేసుకుంటే కౌంటింగ్ ప్రక్రియ వేగవంతమవుతుందన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో ల్యాప్‌టాప్‌లు, ఇంటర్నెట్ కనెక్టివిటీ, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలని, విద్యుత్ అంతరాయాలు ఏర్పడకుండా జనరేటర్లను అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.టెలి కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, కర్నూలు మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు, ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, ఆదోని మున్సిపల్ కమిషనర్ నయీం అహ్మద్, గూడూరు మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 6వ తేదీ న నంద్యాల జిల్లాస్థాయి

ర్యాంకింగ్ చెస్ పోటీలు

12 వివిధ వయసు కేటగిరీలలో వేరు వేరు గా పోటీలు

వేదిక: హనీఫ్ నగర్ లోని రోటరీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 02. (నంది పత్రిక):నంద్యాల జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, ఎన్.ఆర్.జి.చెస్ అకాడమీ నిర్వహణలో ఈనెల 6వ తేదీన నంద్యాల హనీఫ్ నగర్ లో ఉన్న రోటరీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు జిల్లా స్థాయి ర్యాంకింగ్ చెస్ పోటీలు నిర్వహిస్తున్నామని నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షుడు డాక్టర్ రవి కృష్ణ, కార్యదర్శి రామ సుబ్బా రెడ్డి.టోర్నమెంట్ కోఆర్డినేటర్ రోటరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ సుబ్బయ్య ఒక ప్రకటన లో తెలిపారు. ఈ పోటీలు 12 వివిధ వయసు విభాగాల్లో వేరువేరుగా జరుగుతాయని తెలిపారు.జిల్లా స్థాయిలో జరిగే పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచిన వారికి ఒక్కొక్క క్యాటగిరి లో 10 ప్రైజ్ ల చొప్పున మొత్తం 120 ప్రైజ్ లను ఇవ్వడం జరుగుతుందన్నారు.ఆసక్తి ఉన్న చెస్ క్రీడాకారులు ఏపీ చెస్ వెబ్సైట్ ద్వారా ఈనెల 4 వ తేదీ సాయంత్రం లోపు ఎంట్రీలు నమోదు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 9010451585 నెంబర్ ను సంప్రదించాలని తెలిపారు.ం

ప్రచారంలో తులసి రెడ్డి కుటుంబం బిజీ !బిజీ!



బండి ఆత్మకూరు నంది పత్రిక అక్టోబర్ 2: ఎన్నికల ప్రచారం చరమాంక దశకు చేరుకున్న నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు తమ ప్రచారంలో వేగాన్ని పెంచారు. బండి ఆత్మకూరు మండలం నుండి తెలుగుదేశం పార్టీ తరఫున జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తాతిరెడ్డి తులసి రెడ్డి గ్రామాలలో ముమ్మరంగా ప్రచారం చేస్తూ బిజీగా ఉన్నారు. సోమవారం రామాపురం, సింగవరం సోమయ్య పల్లె గ్రామాలలో తులసి రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులు దీవెనలతో ఎన్నికల రంగంలోకి దిగడం జరిగిందని, కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను దృష్టిలో పెట్టుకొని తనతో పాటు, ఎంపీటీసీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వారందరినీ సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. పార్నపల్లి గ్రామంలో సాయంత్రం ఎన్నికల ప్రచారాన్ని చేపట్టి, ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ ప్రచారంలో మునిగితేలుతున్నారు. ప్రచారానికి వచ్చిన తులసి రెడ్డిని పార్నపల్లి యువకులు పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు.అభ్యర్థి తులసి రెడ్డి ఎన్నికల ప్రచారానికి కుటుంబ సభ్యులు కూడా తోడయ్యారు. తులసి రెడ్డి సతీమణి తాతిరెడ్డి లక్ష్మీదేవి, వారి కుమారుడు మనిష్ రెడ్డి అన్ని గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. బండి ఆత్మకూరు టూ లో ఎంపిటిసి అభ్యర్థిగా పోటీ చేస్తున్న బైరెడ్డి లక్ష్మీదేవికి మద్దతుగా, తాతి రెడ్డి సతీమణి లక్ష్మీదేవి ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. కూటమి ప్రభుత్వంలో మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తూ, ఎన్నికలలో 50 శాతం రిజర్వేషన్లు మహిళలకు కేటాయించడం జరిగిందని చెబుతున్నారు. ఈ ప్రచారంలో తెలుగుదేశం పార్టీ యూనిట్ జాకీర్ ఖాన్, బైరెడ్డి మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మరోవైపు తులసి రెడ్డి కుమారుడు మనీష్ రెడ్డి గ్రామాలలో పర్యటిస్తూ యువకులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన తండ్రి తులసిరెడ్డికి ప్రజలు మహిళలు ఓట్లు వేసి పెద్ద మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రచార కార్యక్రమంలో బిజీబిజీగా ఉన్నారు.



ఘనంగా సమాధుల పండగ



కొత్తపల్లి – నంది పత్రిక : కొత్తపల్లి మండలంలో ఉన్న క్రైస్తవులు ఘనంగా సమాధుల పండుగను చేసుకోవడం జరిగింది సోమవారం మండల కేంద్రమైన కొత్తపల్లి గువ్వలకుంట్ల దుద్యాల శివపురం గ్రామాలలో క్రైస్తవులు సమాధుల పండుగను జరుపుకున్నారు ఉదయం నుంచి సమాధుల తోటలో ఉన్న సమాధులను అంగరంగ వైభవంగా అలంకరణ చేసుకోవడం జరిగింది. అనంతరం సాయంత్ర సమయంలో సమాధుల వద్దకు కుటుంబాల సమేతంగా చేసుకున్న వంటకాలతో సమాధుల వద్ద గతించి పోయిన కుటుంబ సభ్యులకు జ్ఞాపకార్థంగా ప్రత్యేక ప్రార్థనలు చేయించడం జరిగింది. అనంతరం సమాధుల వద్ద బాణసంచా పెలుస్తూ సమాధుల పండగను ముగించుకొని ఇంట్ల దగ్గర కుటుంబాలలో కొత్తపల్లి సిఎస్ఐ ఫాస్ట్ రేట్ చైర్మన్ విజయ్ విక్టర్ బాబుతో ప్రార్థనలు చేయించుకుని పెద్దలకు తెచ్చిన నూతన వస్త్రాలు ధరించుకోవడం జరిగింది.

కున్నూరు, లింగందిన్నె గ్రామాల్లో టీడీపీ ఎన్నికల ప్రచారం

ఎమ్మిగనూరు నవంబర్ 2(నంది పత్రిక) గోనెగండ్ల మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గోనెగండ్ల మండలంలోని కున్నూరు, లింగందిన్నె గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా సాగింది. కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్ గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తూ ప్రజలను నేరుగా కలుసుకుని ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, గ్రామాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని వివరించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులకు అండగా నిలిచి సైకిల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.గోనెగండ్ల మండల్గూజ అభ్యర్థి బోయ తిరుపతయ్య, వీూజ అభ్యర్థి బోయ లక్ష్మీదేవి గ్రామాల్లో ప్రజలను కలుసుకుంటూ తమకు మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





సిద్ధం రెడ్డి దంపతులకు అడుగడుగునా జననీరాజనం..

మర్రిపాడు వైసీపీ జడ్పీటీసీ అభ్యర్థి సిద్ధం రెడ్డి వెంకటరమణమ్మకు వెల్లువెత్తుతున్న ప్రజాదరణ.

పల్లె పల్లెకి ఘన స్వాగతాలు పలుకుతున్న ప్రజానీకం

మర్రిపాడు నవంబర్ 2 నంది పత్రిక : స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మర్రిపాడు వైఎస్ఆర్సిపి అభ్యర్థి సిద్ధం రెడ్డి వెంకటరమణమ్మ మండల పరిధిలోని అన్ని గ్రామాలలో సుడిగాలి పర్యటన నిర్వహించడం జరిగింది. ఈ పర్యటనలో భాగంగా సిద్ధం రెడ్డి దంపతులకు అడుగడుగునా జననీరాజనం పలుకుతున్నారు. అదేవిధంగా వైఎస్ఆర్సిపి జెడ్పిటిసి అభ్యర్థి సిద్ధం రెడ్డి వెంకటరమణమ్మకు ప్రజాదరణ పుష్కలంగా ఉన్నట్లు ప్రజలందరూ భావిస్తున్నారని రాజకీయ విశ్లేషకులు తమ అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తూ.. పల్లె పల్లెకి వెళ్లే సమయంలో ప్రజలందరూ ఘనస్వాగతాలు పలుకుతూ పోలింగ్ మరియు కౌంటింగ్ కి ముందే విజయోత్సవ వేడుకలలో మునిగి తేలుతున్నారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి వైఎస్ఆర్సిపి అభ్యర్థి సిద్ధం రెడ్డి వెంకటరమణమ్మ మాట్లాడుతూ తాను వైఎస్ఆర్సిపి జడ్పిటిసి అభ్యర్థిగా మర్రిపాడు కి పోటీ చేయుచున్నానని ప్రజలందరూ తమ అమూల్యమైన ఓటును ఫ్యాను గుర్తుకు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గెలిపించిన వెంటనే గ్రామాల యొక్క అభివృద్ధికి అహర్నిశలు శ్రమించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



ఇర్లపాడు సిగ్మెంట్ లో ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి ఎంపీటీసీ జెడ్పిటీసీ అభ్యర్థులను గెలిపించండి.

ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి..

మర్రిపాడు నవంబర్ 02నంది పత్రిక : మర్రిపాడు మండల పరిధిలోని ఇర్లపాడు సిగ్మెంట్ పరిధిలోని చిలకపాడు ఇర్లపాడు ఖాదర్ పూర్ గ్రామాలలో ఆత్మకూరు మాజీ శాసన సభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మర్రిపాడు మండల వ్యాప్తంగా వైయస్సార్సీపి బలపరిచిన అభ్యర్థులు ఎంపీటీసీ మరియు జడ్పిటిసి సభ్యులను ప్రజలందరూ తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకుని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో వైసీపీ జెడ్పిటీసీ అభ్యర్థి సిద్ధం రెడ్డి వెంకటరమణమ్మ మరియు ఎంపీటీసీ అభ్యర్థి దుగ్గిరెడ్డి మమత వైసీపీ ముఖ్య నాయకులు కార్యకర్తలు మరియు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



సమయం లేదు మిత్రమా!

ఎన్నికల రంగంలోకి ఇరు పార్టీల నేతలు



బండి ఆత్మకూరు నంది పత్రిక అక్టోబర్ 2: పార్టీ కార్యకర్తల్లో మరింత ఉత్సాహం పెంచేందుకుగాను ఇరు పార్టీల నేతలు ఎన్నికల ప్రచార కురుక్షేత్రంలోకి అడుగుపెట్టారు. గ్రామాలలో తమ పార్టీ ఆధిపత్యం పెంచుకునేందుకుగాను, నాయకులు ప్రత్యేకంగా గ్రామాలలో నుండి సారించారు. శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే చక్రపాణి రెడ్డి, కడమల కాల్వ, సింగవరం సోమయాజులపల్లె, రామాపురం గ్రామాలకు చెందిన కార్యకర్తలతో ఈర్నపాడు గ్రామంలో సమావేశాన్ని నిర్వహించారు. సమావేశం అనంతరం వైసిపి పార్టీ నుండి జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేస్తున్న దేసు వెంకట్రామిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులతో కలిసి గ్రామంలో ప్రచార రథం ద్వారా ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. రాబోవు రోజుల్లో భవిష్యత్తు మనదే నంటూ, కార్యకర్తలు ఉత్సాహంగా పనిచేసే అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ప్రచారాన్ని నిర్వహించారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డారాజశేఖర్ రెడ్డి కడమల కాల్వ గ్రామంలో పర్యటించారు. కూటమి ప్రభుత్వ పాలనలో గ్రామంలో అన్ని రకాలుగా సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందని ప్రజలకు తెలిపారు. సూపర్ సిక్స్ పథకాల అమలుతో పాటు ఎస్సీ,బీసీ కాలనీలలో సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. రాబోవు రోజుల్లో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు.

కూటమి ప్రభుత్వాన్ని ముందుకు నడిచేలా ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. అనంతరం ఈర్ణపాడు గ్రామంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు పార్టీలకతీతంగా గ్రామాలలో అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతూ ఉందని, ప్రజలు ఈ



విషయాన్ని దృష్టిలో ఉంచుకొని తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థులను, జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తులసి రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని బుడ్డా విజ్ఞప్తి చేశారు.

"మురసు" తుఫాను ప్రభావంపై అప్రమత్తంగా ఉండాలి..!

జిల్లాలో కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్లు : 08562-246344, 9849904124 ఏర్పాటు

క్షేత్ర స్థాయి అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

కడప, బ్యూరో చీఫ్ నవంబర్ 2 నంది పత్రిక బంగాళాఖాతంలో ఏర్పడిన "మురసు" తుఫాను ప్రభావంతో జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. తుఫాను ప్రభావంతో ఎలాంటి ప్రాణ, ఆస్తి, పంట నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. తుఫాను పరిస్థితులు, జిల్లాలో చేపట్టాల్సిన ముందస్తు చర్యలు, సంసిద్ధతపై సోమవారం జిల్లా స్థాయి అధికారులు, రెవెన్యూ డివిజన్ స్థాయి అధికారులు, మండల తహసీల్దార్లతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ క్షేత్రస్థాయిలో పరిస్థితులను పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. తుఫాను ప్రభావంతో ఎదురయ్యే ఎలాంటి పరిస్థితులనైనా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉండాలన్నారు. మండలాల వారీగా చెరువు కట్టలు, కాలువ గట్ల పరిస్థితులను పరిశీలించి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. వాగులు, వంకలు, కుంటలు, లోతట్టు ప్రాంతాల వద్ద ప్రత్యేక అప్రమత్తత పాటించాలన్నారు.భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రిజర్వాయర్లు, నదులు, వాగులు, వంకలు, చెరువులు పొంగిపొర్లే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పరివాహక ప్రాంతాల ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలన్నారు. అవసరమైనప్పుడు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు, సహాయక చర్యలు చేపట్టేందుకు సిబ్బందిని 24 గంటలు అందుబాటులో ఉంచాలని సూచించారు.జిల్లా స్థాయి నుంచి నియోజకవర్గ, మండల, గ్రామ, సచివాలయ స్థాయి వరకు అధికారులు, సిబ్బంది తమ విధి నిర్వహణ ప్రాంతాల్లో అందుబాటులో ఉండాలన్నారు. అన్ని రెవెన్యూ డివిజన్ల పరిధిలో పోలీసు, అగ్నిమాపక, సహాయక బృందాలను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఇరిగేషన్ అధికారులు, ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు రైతులను అప్రమత్తం చేసి పంట నష్టం జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు ఇవ్వాలన్నారు. పశు సంవర్ధక శాఖ అధికారులు పశువులకు ఎలాంటి నష్టం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడితే వెంటనే పునరుద్ధరించేలా విద్యుత్ శాఖ అధికారులు అవసరమైన సిబ్బంది, పరికరాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.అన్ని మండలాల్లో తహసీల్దార్లు తాత్కాలిక పునరావాస కేంద్రాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ పరిధిలోని అన్ని ఏరియా ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి అత్యవసర వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. అవసరమైన మందులను ముందుగానే



అందుబాటులో ఉంచుకోవాలని, గర్భిణులు, బాలింతలకు ప్రత్యేక వైద్య సంరక్షణ కల్పిస్తూ సురక్షిత ప్రాంతాల్లో ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజలకు అత్యవసర సహాయం అందించేందుకు జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేక నియంత్రణ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. తుఫాను సంబంధిత సమస్యలు, అత్యవసర సహాయం కోసం ప్రజలు కింది ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.

జిల్లా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్లు:
ల్యాండ్‌లైన్: 08562-246344
మొబైల్: 9849904124

ప్రజలు వాతావరణ శాఖ సూచనలను తప్పనిసరిగా పాటించాలని, అధికారుల సూచనలు లేకుండా రిజర్వాయర్లు, నదులు, చెరువులు, కుంటలు, వాగులు, వంకలు వంటి ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లరాదని జిల్లా కలెక్టర్ కోరారు. తుఫాను ప్రభావం సాధారణ స్థితికి వచ్చే వరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు పటిష్ట ఏర్పాట్లు..!

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి

జిల్లాలో ఏడు పట్టణ స్థానిక సంస్థల పరిధిలోని 172 వార్డులకు ఓట్ల లెక్కింపు

ఓట్ల లెక్కింపునకు 18 రూములు, 159 టేబుళ్లు ఏర్పాటు

కడప, బ్యూరో చీఫ్ నవంబర్ 2 నంది పత్రిక: జిల్లాలో మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపును పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. మంగళవారం ఉదయం జిల్లాలోని ఏడు పట్టణ స్థానిక సంస్థల పరిధిలో 172 వార్డులకు సంబంధించి ఓట్ల లెక్కింపు చేపట్టేందుకు అవసరమైన గదులు, కౌంటింగ్ టేబుళ్లు, కౌంటింగ్ సిబ్బంది, ఇతర మౌలిక సదుపాయాలను సిద్ధం చేసినట్లు వివరించారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సంబంధించి మొత్తం 2,82,176 మేయర్, చైర్‌పర్సన్ ఓట్లు, 1,13,348 వార్డు సభ్యుల ఓట్ల లెక్కింపు చేపట్టాల్సి ఉందని తెలిపారు. మేయర్, చైర్‌పర్సన్ ఓట్ల లెక్కింపునకు ఐదు గదుల్లో 84 టేబుళ్లను ఏర్పాటు చేశామని, దీనికి సంబంధించి మొత్తం 12 రౌండ్లలో లెక్కింపు పూర్తయ్యేలా ప్రణాళిక రూపొందించామన్నారు.అదేవిధంగా వార్డు సభ్యుల ఓట్ల లెక్కింపునకు 13 గదుల్లో 75 టేబుళ్లను ఏర్పాటు చేశామని, మొత్తం 36 రౌండ్లలో లెక్కింపు పూర్తయ్యేలా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

మున్సిపాలిటీల వారీగా లెక్కింపు ఏర్పాట్లు: బద్వేలు పట్టణానికి సంబంధించి 1,320 వార్డు సభ్యుల ఓట్ల లెక్కింపునకు డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకులంలో ఒక గది, ఒక టేబుల్ ఏర్పాటు చేసి రెండు విడతల్లో లెక్కింపు చేపట్టనున్నట్లు తెలిపారు. జమ్మలమడుగు పట్టణంలో 32 వార్డులకు సంబంధించి మేయర్, చైర్‌పర్సన్ ఓట్ల లెక్కింపునకు 30,206 ఓట్లు ఉండగా, ఒక గదిలో ఎనిమిది టేబుల్లను ఏర్పాటు చేసి నాలుగు విడతల్లో లెక్కింపు చేపట్టనున్నట్లు తెలిపారు. వార్డు సభ్యుల 26,560 ఓట్ల లెక్కింపునకు రెండు గదుల్లో 16 టేబుల్స్ ఏర్పాటు చేసి రెండు విడతల్లో పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇందుకు ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలికలు), ముద్దనూరు రోడ్డును లెక్కింపు కేంద్రంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కడప నగరపాలక సంస్థ పరిధిలో 66 వార్డులకు సంబంధించి మేయర్ ఓట్ల లెక్కింపునకు 2,13,488 ఓట్లు ఉండగా, మూడు గదుల్లో 66 టేబుల్లను ఏర్పాటు చేసి నాలుగు విడతల్లో లెక్కింపు చేపట్టనున్నట్లు తెలిపారు. వార్డు సభ్యుల 42,640 ఓట్ల లెక్కింపునకు ఒక గదిలో 14 టేబుల్లను ఏర్పాటు చేసి నాలుగు విడతల్లో పూర్తి చేయనున్నట్లు వివరించారు. ఇందుకు ఎంఏఎన్‌యూ పాలిటెక్నిక్ కళాశాలను లెక్కింపు కేంద్రంగా ఎంపిక చేసినట్లు తెలిపారు. మైదుకూరు పట్టణంలో 15 వార్డులకు సంబంధించి 12,491 వార్డు సభ్యుల ఓట్ల లెక్కింపునకు మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో ఒక గది, 16 టేబుల్లను ఏర్పాటు చేసి 13 విడతల్లో లెక్కింపు చేపట్టనున్నట్లు తెలిపారు. పులివెందుల పట్టణంలో 40 వార్డులకు సంబంధించి మేయర్, చైర్‌పర్సన్ ఓట్ల లెక్కింపునకు 38,482 ఓట్లు ఉండగా, ఒక గదిలో 10 టేబుల్లను ఏర్పాటు చేసి నాలుగు విడతల్లో లెక్కింపు చేపట్టనున్నట్లు తెలిపారు. వార్డు సభ్యుల 18,566 ఓట్ల లెక్కింపునకు ఒక గదిలో 10 టేబుల్లను ఏర్పాటు చేసి రెండు విడతల్లో పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇందుకు గాను.. ముద్దనూరు రోడ్డులోని జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలను లెక్కింపు కేంద్రంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు రాజంపేట పట్టణంలో 17 వార్డులకు సంబంధించి 11,065 వార్డు సభ్యుల ఓట్ల లెక్కింపునకు జెడ్పీ ఉన్నత పాఠశాల, మన్నూరు వద్ద ఆరు గదుల్లో 17 టేబుల్లను ఏర్పాటు చేసి 12 విడతల్లో లెక్కింపు చేపట్టనున్నట్లు వివరించారు. ఎర్రగుంట్ల పట్టణంలో ఒక వార్డుకు సంబంధించి 706 వార్డు సభ్యుల ఓట్ల లెక్కింపునకు ముద్దనూరు రోడ్డులోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఒక గది, ఒక టేబుల్ ఏర్పాటు చేసి ఒక విడతలో లెక్కింపు పూర్తి చేయనున్నట్లు తెలిపారు.

కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత...

ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అన్ని రకాల భద్రతా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు, ఎంట్రీ కంట్రోలింగ్, ఐడి తనిఖీలు, అవసరమైన బారికేడ్ల ఏర్పాటు వంటి చర్యలను పూర్తి చేస్తున్నట్లు వివరించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ముగిసే వరకు నిరంతర నిఘా కొనసాగించేలా సంబంధిత పోలీసు యంత్రాంగం, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసేలా చర్యలు చేపట్టామన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళిక ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు, అన్ని కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల సంఘం నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ లెక్కింపు ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేలా చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు..



దీపావళి జ్ఞాన జ్యోతి వెలుగులు ప్రతి ఇంట్లో వెలగాలి.

త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం.



బేతంచెర్ల నవంబర్ 02 (నంది పత్రిక). నవంబర్ 8 న రానున్న దీపావళి పండుగ ను పురస్కరించు కుని త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక చింతలపల్లి కమిటీ సభ్యుల వారి ఆధ్వర్యంలో సోమవారం నంద్యాల జిల్లా, బేతంచర్ల మండలం లోని శంకలపురం,బోయనపల్లి, కొమురోలు గ్రామాల్లో ఇంటింటా త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఇందూ జ్ఞాన వేదిక సభ్యులు దీపావళి గురించి మాట్లాడుతూ లి"గురువు తన జ్ఞానాగ్ని తో శిష్యుల తలలో జ్ఞాన జ్యోతి వెలిగించి, యోగ మార్గంలో నడిపిస్తాడు అనుటకు గుర్తుగా దీపావళి రోజున, ఇంట్లో దీపాలు వెలిగించాలని, అలాగే శరీరం బయట అంతటా విశ్వాన్ని నడిపే పరమాత్మ శక్తి ఉంది అనేందుకు గుర్తింపు గా, ఇంటి బయట కూడా దీపావళి రోజు దీపాలు వెలిగించాలని తెలిపారు. మనం నివసించే ఇల్లు ను మానవ శరీరంతో పోలిస్తే , ఇంటి లోపల దీపాలు వెలిగించడం అనేది జ్ఞానాగ్ని కి గుర్తు అని, ఇంటి బయట దీపాలు వెలిగించడం పరమాత్మ శక్తికి సంబంధించిన గుర్తుగా ఉంది అని.ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి.ఇదే దీపాలు వెలిగించే దీపావళి పండుగ లోని నిజమైన రహస్యము.అర్థం తెలుసుకుని ఆచరిస్తే అది జ్ఞాన సాంప్రదాయంగా మారుతుంది అని చెప్పారు.(అసలైన అర్థం తెలుసుకుని ఇంటా బయట దీపాలు పండుగ రోజు వెలిగిస్తే మంచిది.) ఈ కార్యక్రమం లో త్రైత సిద్ధాంత–ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక– చింతలపల్లి కమిటీ అధ్యక్షుడు,సభ్యులు పి.పుల్లారెడ్డి, ఎం.నాగమద్దిలేటి, నాగలక్ష్మమ్మ,రాణెమ్మ ,సంజీవ, పార్థసారథి,చక్రపాణి, వెంకట రవణమ్మ,అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్సీపీ అభ్యర్థులను ఆధరించండి



కొత్తపల్లి – నంది పత్రిక : ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలలో వైఎస్సార్సీపీ అభ్యర్థులను ఆదరించాలని జెడ్పీటీసీ అభ్యర్థి తిరుపాటి శ్యామలమ్మ, ఎంపీటీసీ అభ్యర్థులు సోమల సుధాకర్ రెడ్డి, నాగలక్ష్మీ రెడ్డి, లక్ష్మీదేవిలు కోరారు. సోమవారం మండలంలోని గువ్వలకుంట్ల, జీ.వీరాపురం, ఎర్రమఠం, జానాల గూడెం, కొక్కెరంచ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్సీపీ అభ్యర్థులు ఇంటింటికి తిరుగుతూ గతంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల సంక్షేమం కోసం, గ్రామాల అభివృద్ధికోసం, రైతుల అభివృద్ధి కోసం ఎంతగా శ్రమించారో ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేశారు. వైఎస్సార్సీపీ అభ్యర్థులను ప్రజలు ఆదరిస్తే సంక్షేమంతో పాటు అభివృద్ధి స్యామవుతుందన్నారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మోసాన్ని, వంచనను వివరిస్తూ మరల కూటమి ప్రభుత్వాన్ని నమ్మి మోసపోవద్దని అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు రవీంద్రా రెడ్డి, భూషన్న, చంద్రమౌళి. రమణా రెడ్డి, లోకేశ్వర రెడ్డి. బాల ఎల్లయ్య. జయరాం, నాగరత్నం, ఎ. రవీంద్రా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కుంటలో కన్స్యూమర్ రైట్స్ ఫోరం స్టేట్ ఆఫీస్ లో బాధితుల ఆవేదన

- ఎస్టీ కూలీలను కొట్టి, గర్భవతిని సైతం భయభ్రాంతులకు గురిచేసిన మేస్త్రి అంకయ్య



గోపవరం, కుంట: నవంబర్ 02 (నంది పత్రిక):వైఎస్సార్ కడప జిల్లా, గోపవరం మండలం, కుంటలోని ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం స్టేట్ ఆఫీస్ నందు రాష్ట్ర అధ్యక్షులు కుడారి తిరుపాలు గారిని ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన నిరుపేద కూలీలు కలిసి తమ బాధను చెప్పుకున్నారు. తమను నీచంగా చూసి, తన భార్య గర్భవతి అని కూడా చూడకుండా విపరీతంగా కొట్టి భయభ్రాంతులకు గురిచేసిన మేస్త్రి అంకయ్య బాధను వారు వివరించారు.

ఓటు వేయడానికి వెళ్తామంటే బంధించారు... నెల్లూరు జిల్లా అగ్రహారం అనే చిన్న యానాది గూడెం నుండి ఉపాధి కోసం వలస వెళ్లిన ఒక నిరుపేద కుటుంబం కథ ఇది. నవీన్... భార్య ఆరవ నెల గర్భవతి. అన్న, వదిన, చిన్న పిల్లలతో కలిసి కొండాపురం మండలం ఇసుక దామర్ల గ్రామానికి చెందిన బిల్డర్ అంకయ్య వద్ద పనికి వెళ్లాడు. పొట్టకూటి కోసం వెళ్లిన వారికి అక్కడ ఎదురైంది మాత్రం చిత్రహింస. ఆంధ్రప్రదేశ్ లో స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని, తమ ఓటు హక్కును వినియోగించుకుని, గర్భవతి అయిన భార్యకు స్కానింగ్, రక్త పరీక్షలు చేయించుకుని వస్తామని అడిగారు. అంతే... బిల్డర్ రూపం మారింది. "రెండు లక్షలు తెచ్చిస్తేనే మిమ్మల్ని వదులుతా" అంటూ నవీన్ అన్న ఏడుకొండలను బెదిరించి ఆంధ్రాకు పంపాడు. మిగిలిన వారిని రూములో బంధించాడు. లేని బాకీలు సృష్టించాడు.నిన్న రాత్రి నవీన్ ను పట్టుకొని విచక్షణారహితంగా కొట్టాడు. అంటూ కులం పేరుతో నోటికి వచ్చినట్లు తిట్టాడు. గర్భవతి అని కూడా చూడకుండా భార్యను భయభ్రాంతులకు గురి చేశాడు. ఫోన్ లాక్కొని పగలగొట్టాడు.భయంతో వణికిపోతున్న ఆ కుటుంబం చివరికి 100 కు ఫోన్ చేసింది. పోలీసులు వచ్చి రాత్రంతా రక్షణగా నిలిచారు. పంచాయతీ ప్రెసిడెంట్ కూడా వచ్చి ధైర్యం చెప్పారు. కానీ తెల్లారిన తర్వాత కూడా పంచాయతీ వద్ద, పోలీస్ స్టేషన్ లో కూడా బిల్డర్ అదే బెదిరింపులు కొనసాగించాడు."55 వేలు కడతాను, మమ్మల్ని వదిలేయండి" అని నవీన్ కాళ్లు పట్టుకున్నా వినలేదు. స్టేషన్ లో కూడా తమను ఇబ్బంది పెడుతున్నారని, తట్టుకోలేక ఆత్మహత్యే శరణ్యం అని ఆ కుటుంబం కన్నీటి పర్యంతమవుతోంది.చివరికి దిక్కుతోచని స్థితిలో వైఎస్సార్ కడప జిల్లా గోపవరం మండలం కుంటలోని ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం స్టేట్ ఆఫీస్ కు చేరుకుని, రాష్ట్ర అధ్యక్షులు కుడారి తిరుపాలు గారికి తమ గోడు వెళ్లబోసుకున్నారు. "ముఖ్యమంత్రి గారూ మమ్మల్ని కాపాడండి" అంటూ ఆ యానాది కుటుంబం రెండు చేతులెత్తి వేడుకుంటోంది.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications #D.NO.: 1-639-1-7-11, NEAR NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPARI, ANANTHAPURAMU, ANDHRA PRADESH-515411, GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No:-APTEL/26/A6831. Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

ప్రజలకు మంచి చేసి ఉంటే ఎన్నికలంటే భయమెందుకు?..

కూటమి ప్రభుత్వానికి మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి సవాల్!





నామినేషన్ల సమయంలో చట్టవ్యతిరేక చర్యలు, అడ్డంకులు ఎందుకు?

ధైర్యంగా ఎన్నికల బరిలో నిలిచి ప్రజల తీర్పును కోరండి!

గోస్పాడు మండలంలో హోరాహోరీగా వైయస్సార్సీపీ జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రచారం.

నంద్యాల సిటీ బ్యూరో నవంబర్ 2 (నంది పత్రిక) రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు దాటినా, ప్రజలకు చేసిందేమీ లేకనే నేడు ఎన్నికలంటే ఆ పార్టీ నేతలకు దడ పుడుతోందని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి నిప్పులు చెరిగారు. ప్రజలకు మంచి చేసి ఉంటే ఎన్నికలంటే ఎందుకు అంత భయమని, ఎక్కడికక్కడ వైయస్సార్సీపీ అభ్యర్థులను అడ్డుకోవడం, నామినేషన్ల సందర్భంగా చట్టాన్ని అపహాస్యం చేయడం సిగ్గుచేటని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ధైర్యంగా ఎన్నికల బరిలో నిలబడి ప్రజల తీర్పును కోరాలని కూటమి నేతలకు సూటిగా సవాల్ విసిరారు. సోమవారం నంద్యాల నియోజకవర్గ పరిధిలోని గోస్పాడు మండలం సాంబవరం, పసురపాడు గ్రామాలలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించారు. వైయస్సార్సీపీ రాష్ట్ర సీఈసీ సభ్యులు పీపీ నాగిరెడ్డితో కలిసి ఆయన ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సాంబవరం ఎంపీటీసీ అభ్యర్థి మాలే సరళమ్మ, పసురపాడు ఎంపీటీసీ అభ్యర్థి పుల్లయ్య, జెడ్పీటీసీ అభ్యర్థి పెద్ద నరసింహులును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి వైయస్సార్సీపీ సత్తా చాటాలని పిలుపునిచ్చారు.

మోసపూరిత 'సూపర్ సిక్స్' హామీలతో ప్రజల మోసం:

ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో శిల్పా రవిరెడ్డి తీవ్ర భావోద్వేగంతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ప్రజలకు అబద్ధపు హామీలు, 'సూపర్ సిక్స్' మాయమాటలు చెప్పి మోసం చేసిందన్నారు. నాడు ప్రజలు ఆ మోసపు మాటలను నమ్మి నట్టేట మునిగారని, నేడు ఆ ప్రభుత్వ మోసాలను ప్రజలందరూ స్పష్టంగా గ్రహించారన్నారు. "రైతులను మోసం చేశారు, మహిళలను నట్టేట ముంచారు, నిరుద్యోగ యువతను దగా చేశారు... అన్ని వర్గాల ప్రజలను నయవంచనకు గురిచేశారు" అంటూ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

గ్రామాల్లో కనిపిస్తున్నదంతా వైయస్సార్సీపీ అభివృద్ధియే:

కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఎక్కడా కనీస అభివృద్ధి జరగలేదని, నేడు గ్రామాల్లో ఏ అభివృద్ధి పని కనిపిస్తున్నా అది నాటి వైయస్సార్సీపీ ప్రభుత్వం చేసిన ఘనతేనని శిల్పా రవిరెడ్డి స్పష్టం చేశారు. ప్రజాక్షేత్రంలో కూటమి నేతల ఆటలు సాగవని హెచ్చరించారు. ప్రజలంతా ఏకమై, ఇదే సరైన సమయంగా భావించి... ఓటు రూపంలో కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైయస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.



ఒక గంట స్విచ్ ఆఫ్.. విద్యార్థులకు సుస్థిర జీవనశైలిపై అవగాహన



పోరుమామిళ్ల, నవంబర్ 02 (నంది పత్రిక): ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణ, వనరుల పొదుపుపై ప్రజల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సుస్థిర జీవనశైలి వారోత్సవాలు2026 రెండో రోజు కార్యక్రమాలు పోరుమామిళ్లలో నిర్వహించారు. ఈ సందర్భంగా పోరుమామిళ్ల రేంజ్ కార్యాలయంలో రేంజ్ అధికారి రఘునాథ రెడ్డి ఆధ్వర్యంలో గంటపాటు విద్యుత్ వినియోగాన్ని నిలిపివేసి విద్యుత్ పొదుపుపై అవగాహన కల్పించారు. అనంతరం పోరుమామిళ్లలోని భాగ్యలక్ష్మి హైస్కూల్‌లో విద్యార్థులకు విద్యుత్, నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. విద్యార్థులు, ఉపాధ్యాయ బృందంతో కలిసి అటవీ అధికారులు సుస్థిర జీవనశైలి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశ్రాంత ఉపాధ్యాయుడు సుబ్బారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవిశంకర్, ఉపాధ్యాయ బృందం, ఫారెస్ట్ సెక్షన్ అధికారులు రమణయ్య, జి.వి. రమణ, బీట్ అధికారులు కరుణాకర్, నారాయణస్వామి, హాసన్ భాష, భారతి, కిషోర్, వెంకటేష్, ప్రతాప్, ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు.

జనసేన అభ్యర్థులకు మద్దతుగా శీలంశెట్టి లక్ష్మయ్య ప్రచారం





పోరుమామిళ్ల, నవంబర్ 02 (నంది పత్రిక): కడప జిల్లా కలసపాడు మండలం చెన్నారెడ్డిపల్లెలో మరియు పోరుమామిళ్ల మండలంలోని యరసాలలో జనసేన పార్టీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. కలసపాడు జడ్పీటీసీ అభ్యర్థి భవనాసి విద్యావతి మరియు ఎరసాల ఎంపిటిసి అభ్యర్థి గంధం శెట్టి చంద్రహాస్ గాజు గ్లాసు గుర్తుపై పోటీ చేస్తున్న నేపథ్యంలో వీరికి మద్దతుగా జనసేన నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా , శీలంశెట్టి లక్ష్మయ్య (కడప పార్లమెంట్ నిర్వహణ దళ్ సభ్యుడు, పోరుమామిళ్ల-1 ఎంపీటీసీ), శీలంశెట్టి లక్ష్మయ్య, (ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్) కాజా రహమతుల్లా, వెంకటరామిరెడ్డి,ఈశ్వర్ రెడ్డి, గురుప్రసాద్, రవి, హేమంత్, కంటే పెద్దయ్య, కళ్యాణ్, రమణయ్య, సుమంత్, బొల్లు వెంకటసుబ్బయ్య, గండికోట గండికోట శ్రీనివాసులతో పాటు పలువురు జనసేన నాయకులు ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శీలంశెట్టి లక్ష్మయ్య మాట్లాడుతూ జనసేన పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యల పరిష్కారానికి, గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. జడ్పీటీసీ అభ్యర్థి భవనాసి విద్యావతికి, మరియు ఎంపీటీసీ అభ్యర్థి గంధం శెట్టి చంద్రహాస్ కు గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని శీలంశెట్టి లక్ష్మయ్య ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

మందలూరు గ్రామంలో పాలంబడి.



రుద్రవరం ప్రతినిధి నవంబర్ 02 (నంది పత్రిక): రుద్రవరం మండలం లోని మందలూరు గ్రామం లో వ్యవసాయ అధికారి జి సుమతి జిల్లా వనరుల కేంద్రం నంద్యాల వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో పొలంబడి మొక్కజొన్న పంటలో క్షేత్ర దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం నంద్యాల వ్యవసాయ అధికారులు హేమ సుందర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మందలూరు గ్రామంలో ఖరీఫ్ సీజన్ కు సంబంధించి మొక్కజొన్న పంటలో పొలంబడి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. రైతులు విత్తనం నాటినప్పటి నుంచి ఇప్పటివరకు మొక్కజొన్న పంటలో యాజమాన్య పద్ధతుల గురించి అనగా నేల లోతు దుక్కులు మేలైన విత్తనాల ఎంపిక కలుపు యాజమాన్యం సిఫారసు చేసిన మోతాదులో ఎరువులు వాడకం అంతర పంటల యాజమాన్యం, రక్షక పంటల యాజమాన్యం పురుగుల యాజమాన్యం పర్యావరణ పరిరక్షణ తక్కువ పెట్టుబడితో అధిక దిగుబలు సాధించడానికి మేలైన యాజమాన్య పద్ధతుల గురించి గత 14 వారాలుగా రైతులకు పొలంబడి కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది తెలిపారు .అంతిమంగా రైతును శాస్త్రవేత్తగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో రైతులకు ఈ పొలంబడి కార్యక్రమంలో మెలకువలు సూచనలు సలహాలు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారులు రాజు ,ఫహీమ తభస్సుమ్ విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు రమాదేవి, జయకృష్ణ, ఏపీ సి న్ ఫ్ సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థుల ను గెలిపించండి

- టీడీపీ కన్వీనర్ లింగస్వామి గౌడ్, క్లస్టర్ ఇంచార్జ్ నారపు రెడ్డి



కొత్తపల్లి – నంది పత్రిక : కూటమి అభ్యర్థులను గెలిపించి అభివృద్ధి కి బాటలు వేయాలని కొత్తపల్లి టీడీపీ కన్వీనర్ లింగస్వామి గౌడ్, క్లస్టర్ ఇంచార్జ్ నారపు రెడ్డి కోరారు. సోమవారం మండల పరిధిలోని కొక్కెరంచ గ్రామం , సింగరాజుపల్లి, ముసలమడుగు గ్రామంలో కూటమి ఎంపీటీసీ అభ్యర్థి బోయ పూజిత, జడ్పిటిసి అభ్యర్థి గుడెం రాజకుమారితో కలిసి కొక్కెరంచ గ్రామంలో విస్తృత ప్రచార నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలన్నారు అభివృద్ధి లక్ష్యంగా పనిచేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు కూటమి ప్రభుత్వంలో ప్రజా సంక్షేమం, గ్రామ అభివృద్ధి చేయడంలో ముందుందన్నారు. మండల అభివృద్ధి ప్రత్యేక కృషి చేస్తామన్నారు గ్రామంలో సిమెంట్ రోడ్లు, తాగునీటి వసతులు, మరియు మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రత్యేక కృషి చేస్తామన్నారు మండలం మరింతగా అభివృద్ధి చెందాలన్నా, మన సమస్యలు త్వరితగతిన తీరాలన్న కూటమి ప్రభుత్వం తోనే సాధ్యం అన్నారు జడ్పిటిసి ఎంపిటిసి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు

పరిసరాల శుభ్రత- ఆరోగ్య భద్రత



బద్వేల్, నవంబర్ 02 (నంది పత్రిక): పరిసరాల శుభ్రత ఆరోగ్య భద్రతని, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ అధికారి వెంగయ్య అన్నారు .బద్వేల్ మండలంలోని అనంతరాజు పురంలో సోమవారం ఫీవర్, లార్వా వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజలు రోగాల బారిన పడకుండా ,శుభ్రత పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వెంగయ్య మాట్లాడుతూ, ఎవరి ఆరోగ్యం వారి చేతుల్లో ఉందన్నారు. మంచి ఆహారపు అలవాట్లు అలవర్చుకుంటే ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. 108,104 ద్వారా ఇంటి వద్దకే ఉచిత వైద్యం పొందవచ్చు అన్నారు. గర్భవతి నుంచి ప్రసవం అయ్యేంతవరకు ప్రభుత్వమే వైద్యం అందిస్తుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పు అయితే, వారికి మూడు విడతలు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్దన్ రావు, సిహెచ్ఓ శిరీష, వైద్య సిబ్బంది లక్ష్మీనారాయణ, ఈశ్వరమ్మ, ఓబులమ్మ, పాల్గొన్నారు.

వన్యప్రాణులకు హాని తలపెట్టవద్దు



రుద్రవరం ప్రతినిధి నవంబర్ 02 (నంది పత్రిక): పంట పొలాలకు విద్యుత్ తీగలు అమర్చవద్దని అలాగే వన్యప్రాణులకు హాని తలపెట్టవద్దని రుద్రవరం అటవీ శాఖ అధికారులు రైతులు గ్రామస్తులకు సూచించారు. నంద్యాల జిల్లా డిడిపిటి చైతన్య కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు సబ్ డి ఎఫ్ ఓ శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షణలో రేంజ్ అధికారి మురుజావలి ఆధ్వర్యంలో రేంజి సిబ్బంది ప్రొటెక్షన్ వాచర్లు సోమవారం మిట్టపల్లె గ్రామంలో బ్రిక్స్ – లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్మెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అటవీ శాఖ అధికారులు విద్యుత్ శాఖ అధికారులతో కలిసి విద్యుత్తును పొదుపుగా వినియోగించడం వలన కలిగే లాభాలు దుర్వినియోగం చేయడం వలన చట్టపరంగా కలిగే నష్టాలను గ్రామస్తులకు వివరించారు. మన జీవన విధానంలో ప్రతి ఒక్కరు యోగాను భాగంగా చేసుకోవాలని నీటిని వృధా చేయరాదని, విద్యుత్తును పొదుపుగా వాడాలని, ప్లాస్టిక్ వ్యర్థాలను నివారించాలని, ఒకసారి మాత్రమే ఉపయోగించే ప్లాస్టిక్ ను తగ్గించి తిరిగి ఉపయోగించగలిగే క్లాత్ బ్యాగ్స్, జ్యూట్ బాగ్స్, ఈ వ్యర్థాలను తగ్గించి ప్రతి ఒక్కరూ జీవితంలో చిన్న చిన్న మార్పులను అలవాటు చేసుకోవడం వలన ప్రకృతిని మరియు వ్యక్తిగత జీవనాన్ని ఎంతో ఉన్నతంగా తీర్చిదిద్దుకోగలమని గ్రామస్తులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి అన్వర్ హుస్సేన్, సెక్షన్ అధికారులు రామకృష్ణ, జేమ్స్ పాల్, మాబు ఖాన్, శ్రీనివాసులు, బీట్ అధికారులు నగేష్, నాగ హుస్సేనయ్య, సురేంద్ర గౌడ్ ప్రొడక్షన్ వాచర్లు విద్యుత్ అధికారులు సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.



కలసపాడులో ఘనంగా ఆత్మల స్మరణ దినోత్సవ వేడుకలు



కలసపాడు: నవంబర్ 02 (నంది పత్రిక): మండల కేంద్రమైన కలసపాడులో సగిలేరు నది ఒడ్డున ఉన్న ఎస్పీజీ పరిశుద్ధ పేతురు, పరిశుద్ధ పౌలు దేవాలయంలో ఆత్మల స్మరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మరణించిన ప్రియమైన కుటుంబ సభ్యులు, సంఘ పెద్దలు, విశ్వాసులను స్మరించుకుంటూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా రెవరెండ్ జాన్సన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. ఆల్ సోల్స్ డే అనేది మరణించిన మన ప్రియమైన వారిని జ్ఞాపకం చేసుకునే పవిత్రమైన రోజని తెలిపారు. ఈ రోజున మనిషి జీవితం తాత్కాలికమైనదని, మరణం ప్రతి ఒక్కరికీ తప్పనిసరని, యేసుక్రీస్తుపై విశ్వాసం ఉంచిన వారికి నిత్యజీవంపై నిరీక్షణ ఉంటుందని గుర్తుచేసుకోవాలన్నారు. మరణించిన వారి విశ్వాస జీవితాలను స్మరించుకుంటూ, వారి ఆత్మలు దేవుని సన్నిధిలో ఆనందంగా ఉన్నాయనే విశ్వాసంతో, దేవుని రాకడలో వారిని మరొకసారి కలుసుకుంటామనే నిరీక్షణతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తామని వివరించారు. ఈ సందర్భంగా సమాధులన్నింటినీ పూలతో, కొవ్వొత్తులతో అలంకరించి భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్బిటర్ రెవరెండ్ ఆశిష్ గాబ్రియేల్, రెవరెండ్ స్టీఫెన్, కిషోర్, సైమన్, శకుంతలమ్మ, ప్రసన్న, రాహుల్, మేరీ, రాజకుమారి, మేరమ్మ, దేవిడ్, రవి క్రీస్తుదారి, వరదరాజు, జాకబ్, రత్న ప్రభాకర్, దీపక్, స్టీఫెన్, కె.జె. ప్రవీణ్, సుధానంద్, ప్రవీణ్, సంఘ సభ్యులు, స్త్రీల మైత్రి సభ్యులు, రెవరెండ్ ఆర్థర్ ఇన్మన్ యూత్ సభ్యులు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సాగు పద్ధతులపై అవగాహన

శిరివెళ్ల మండల వ్యవసాయ అధికారి సుధాకర్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం



శిరివెళ్ల :- (నంది పత్రిక) శిరివెళ్ల పరిధిలోని మధిర గ్రామంలో అయినా వెంకటేశ్వరపురం గ్రామంలో రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించి , పంటల దిగుబడులను పెంచే లక్ష్యంతో శిరివెళ్ల మండల వ్యవసాయ అధికారి సుధాకర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రబీ సీజన్‌లో పంటల సాగు , పంటల యాజమాన్య పద్ధతులు , ఎరువుల వినియోగం , చీడపీడల నివారణ వంటి అంశాలపై రైతులకు వివరించారు.వరి , జొన్న , మినుము తదితర పంటల సాగులో పాటించాల్సిన మెళకువలను తెలియజేస్తూ , శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను అనుసరించాలని సూచించారు. వాతావరణ పరిస్థితులు , ఎల్‌నినో ప్రభావం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని రైతులు పంటల సాగుపై తగిన నిర్ణయాలు తీసుకోవాలని వివరించారు.పంటలకు అవసరమైన ఎరువులను సమతుల్యంగా వినియోగించడం , చీడపీడలను ముందుగానే గుర్తించి నివారణ చర్యలు చేపట్టడం ద్వారా పెట్టుబడి ఖర్చులను తగ్గించుకోవచ్చని , మెరుగైన దిగుబడులు సాధించవచ్చని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ అందించే సలహాలు , సూచనలను పాటిస్తూ సాగు చేపట్టాలని రైతులకు సూచించారు.రైతులకు వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడం , పంటల సాగులో ఎదురయ్యే సమస్యలపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని మండల వ్యవసాయ అధికారి సుధాకర్ తెలిపారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని రైతులు లాభదాయకమైన వ్యవసాయం వైపు అడుగులు వేయాలని సూచించారు.ం

దేశంలో పెరుగుతున్న హెలికాప్టర్ ప్రమాదాలు..

దేశంలో, ముఖ్యంగా హిమాలయ పర్వత ప్రాంతాల్లో వరుసగా జరుగుతున్న హెలికాప్టర్ ప్రమాదాలపై ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్ (ఎఫ్ఐపీ) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ప్రమాదకరమైన ధోరణిని అరికట్టేందుకు ప్రధాని నరేంద్ర మోదీ తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరుతూ ఒక లేఖ రాసింది. ఇటీవల ఉత్తరాఖండ్‌లోని జోషిమఠ్ వద్ద జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయిన ఘటన నేపథ్యంలో ఈ పరిణామం ప్రాధాన్యత సంతరించుకుంది.

ఓట్ల లెక్కింపుకు సర్వం సిద్ధం..

కమిషనర్ ఎం.జయకృష్ణ.





తిరుపతి బ్యూరో చీఫ్ నవంబర్ 2 నంది పత్రిక మునిసిపల్ ఎన్నికల్లో భాగంగా తిరుపతి నగరపాలక సంస్థ అభ్యర్థుల ఓట్ల లెక్కింపు ఎస్.వి.ఆర్ట్స్ కళాశాలలో సర్వం సిద్ధం చేశామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. జయకృష్ణ తెలిపారు. నగరంలోని 66 వార్డులలో 304 పోలింగ్ కేంద్రాల్లో మేయర్, కార్పొరేటర్ల కు ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల నుండి తెచ్చిన బ్యాలెట్ బాక్సులను ఎస్.వి.ఆర్ట్స్ కళాశాలలోని స్ట్రాంగ్ రూంలో భద్రపరిచామని తెలిపారు. 304 పోలింగ్ కేంద్రాల నుండి వచ్చిన బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రత మధ్య లెక్కింపు చేస్తారని తెలిపారు. కౌంటింగ్ సిబ్బందికి ఇప్పటికే శిక్షణ ఇచ్చామని తెలిపారు. మేయర్, కార్పొరేటర్ అభ్యర్థులకు వేర్వేరుగా లెక్కింపు జరుగుతుందని తెలిపారు. ఓట్ల లెక్కింపు కొరకు 66 వార్డులకు 77టేబుల్స్, మేయర్ కి 35 టేబుల్స్ మొత్తం 112 టేబుల్స్ ఏర్పాటు చేసామని తెలిపారు. 600 మంది సూపర్ వైజర్లు , 300 మంది సహాయక సిబ్బంది కి ప్రత్యేక శిక్షణ ఇచ్చామని తెలిపారు. సీసీ కెమెరాల వెబ్ క్యాస్టింగ్, పోలీసుల పర్యవేక్షణ కట్టుదిట్టంగా ఓట్ల లెక్కింపు నిర్వహించనున్నామని తెలిపారు. ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా పారదర్శకంగా ఓట్ల లెక్కింపు జరుగుతుందని తెలిపారు.

మండగిరి-1లో కూటమి అభ్యర్థి రవికిరణ్ ప్రచార జోరు!

ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు.



ఆదోని నంది పత్రిక ప్రతినిధి ఆదోని మండలం మండగిరి-1 ఎంపీటీసీ స్థానానికి బీజేపీ తరఫున పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థి వెల్లాల రవికిరణ్ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ ప్రచారంలో తెలుగుదేశం పార్టీ ఆదోని నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడుతో పాటు కూటమి నాయకులు పాల్గొని రవికిరణ్‌కు మద్దతుగా ప్రజలను ఓట్లు అభ్యర్థించారు.ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ.. మండగిరి-1లో బీజేపీ అభ్యర్థి వెల్లాల రవికిరణ్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో గ్రామం ఆశించిన స్థాయిలో అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. కూటమి అభ్యర్థిని గెలిపిస్తే ప్రజల సమస్యలను పరిష్కరించడంతో పాటు గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి చేసి చూపిస్తామని పేర్కొన్నారు. కూటమి అభ్యర్థి విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రవికిరణ్‌కు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.

నేడు జరగనున్న గూడూరు నగర పంచాయతీ ఎన్నికల ఓట్ల లెక్కింపు నేపథ్యంలో కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్



కర్నూల్ సిటీ నంది పత్రిక కర్నూలు జిల్లా గూడూరు నగర పంచాయతీ కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శించిన కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.పోలీసుల గార్డ్ చెకింగ్ చేసి, సంబంధిత రికార్డులో సంతకం చేశారు. కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు సీఐ తబ్రేజ్, గూడూరు ఎస్ఐ రాజకుళాయప్ప పాల్గొన్నారు.

కౌతాళం జడ్పీటీసీ అభ్యర్థి ఉలిగయ్య విజయమే లక్ష్యం!

నాయి బ్రాహ్మణ కుటుంబాలతో మమేకమై టీడీపీ ఇంటింటి ప్రచారం.

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వడ్డెమాన్ గోపాల్.



ఆదోని నంది పత్రిక ప్రతినిధి కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ ఆదేశాల మేరకు, మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ఎన్. రాఘవేంద్ర రెడ్డి సూచనలతో స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నట్లు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వడ్డెమాన్ గోపాల్ తెలిపారు. మంత్రాలయం నియోజకవర్గంలోని కౌతాళం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో నాయి బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన కుటుంబాలను కలిసి టీడీపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థించారు. కౌతాళం మండల జడ్పీటీసీ అభ్యర్థి గోతులదొడ్డి ఉలిగయ్యతో పాటు ఎంపీటీసీ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని వడ్డెమాన్ గోపాల్ కోరారు. కౌతాళం ఎంపీటీసీ అభ్యర్థి సులేకరి లక్ష్మతో పాటు ఇతర ఎంపీటీసీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కూటమి అభ్యర్థుల విజయంతోనే గ్రామాల అభివృద్ధికి బాటలు పడతాయని నాయకులు పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి అభ్యర్థుల గెలుపు దోహదపడుతుందని వివరించారు. ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు శివ, రౌడూరు వీరేష్, నరసింహులు, భారత్, గోపాల్‌తో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గోనెగండ్లలో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి ఎన్నికల ప్రచారం





ఎమ్మిగనూరు నవంబర్ 2(నంది పత్రిక) గోనెగండ్ల మండల కేంద్రంలో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి , జడ్పీటీసీ అభ్యర్థి శ్రీ బోయ తిరుపతయ్య నాయుడు , ఎంపీపీ అభ్యర్థి శ్రీమతి ఎన్. మౌనిక, పెద్దమరివీడు, ఎన్డీఏ కూటమి ఎంపీటీసీ అభ్యర్థులతో కలిసి గోనెగండ్ల మండల కేంద్రంలోని ఐదు ఎంపీటీసీ స్థానాల అభ్యర్థులకు మద్దతుగా ఎమ్మెల్యే విస్తృతంగా ప్రచారం చేశారు.ప్రచారంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ, చెత్తపై పన్ను, అమ్మఒడి వంటి పథకాల అమలు తీరును ప్రస్తావించారు. మరోవైపు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందిస్తున్న ప్రయోజనాలను వివరించారు. అదేవిధంగా గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సరఫరా, సాగునీటి సౌకర్యాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అలాగే బనవాసి సమీపంలో ఏర్పాటు చేయనున్న సమగ్ర హ్యాండ్లూమ్, టెక్స్‌టైల్ పార్క్ ద్వారా చేనేత రంగానికి బలాన్ని చేకూర్చడంతో పాటు మహిళలు, యువతకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమం కొనసాగాలంటే ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలి. జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల్లో సైకిల్ గుర్తుకు మీ రెండు ఓట్లు వేసి కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించండి" అని ఎమ్మెల్యే గారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.




అందుబాటులో ఉన్న వ్యక్తులను గుర్తించండి

మాజీ ఎమ్మెల్యే శిల్పా



బండి ఆత్మకూరు నంది పత్రిక అక్టోబర్ 2: ప్రజలకు అందుబాటులో ఉన్న వ్యక్తులను గుర్తించి వారికి రాబోవు ఎన్నికలలో ఓట్లు వేయాలని శ్రీశైలం మాజీ శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈర్ణ పాడు, సంతజూటూరు గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన అనంతరం,సోమవారం రాత్రి బండి ఆత్మకూరు లోని జనార్దన్ స్వామి ఆవరణంలో జరిగిన బహిరంగ సభలో శిల్పా పాల్గొని ప్రసంగించారు. స్థానికేతరుడైన ఓ వ్యక్తి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాడన్న విషయాన్ని ప్రజలు గమనించాలని అన్నారు. కూ టమి ప్రభుత్వం హయాంలో పేద ప్రజలకు అన్ని రకాలుగా అన్యాయం జరిగిందని అన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటి పోయాయని, దీనివల్ల పేద ప్రజలు అన్ని విధాలుగా ఇబ్బందులు పడుతున్నారని శిల్పా అన్నారు. ఖరీఫ్ సీజన్లో రైతులు తమ పంటలకు సాగునీరు లేక చాలా ఇబ్బందులు పడిన విషయాన్ని గుర్తు చేశారు. సాగునీటి విడుదల విషయంలో రైతులు ఎమ్మెల్యేను గట్టిగా ప్రశ్నించలేని స్థితిలో ఉన్నారని అన్నారు. రైతులతో తాను పెద్ద ఎత్తున పోరాటం చేసిన కారణంగానే ఈ ప్రాంత రైతులకు సాగునీరు విడుదలైన విషయాన్ని శిల్పా గుర్తు చేశారు. పేద ప్రజలను ఆదుకుంటానని కల్లబొల్లు కబుర్లు చెప్పిన చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత, వారి సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని అన్నారు. జెడ్పీటిసి అభ్యర్థిగా వైఎస్ఆర్ పార్టీ తరపున పోటీ చేస్తున్న దేసు వెంకట్రామిరెడ్డి తమకు కుటుంబ సభ్యుడని , ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటాడని, ఈ విషయాన్ని ప్రజలు గుర్తించి దేసును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బండి ఆత్మకూరు ఒకటి రెండు స్థానాల నుండి పోటీ చేస్తున్న అభ్యర్థులను పరిచయం చేయడంతో పాటు, ఎర్రగుంట్ల ఏ కోడూరు పార్నపల్లి గ్రామాలలో పోటీ చేస్తున్న ఎంపిటిసి అభ్యర్థులను ప్రజలకు పరిచయం చేశారు. అంతకుముందు జెడ్పిటిసి అభ్యర్థి దేసు వెంకట్రాం రెడ్డి మాట్లాడుతూ, గ్రామంలో సహజ సంపద అయిన ఇసుకను టిడిపి నాయకులు అమ్ముకున్నారని, యూరియా పంపిణీ విషయంలో కూడా రైతులకు అన్యాయం చేశారని విమర్శించారు. వైయస్ జగన్ ప్రభుత్వ హయాంలో పేద ప్రజలకు అన్ని రకాలుగా న్యాయం జరిగిందని, ప్రస్తుతం కూటమి పాలనలో పరిపాలన భ్రష్టపడిపోయిందని విమర్శించారు. వైయస్ జగన్, చంద్రబాబు పాలనను ప్రజలు బేరీజు వేసుకొని ఎంపీటీసీ అభ్యర్థుల విజయానికి, జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని దేసు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ మహిళావిభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ శశికళ రెడ్డి, మాజీ మండల పరిషత్ అధ్యక్షులు దేరెడ్డి సంజీవరెడ్డి, పార్నపల్లె మాజీ సర్పంచ్ షబ్బీర్ అహ్మద్, చిన్న సుబ్బారెడ్డి, కృష్ణ మల్లారెడ్డి, బండి ఆత్మకూరు వన్ టూ అభ్యర్థులు సీమ మాధవరెడ్డి, షేక్ రుక్సానా, బాబు రెడ్డి, తో పాటు పార్నపల్లె ఏ కోడూరు, కాకనూరు, ఎర్రగుంట్ల గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



సింగల్ విండో చైర్మన్ ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో జోరుగా ప్రచారం



నంది పత్రిక ఆత్మకూరు రెండేళ్ల కూటమి ప్రభుత్వ పరిపాలనలో, అదేవిధంగా స్థానిక శాసనసభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి చేపట్టిన శాశ్వత అభివృద్ధి పనులు, సంక్షేమం ను చూసి ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించండి:::: సింగిల్ విండో చైర్మన్ షహబుద్దిన్.ల జిల్లా పరిషత్ మరియు మండల పరిషత్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు మండల కన్వీనర్ రవీంద్రబాబు, మాజీ కన్వీనర్ శివ ప్రసాద్ రెడ్డి, వి ఆర్ ఎస్ పి చైర్మన్ మల్లికార్జున రెడ్డి గార్లతో కలిసి ఆత్మకూర్ మండలంలోని అన్ని గ్రామాలలో పర్యటించిన సింగిల్ విండో చైర్మన్ షహబుద్దిన్. ఈ సందర్భంగా ఇంటింటి తిరుగుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు , శ్రీశైలం నియోజకవర్గం లో మన శాసనసభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి చేపట్టిన శాశ్వత అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలను వివరిస్తూ కూటమి బలపరిచిన ఎంపీటీసీ మరియు జడ్పిటిసి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులతో పాటు ఆయా గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేనకులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

కూటమి తోనే గ్రామాల సమగ్ర అభివృద్ధి



ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

రైతుల విద్యుత్ సమస్యను పరిష్కరించేందుకు 60 కోట్లతో 320 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం...

గ్రామాలను మరింత అభివృద్ధి చేసేందుకు కూటమి అభ్యర్థులను గెలిపించండి...

ప్రతిపక్ష పార్టీల మోసపూరిత మాటలు నమ్మి మోసపోవద్దు...



మహానంది నవంబర్ 02 (నంది పత్రిక):- రాష్ట్రంలో గ్రామాల సమగ్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కేవలం ఎన్డీఏ కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. మహానంది మండలం తిమ్మాపురం, అబ్బీపురం గ్రామాల్లో నిర్వహించిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రచారంలో మరియు భారీ ర్యాలీలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రెండున్నర ఏళ్ల కూటమి పాలనలో ప్రభుత్వం అనేక ప్రగతి పనులు చేపట్టిందని, సంక్షేమానికి పెద్దపీట వేసిందని గుర్తుచేశారు. మండలంలో కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, అన్ని గ్రామాలలో సీసీ రహదారులు నిర్మించామని తెలిపారు. జమాలయ్యా దర్గా నుంచి తిమ్మాపురం వరకు నూతన రహదారి నిర్మాణానికి, అలాగే బుక్కాపురం నుంచి తిమ్మాపురం రహదారి మధ్యలో దెబ్బతిన్న వంతెన స్థానంలో నూతన కల్వర్టు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని, త్వరలోనే ఈ పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. మహానంది, బండి ఆత్మకూరు మండలాల్లోని రైతులకు ప్రధాన సమస్యగా ఉన్న విద్యుత్ కొరతను తీర్చేందుకు బండి ఆత్మకూరు మండలం సోమయాజుల పల్లె సమీపంలో 10 ఎకరాలలో 60 కోట్లతో 320 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మించేందుకు ఆమోదం లభించిందని ఎమ్మెల్యే ప్రకటించారు. దీనికి సంబంధించి త్వరలోనే భూసేకరణ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామన్నారు.ప్రతిపక్ష పార్టీల మోసపూరిత మాటలను నమ్మి మోసపోవద్దన్నారు.గ్రామాల్లో మరింత అభివృద్ధి జరగాలంటే కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు.తిమ్మాపురం



ఎంపీటీసీ అభ్యర్థి ఉల్లి మధుమణి, అబ్బీపురం ఎంపీటీసీ అభ్యర్థి భాష్యం కృష్ణ గౌడ్, మరియు జడ్పీటీసీ అభ్యర్థి కిలారి లక్ష్మీదేవిలను అత్యధిక పాయింట్లతో విజయతీరాలకు చేర్చాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కంచర్ల శివశంకర్ చౌదరి, మాజీ టీడీపీ అధ్యక్షుడు ఉల్లి మధు, మాజీ ఎంపీపీలు బుడ్డారెడ్డి యశస్విని, నాగభూపాల్ రెడ్డి, దొంత సుబ్రహ్మణ్యం, టీడీపీ నాయకులు బుడ్డారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పోలిశెట్టి సుంకయ్య, కిలారి వెంకటేశ్వర్లు, పోలిశెట్టి పుల్లయ్య, ఉల్లి వెంకటేశ్వర్లు, బీజేపీ నాయకులు కేతా కిరణ్ కుమార్, జనసేన నాయకులు,కూటమి నేతలు మరియు అధిక సంఖ్యలో మహిళలు,ప్రజలు పాల్గొన్నారు.





వైద్య రంగంలో నర్సుల సేవలు వెలకట్టలేనివి



కోవిడ్ సమయంలో ప్రాణాలకు తెగించి రోగులకు సేవలందించారు

నర్సింగ్ సేవల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

మంత్రి టీజీ భరత్

కర్నూలు సిటీ నంది పత్రిక వైద్య రంగంలో నర్సుల సేవలు వెలకట్టలేనివని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూలులో నిర్వహించిన 79వ టీ యన్ ఏ ఐ ఆంధ్రప్రదేశ్ స్టేట్ బైయెన్నియల్ కాన్ఫరెన్స్‌లో మంత్రి పాల్గొని నర్సింగ్ రంగంలో వస్తున్న మార్పులు, నర్సుల సేవల ప్రాధాన్యతపై మాట్లాడారు. కరోనా సమయంలో ప్రజలంతా తమ ప్రాణాలను కాపాడుకోవడానికి ఇళ్లకే పరిమితమైనప్పటికీ, వైద్యులు, నర్సులు మాత్రం ప్రాణాలకు తెగించి రోగులకు సేవలందించారని మంత్రి గుర్తుచేశారు. నర్సులు చూపించే ఓర్పు, సహనం, ఆప్యాయత, సేవాభావం ఎంతో గొప్పవని కొనియాడారు. కొన్ని ఆసుపత్రులకు అక్కడి నర్సులు అందించే నాణ్యమైన సేవలు, రోగుల పట్ల చూపించే ప్రత్యేక శ్రద్ధ కూడా మంచి గుర్తింపును తీసుకొస్తాయని పేర్కొన్నారు.మారుతున్న కాలానికి అనుగుణంగా నర్సులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలని, తమ నైపుణ్యాలను నిరంతరం అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ), డిజిటల్ హెల్త్ వంటి సాంకేతికతలను వైద్య సేవల్లో సమర్థవంతంగా వినియోగించుకోవాలన్నారు. సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినా, రోగుల పట్ల మానవీయ విలువలు, ఆప్యాయత, సేవాభావం అత్యంత ముఖ్యమని తెలిపారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో వైద్య రంగ అభివృద్ధికి, నర్సింగ్ సేవల మెరుగుదలకు ప్రభుత్వం అనేక మార్పులు తీసుకొస్తోందని మంత్రి తెలిపారు. నర్సుల నైపుణ్యాభివృద్ధికి ఇలాంటి సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు.కర్నూలులో జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన వైద్య, నర్సింగ్ రంగ కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందని, ఇలాంటి కార్యక్రమాలకు కర్నూలు వేదిక కావడం నగరానికి గర్వకారణమని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర శాఖ అధ్యక్షురాలు డి. ఉషా పన్నగవేణి, ఆంధ్రప్రదేశ్ నర్సెస్ అండ్ మిడ్‌వైవ్స్ కౌన్సిల్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. సుశీల, రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ నర్సింగ్ డాక్టర్ పి. హిమగిరి, కర్నూలు ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్, ఆర్గనైజింగ్ చైర్‌పర్సన్ డాక్టర్ ఆర్. పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.



హనవాళ్లులో కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా గుడిసె ఆది కృష్ణమ్మ విస్తృత ప్రచారం

ఎంపీటీసీ అభ్యర్థి షాయిన బేగం, జడ్పీటీసీ అభ్యర్థి కురువ శంకరమ్మ, ఎంపీపీ అభ్యర్థి సులోచనమ్మను అఖండ మెజారిటీతో గెలిపించాలి టీడీపీ కర్నూలు జిల్లా గుడిసె ఆది కృష్ణమ్మ



కర్నూల్ సిటీ నంది పత్రిక ఆదోని మండలం హనవాళ్లు గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. హనవాళ్లు ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న షాయిన బేగం, ఆదోని మండలం-2 జడ్పీటీసీ అభ్యర్థి కురువ శంకరమ్మ, ఎంపీపీ అభ్యర్థి సులోచనమ్మలను ప్రజలు తమ అమూల్యమైన ఓటుతో అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతోందని, గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధుల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి అభ్యర్థులు నిరంతరం కృషి చేస్తారని పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులు, పార్టీ నాయకులు, కార్యకర్తల సమష్టి కృషితో కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారనే నమ్మకం ఉందని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, ఉమ్మి సలీం, శ్రీకాంత్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రామస్వామి, హనవాళ్లు మాభాష, కురువ రఘు తదితరులు పాల్గొన్నారు.

బండి ఆత్మకూరు మండలంలో అభివృద్ధి చూసి పట్టం కట్టండి





శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి

బండి ఆత్మకూరు నంది పత్రిక నవంబర్2: కూటమిపాలనలో గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధిని చూసి స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ అభ్యర్థులకు ఓటు వేయాలని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కడమలకాల్వ , ఈర్నపాడు గ్రామాల్లో చెప్పాము...చేసాము కార్యక్రమంలో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్రం దివాలా తీసింది అని, రాష్ట్రాన్ని గాడిలో పెట్టే బాధ్యతను తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు సార్వత్రిక ఎన్నికల ఫలితాల ద్వారా అండగా నిలబడాలని కోరారు. కూటమి ప్రభుత్వం బలపరిచిన జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపించాలని, మండలంలో క్లీన్ స్వీప్ చేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అలాగే జడ్పిటిసి అభ్యర్థిగా కూటమి ప్రభుత్వం బలపరిచిన అభ్యర్థి ప్రముఖ న్యాయవాది, స్టేట్ మార్క్ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని సూచించారు. న్యాయవాదిగా తులసిరెడ్డి గత 20 ఏళ్లుగా మండల ప్రజలకు సుపరిచితుడని, పార్టీలకు అతీతంగా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని గుర్తు చేశారు.బండిఆత్మకూరు మండలం నుండి జెడ్పిటిసిగా గెలిపించుకొని జిల్లా పరిషత్ కు పంపితే, చైర్మన్ అయ్యే అవకాశాలు కూడా పుష్కలంగా ఉన్నాయని ఆశాభవం వ్యక్తం చేశారు. తద్వారా మండలాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాకోవచ్చన్నారు. గ్రామాల్లో నాయకులు ప్రతి ఇంటికి ప్రచార కార్యక్రమాలు నిర్వహించి, తమ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను వివరించాలని స్పష్టం చేశారు.

గత ఎన్నికల్లో వైసిపి కార్యకర్తలు కూడా తమ పార్టీ తీరుతో విసుగచేంది టిడిపి పార్టీ వైపు మొగ్గు చూపాలని, అందువల్లే 151 సీట్లు కూటమి ప్రభుత్వానికి వచ్చాయని గుర్తు చేశారు. మండలంలోని ఎంపిటిసి అభ్యర్థులను గెలిపించడం ద్వారా తమపై బాధ్యత మరింత పెరిగి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షుడు నందిపాటి నరసింహారెడ్డి, కంచర్ల సురేష్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జిలు చిన్న లింగారెడ్డి ,బొల్లవర్ మహేశ్వర రెడ్డి, కూసు శ్రీనివాసులు,షేక్ బాబు, రామచంద్రుడు, జాకీర్ ఖాన్,సద్దాం హుస్సేన్, వడ్డు మధుసూదన్ రెడ్డి,టిడిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ కి ఓటు వేస్తే అభివృద్ధికి ఆటంకాలు ఎంపీ బస్తిపాటి నాగరాజు



కర్నూల్ సిటీ నంది పత్రిక స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ పార్టీకి ఓటు వేస్తే అభివృద్ధికి ఆటంకాలు ఏర్పడతాయని ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు..కోడుమూరు మండలంలోని కొత్తూరు, ప్యాలకుర్తి, వర్కూరు, కల్లపరి గ్రామాల్లో కోడుమూరు ఎం.ఎల్.ఏ బొగ్గుల దస్తగిరి తో కలిసి ఆయన ఎంపీటీసీ, జెడ్పిటీసీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిషత్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఎంపీ నాగరాజు ఓటర్లను అభ్యర్థించారు... అనంతరం ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో రాష్ట్రం ఎలాంటి అభివృద్ధి నోచుకోలేదని, కూటమి ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టో లో ఇచ్చిన హామీలు నెరవేర్చడంతో పాటు, అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పరుస్తుందాన్నారు.. ఇక స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ పార్టీ ని గెలిపిస్తే, ఆ పార్టీ నుంచి గెలిచినా ఎంపీటీసీలు, జెడ్పిటీసీలు తమ ప్రభుత్వం అధికారంలో లేదని గ్రామాలను పట్టించుకోరని, కావున అధికారం ఉన్న కూటమి ని గెలిపిస్తే పల్లెలు అభివృద్ధి చెందుతాయని ఎంపీ తెలిపారు...ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, జెడ్పిటీసీ అభ్యర్థి శారదమ్మ, ఎంపీటీసీ అభ్యర్థులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదోని మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్‌కు పటిష్ట బందోబస్తు.

ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్

ఓట్ల లెక్కింపు ప్రశాంతంగా జరిగేందుకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు.

ఆదోని లో సుమారు 350 మంది పోలీసులతో భారీ బందోబస్తు.

స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాళ్లలో సీసీ కెమెరాలతో నిరంతర నిఘా.

కౌంటింగ్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు, ఇతర నిషేధిత వస్తువులకు అనుమతి లేదు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులకు అనుమతి లేదు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవు.

కర్నూల్ సిటీ నందిపత్రిక ఆదోని మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు అన్ని భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించి, భద్రతా ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు.

కౌంటింగ్ సిబ్బంది, అభ్యర్థుల ఏజెంట్లకు ప్రత్యేక ప్రవేశ మార్గాలు ఏర్పాటు చేసి, క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించిన అనంతరమే లోపలికి అనుమతిస్తారు. కౌంటింగ్ హాళ్లలోకి మొబైల్ ఫోన్లు, పెన్నులు, పేపర్లు, ఇతర నిషేధిత వస్తువులను తీసుకెళ్లడం నిషేధం.స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాళ్లలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున ఫలితాల అనంతరం విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించరాదని, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసేందుకు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ఏజెంట్లు, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ తనిఖీల్లో ఆదోని ఏఎస్పీ జయశర్మ, ఆర్డీఓ అరుణాదేవి, మున్సిపల్ కమిషనర్ నయీం అహ్మద్, సీఐలు పాల్గొన్నారు.



కర్నూల్ ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో బ్రిక్స్ సస్టైనబుల్ లైఫ్ స్టైల్ వీక్ కార్యక్రమం



కర్నూల్ సిటీ నందిపత్రిక కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డా కె వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న బ్రిక్స్ సస్టైనబుల్ లైఫ్‌స్టైల్ వీక్ (బ్రిక్స్ సూస్తాయినబుల్ లిఫెస్టైల్ వీక్) కార్యక్రమాల్లో భాగంగా 02-11-2026 న విద్యుత్ పొదుపు (సేవ్ ఎనర్జీ) దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలోని కార్యాలయ సిబ్బంది మరియు ఇతర అధికారులు విద్యుత్ వినియోగాన్ని తగ్గించడం, విద్యుత్‌ను వృథా చేయకుండా విద్యుత్ వినియోగం తగ్గించారు. కార్యక్రమంలో భాగంగా మధ్యాహ్నం 2 గంటల నుంచి 3 గంటల వరకు 'స్విచ్ ఆఫ్ అవర్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమయంలో అవసరం లేని లైట్లు, ఫ్యాన్లు, కార్యాలయ విద్యుత్ పరికరాలు మరియు ఎలక్ట్రానిక్ ఉపకరణాలను ఆఫ్ చేయాలని సూచించారు. అలాగే సాధ్యమైనంత వరకు సహజ కాంతిని వినియోగించుకోవాలని, అవసరం ఉన్నప్పుడు మాత్రమే విద్యుత్ పరికరాలను ఉపయోగించాలని అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ పి.శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యుత్ పొదుపు ప్రతి ఒక్కరి బాధ్యత అని, విద్యుత్‌ను ఆదా చేయడం ద్వారా సహజ వనరులను సంరక్షించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడవచ్చని తెలిపారు.ప్రతి ఒక్కరూ తమ రోజువారీ జీవితంలో విద్యుత్ పొదుపు అలవాట్లను పాటిస్తూ పర్యావరణ హితమైన జీవనశైలిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని కార్యాలయ సూపరింటెండెంట్ ఎం. అబ్దుల్ లతీఫ్ బేగ్ పర్యవేక్షణలో నిర్వహించారు.

ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి : ఆర్వో ఎస్.అబ్దుల్ రహిమాన్

మహానంది, నవంబర్ 02 (నంది పత్రిక):- ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థులు, పొలిటికల్ ఏజెంట్లు ఎన్నికల సంఘం నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని రిటర్నింగ్ అధికారి (ఆర్వో) ఎస్. అబ్దుల్ రహిమాన్ పేర్కొన్నారు .మహానంది మండలం బుక్కాపురం గ్రామంలోని వెలుగు కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను ప్రశాంతమైన వాతావరణంలో, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని పార్టీలు సహకరించాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా ఆర్వో మాట్లాడుతూ,మహానంది మండల పరిధిలో మొత్తం 11 ఎంపీటీసీ స్థానాలకు, ఒక జెడ్పీటీసీ స్థానానికి ఎన్నికలు జరుగుతున్నట్లు వెల్లడించారు. ఓటర్ల సౌకర్యార్థం మండల వ్యాప్తంగా 38 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, వీటికి సంబంధించిన అన్ని రకాల మౌలిక వసతులు, ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేసినట్లు వివరించారు. పోలింగ్ రోజున కేంద్రాల్లో కూర్చునే పొలిటికల్ ఏజెంట్లు నిబంధనల పరిధిలోనే వ్యవహరించాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు (ఏఆర్వోలు) తహశీల్దార్ రమాదేవి, ఎంపీడీవో మహబూబ్ దౌలా, ఎంఈఓ రామ సుబ్బయ్య మరియు పలు పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థుల గెలుపు రాష్ట్ర అభివృద్ధికి కీలకం...ఎంపీ బస్తిపాటి నాగరాజు



కర్నూల్ సిటీ నంది పత్రిక స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపు రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కీలకమని ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. కర్నూలు రూరల్ మండలంలో గల పంచలింగాల గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఆయన ఎంపీటీసీ, జెడ్పిటీసీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు...ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు రెండు ఓట్లు సైకిల్ గుర్తు పై వేసి తెలుగుదేశం పార్టీ జెడ్పిటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులను భారీ మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటికే డబల్ ఇంజన్ సర్కార్ నడుస్తుందని, స్థానిక సంస్థల్లో కూటమి అభ్యర్థుల విజయం ద్వారా ట్రిపుల్ ఇంజన్ సర్కార్ కు బాటలు వేయాలని పిలుపునిచ్చారు..ఐదేళ్ళ వైసీపీ పాలనలో గ్రామాల్లో ఎటువంటి అభివృద్ధి జరగలేదని, గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కూటమి అభ్యర్థుల విజయం తప్పనిసరని ఆయన తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ-2 అభ్యర్థి పిక్కిలి సుకన్య, గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆదోని మండలం-1లో కూటమి విజయభేరి మోగించాలి..

అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా గుడిసె ఆది కృష్ణమ్మ విస్తృత ప్రచారం
జనసేన జడ్పీటీసీ అభ్యర్థి తాహిర్ వలి, కపటినాగలాపురం ఎంపీటీసీ అభ్యర్థి కె .పెద్ద లక్ష్మిని భారీ మెజారిటీతో గెలిపించాలి గుడిసె ఆది కృష్ణమ్మ



కర్నూల్ సిటీ నంది పత్రిక ఆదోని మండలం-1 పరిధిలో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రజలను, స్థానిక నాయకులు, కార్యకర్తలను కలుసుకుంటూ కూటమి అభ్యర్థులకు మద్దతు తెలిపి, వారిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా గుడిసె ఆది కృష్ణమ్మ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతోందని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన, రహదారుల అభివృద్ధి, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు.గ్రామాల అభివృద్ధి నిరంతరాయంగా కొనసాగాలంటే ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించే నాయకులను ఎన్నుకోవాలని సూచించారు. ఆదోని మండలం-1 జడ్పీటీసీ స్థానానికి జనసేన పార్టీ తరఫున పోటీ చేస్తున్న తాహిర్ వలి ని, కపటినాగలాపురం ఎంపీటీసీ అభ్యర్థి కె . పెద్ద లక్ష్మి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.కూటమి పార్టీల మధ్య ఉన్న ఐక్యత, సమన్వయమే మన బలమని, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఒకే కుటుంబంలా కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు.ప్రజల ఆశీస్సులు, కార్యకర్తల సమష్టి కృషితో కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారనే నమ్మకం తనకు ఉందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేసి ఆదోని మండలం-1లో కూటమి జెండా ఎగురవేయాలని గుడిసె ఆది కృష్ణమ్మ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు రంగస్వామి నాయుడు, మాధవ, దిబ్బనకల్ లక్ష్మన్న, బసవరాజు, దేవమని, ఎన్. శివకుమార్, జీవన్న, బాలస్వామి, సవరప్ప, రాజు, ఈరన్న, సౌరప్ప, మహదేవ, జగదీష్, శివ, తుకారం, గణేష్ తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గోనెగండ్లలో కాంగ్రెస్ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా విస్తృత ప్రచారం డీసీసీ అధ్యక్షుడు అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ



కర్నూల్ సిటీ నంది పత్రిక కర్నూలు జిల్లా గోనెగండ్ల మండలంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా సోమవారం నాయకులు, కార్యకర్తలతో కలిసి వివిధ గ్రామాలు, ప్రాంతాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించినట్లు కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ తెలిపారు. మండల సమగ్ర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, వీధి దీపాలు, వైద్య సేవలు, సాగునీటి సౌకర్యాల కల్పనే కాంగ్రెస్ పార్టీ ప్రధాన అజెండా అని పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలందరూ ఐక్యంగా పనిచేస్తూ జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీపై విశ్వాసం ఉంచి హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని క్రాంతి నాయుడు బోయ విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ జెడ్పిటిసి అభ్యర్థి ముల్లా ఒసామా మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముల్లా ఖాసిం వలి, చిన్న స్వామి, కాంగ్రెస్ నాయకురాలు భాగ్యలక్ష్మి ఎంపిటిసి అభ్యర్థులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్‌కు పటిష్ట భద్రత

కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్
750 మంది పోలీసులతో కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు.
కౌంటింగ్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలతో నిరంతర నిఘా.
144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్ అమలు
నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు.
ఫలితాల అనంతరం విజయోత్సవ ర్యాలీలు, సభలు, బాణసంచా కాల్చడం, డప్పులు వాయించడంపై నిషేధం.



కర్నూల్ సిటీ నంది పత్రిక కర్నూలు జిల్లాలోని కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్, ఆదోని, ఎమ్మిగనూరు మున్సిపాలిటీలు, గూడూరు నగర పంచాయతీలలో నేడు జరగనున్న మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంతంగా, నిష్పక్షపాత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు, గూడూరులోని కౌంటింగ్ కేంద్రాలను స్వయంగా సందర్శించి భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ టేబుళ్లు, బారికేడింగ్, ఏజెంట్ల ప్రవేశ మార్గాలు, పార్కింగ్ స్థలాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు కీలక సూచనలు జారీ చేశారు.జిల్లా వ్యాప్తంగా కౌంటింగ్ ప్రక్రియ కోసం 750 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.ఇందులో అడిషనల్ ఎస్పీ లతోపాటు నలుగురు డీఎస్పీలు, 35 మంది సీఐలు, 56 మంది ఎస్ఐలు , 200 మంది ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, ఏఆర్ సిబ్బంది, స్పెషల్ పార్టీలు, 4 ప్లటూన్ ల ఏపీఎస్పీ బలగాలను ఎన్నికల కౌంటింగ్ విధుల్లో నియమించామన్నారు.కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టామని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షణ చేపడతామని తెలిపారు.గుర్తింపు కార్డులు కలిగిన వారిని మాత్రమే కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతిస్తామన్నారు.కౌంటింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటాయని, ఎవరైనా గుంపులుగా తిరిగినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

ఫలితాల అనంతరం విజయోత్సవ ర్యాలీలు, సభలు నిర్వహించడం, పెద్ద శబ్దాలతో డప్పులు వాయించడం, బాణసంచా కాల్చడం పూర్తిగా నిషేధమన్నారు. ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా గౌరవించి, కౌంటింగ్ ప్రక్రియ శాంతియుతంగా ముగిసేందుకు ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, కౌంటింగ్ ఏజెంట్లు, మీడియా మిత్రులు పోలీసు యంత్రాంగానికి పూర్తి జిల్లా సహకారం అందించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు.

పంట పొలాలకు విద్యుత్ తీగలు అమర్చడం వన్య ప్రాణులకు హాని



ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 2, నంది పత్రిక పంట పొలాలకు విద్యుత్ తీగలు అమర్చి వన్య ప్రాణులకు హాని తలపెట్టవద్దని రుద్రవరం అటవీ శాఖ రేంజ్ అధికారి మూర్తుజావలి, సబ్ డి ఎఫ్ ఒ శ్రీనివాస రెడ్డి రైతులకు తెలిపారు. సోమవారం మిట్టపల్లె గ్రామంలో బ్రిక్స్-లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్మెంట్ కార్యక్రమాన్ని అటవీశాఖ, విద్యుత్ శాఖలు సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన జీవన విధానంలో ప్రతి ఒక్కరు యోగాను ఒక భాగంగా అలవర్చు కోవాలన్నారు. అలాగే నీటిని వృధా చేయరాదని, విద్యుత్తును పొదుపుగా వాడాలని, ప్లాస్టిక్ వ్యర్థాలను నివారించాలన్నారు. ప్లాస్టిక్ ను తగ్గించి తిరిగి ఉపయోగించ గలిగే క్లాత్ బ్యాగ్స్, జ్యూట్ బాగ్స్ లను ఉపయో గించాలన్నారు. వ్యర్థాలను తగ్గించి, చిన్న చిన్న మార్పులను అలవాటు చేసుకోవడం ద్వారా వ్యక్తిగత జీవనాన్ని ఎంతో ఉన్నతంగా తీర్చిదిద్దు కోగలమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి అన్వర్ హుస్సేన్, సెక్షన్ అధికారులు రామకృష్ణ, జేమ్స్ పాల్, మాబు ఖాన్, శ్రీనివాసులు, బీట్ అధికారులు నగేష్, నాగ హుస్సేనయ్య, సురేంద్ర గౌడ్, ప్రొడక్షన్ వాచర్లు, విద్యుత్ అధికారులు సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

సల్కాపురం ఎంపీటీసీ గా డాక్టర్ వై హరిణిని అత్యంత మెజారిటీతో గెలిపించండి



కర్నూలు సిటీ మంది పత్రిక రాజకీయాల్లోకి విద్యావంతులు మేధావులు రావాలని యువ నాయకులు ఇచ్చిన పిలుపుమేరకు సల్కాపురం ఎంపీటీసీ అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ నుంచి విద్యావేత్త డాక్టర్ ఎద్దుల హరిణి పోటీ చేస్తున్నారు.. ఎంపీటీసీగా డాక్టర్ వై హరిణిని గెలిపించాలని కోరుతూ సల్కాపురం మార్కాపురం పెద్ద కొట్టాల గ్రామాలలో కూటమి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థి డాక్టర్ వై హరిణి మాట్లాడుతూ ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేయుటకు అవకాశం కల్పించిన ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డికి నందికొట్కూరు ఇన్చార్జి గౌరు వెంకటరెడ్డికి యువ నాయకులు గౌరు జనార్దన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. తన తండ్రి ఎద్దుల దేవేంద్ర రెడ్డి గత కొన్ని సంవత్సరాలుగా రాజకీయాలలో ఉంటూ ప్రజాసేవ చేస్తున్నారు వారి అడుగుజాడల్లోనే రాజకీయాల్లో ప్రవేశించి ప్రజా సేవ చేయాలని లక్ష్యంతో. ఎంపీటీసీగా పోటీ చేయుచున్నాను సల్కాపురం పెద్ద కొట్టాల మార్కాపురం గ్రామాల ఓటర్ మహాశయులు తనకు కేటాయించిన సైకిల్ గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. నాయకులు ఎద్దుల దేవేంద్రారెడ్డి కురువ శేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం చేస్తూ ప్రజలు మేచ్చిన పాలన అందిస్తుందని తెలిపారు. కర్నూల్ జిల్లాలో కూడా కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని జడ్పిటిసి అభ్యర్థి వాకిటి మాధవి సైకిల్ గుర్తుపై ఒక ఓటు, ఎంపీటీసీ అభ్యర్థి డాక్టర్ ఎద్దుల హరిణి సైకిల్ గుర్తుపై మరొక ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

కూటమిఅభ్యర్థుల గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం

80 బన్నూరు,జూపాడు బంగ్లా, మండ్లేము, గ్రామాలలో కూటమి నాయకుల భారీ ర్యాలీ
జన సంద్ర ముగామారిన జూపాడు బంగ్లా కేంద్రం
ప్రచారంలో పాల్గొన్న టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి





జూపాడుబంగ్లా: నవంబర్: 2 (నంది పత్రిక) టిడిపి తరఫున పోటీ చేస్తున్న జడ్పిటిసి అభ్యర్థి మాధవరం శాంత కుమారి, ఎంపీటీసీలు ఎన్నికల బారిలో ఉన్న కూటమి బలపరిచి 11 మంది ఎంపీటీసీ అభ్యర్థుల కు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి కోరారు. ఈ సందర్భంగా టిడిపి నంద్యాల పార్లమెంటు ఇంచార్జ్ మండ్ర శివానందరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థుల విజయాన్ని ఆకాంక్షిస్తూ సోమవారంమండలంలోని 80 బన్నూరు, జూపాడు బంగ్లా, మండ్లేము గ్రామాల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు జూపాడుబంగ్లా అభివృద్ధి పథకంలో నడిపించే సువర్ణ అవకాశాన్ని ఓటర్లు మహాశయులకు విజ్ఞప్తి చేశారు. కార్యకర్తలు అభిమానులను ఉత్సాహపరిచారు. ర్యాలీలో పెద్ద ఎత్తున మహిళలు, యువకులు అభిమానులు పాల్గొనడంతో మండలంలోని జన సంద్ర ముగా మారి జెండాలతో పసుమయమైంది. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేశాము, జూపాడు బంగ్లా జెడ్పీటీసీ, ఎంపీటీసీలకు మీ ఓటు అనే ఆయుధంతో కూటమి అభ్యర్థులను గెలిపించడం ద్వారా సుసాధ్యము చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, జంగాల పెద్దన్న, టిడిపి నాయకుడు దేవ సహాయం, శ్రీనివాస్ గౌడ్, మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

బండం సరోజన రెడ్డి దశదిన కర్మ



కాటారం మండలం గంగారం గ్రామానికి చెందిన బండశీ సరోజన మరణం తీరని లోటు అని వడ్డేపల్లి ఉమ్మడి వరంగల్ రెడ్డి సంఘం డైరెక్టర్ ఆవుల విజయ్ కుమార్ రెడ్డి అన్నారు అనారోగ్యం తో భాధపడుతూ 11 రోజుల క్రితం మరణించిన సరోజన రెడ్డి దశదిన కర్మ గంగారం లో జరుగగా బంధు మిత్రులు పెద్ద ఎత్తున వచ్చి వారి చిత్ర పటం వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మా అత్తగా ఆమె ప్రతి ఒక్కరి కష్ట సుఖాల్లో పాలు పంచు కున్నారని అనురాగానికి ఆప్యాయతకు నిదర్శనమే సరోజన రెడ్డి అన్నారు కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతం అయ్యారు.గ్రామం లో అందరి ఆదరాభిమానాలు చూరగొని కలుపు గోలుగా వుండే సరోజన మరణం బాధాకరం అని దామెర కుంట ఉన్నత పాఠశాల హెచ్ ఎం సుధాకర్ అన్నారు.భర్త బావు రెడ్డి కూతురు వినిత రెడ్డి కుమారుడు కోడలు సురేందర్ రెడ్డి సౌజన్య రెడ్డి సంఘం నేతలు ములకల్ల తిరుపతి రెడ్డి కామిడి సతీష్ రెడ్డి పంచిక భగవాన్ రెడ్డి భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు అనంతరం అందరు సహ పంక్తి భోజనం చేసారు కుటుంబ సభ్యులు వచ్చిన బంధు మిత్రులకు రిటర్న్ గిఫ్ట్స్ సరోజన రెడ్డి పేరు మీద అంద చేశారు

క్రాకర్స్ దుకాణ దారులు నిబంధనలు పాటిస్తూ బాణాసంచా విక్రయించాలి.

పట్టణ సీఐ రాము



ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 2 నంది పత్రిక ఆళ్లగడ్డ పట్టణంలో దీపావళి బాణాసంచా దుకాణాలను ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్వహించుకోవాలని పట్టణ సీఐ రాము విజ్ఞప్తి చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం క్రాకర్స్ వ్యాపారస్తులతో తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రాము మాట్లాడుతూ ఆళ్లగడ్డలో ఈ ఏడాది ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ దృష్ట్యా వైపిపీఎం ప్రభుత్వ కళాశాలలో బాణాసంచ దుకాణాలను ఏర్పాటు చేసేందుకు అనుమతి లేదన్నారు. అర్డీఓ ద్వారా వ్యాపారస్తులు తప్పనిసరిగా లైసెన్స్ పొందాలని సూచించారు. ఫైర్ ఆఫీసర్ భీముడు నాయక్ మాట్లాడుతూ ప్రతి దుకాణానికి దుకాణానికి నడుమ మూడు మీటర్లు మధ్య దూరం తప్పనిసరిగా పాటించాలన్నారు. ఇసుక, నీరు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. స్థానిక పాలసాగరం స్కూల్ గ్రౌండ్, బిబిఆర్ స్కూల్ గ్రౌండ్ అనువైన ప్రదేశాలుగా గుర్తించడం జరిగిందని తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి తెలిపారు. వ్యాపారస్తులు సహకరించి దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎస్సై రామకృష్ణారెడ్డి, అగ్నిమాపక శాఖ అధికారి భీముడు నాయక్, ఆర్ ఐ ఓబులేసు సిబ్బంది పాల్గొన్నారు.

నిర్ణీత ధరలకే బియ్యం విక్రయించాలి.. ధరల పట్టిక తప్పనిసరిగా ప్రదర్శించాలి.

జిల్లాలో వ్యాపారులు నిర్ణీత ధరలకే బియ్యం విక్రయించాలని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి షా ఫైజల్ హుస్సేని ఒక ప్రకటనలో తెలిపారు. రైస్‌మిల్లర్లు, హోల్‌సేల్, రిటైల్ వ్యాపారులు బియ్యం ధరల పట్టికను వినియోగదారులకు స్పష్టంగా కనిపించేలా తప్పనిసరిగా ప్రదర్శించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 26 కిలోల బస్తా విక్రయించే బియ్యానికి కిలోకు గరిష్ఠ రిటైల్ ధరలు బీపీటీ/కేఎన్ఎం రకానికి రూ.66, ఆర్ఎన్ఆర్/తెలంగాణ సోనాకు రూ.74, హెచ్ఎంటీ/జేఎన్ఆర్ రకానికి రూ.79గా పేర్కొన్నారు. ఆయా రకాల బియ్యాన్ని నిర్ణయించిన ధరలకు మించి విక్రయించరాదని స్పష్టం చేశారు.వినియోగదారుల నుంచి అధికంగా వసూలు చేయడం, తూకంలో తేడాలు చూపడం, నాణ్యతకు విరుద్ధంగా బియ్యం విక్రయించడం వంటి ఉల్లంఘనలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి కొనుగోలుకు వినియోగదారులకు తప్పనిసరిగా బిల్లు అందించాలని వ్యాపారులకు సూచించారు.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications #2-189, journalist colony, lakshmi narasimha swamy temple back side, Pulivendula Town, Y.S.R Kadapa District, Andhra Pradesh -PinCode:-516390, GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No:-APTEL/26/A6827 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

అర్నబ్ తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పునరుద్ధరణ, సహాయక చర్యలను వేగవంతం చేయాలి....



అత్యవసర మౌలిక సదుపాయాల పునరుద్ధరణకు తక్షణ చర్యలు చేపట్టాలి.... పంట నష్టాల అంచనాలు, బాధితులకు అవసరమైన సహాయం అందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలి.... పశ్చిమగోదావరి జిల్లా తుఫాను సహాయక చర్యల ప్రత్యేక అధికారి ఎం.ఎం. నాయక్

భీమవరం బ్యూరో చీఫ్ నవంబర్ 2 నంది పత్రిక సోమవారం కలెక్టరేట్‌లోని వశిష్ట సమావేశ మందిరంలో పశ్చిమగోదావరి జిల్లా తుఫాను సహాయక చర్యల ప్రత్యేక అధికారి ఎం.ఎం. నాయక్, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్నబ్ తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో చేపట్టిన సహాయక, పునరుద్ధరణ చర్యలు, ప్రజలకు అందిస్తున్న అత్యవసర సేవలు, పంట నష్టాల అంచనాలపై సమీక్షించారు. అర్నబ్ తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న ప్రాంతాల్లో త్రాగునీరు, విద్యుత్, పారిశుధ్యం తదితర అత్యవసర మౌలిక సదుపాయాలను తక్షణమే పునరుద్ధరించాలని, మరమ్మతు పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. తాత్కాలిక పునరుద్ధరణ పనులకు అవసరమైన నిధులు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. ప్రభావిత ప్రాంతాల్లో నవంబర్, డిసెంబర్ నెలలకు సంబంధించిన ప్రజా పంపిణీ వ్యవస్థ బియ్యాన్ని ఈ నెలలోనే పంపిణీ చేయాలని, వ్యవసాయ, ఉద్యానవన పంటలకు జరిగిన నష్టాన్ని ఈ నెల 6వ తేదీలోగా పూర్తిస్థాయిలో అంచనా వేసి సమగ్ర నివేదిక అందించాలని సూచించారు.వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రభావిత గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి, అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితులు పూర్తిస్థాయిలో సాధారణ స్థితికి వచ్చే వరకు అధికారులు అందుబాటులో ఉండి, శాఖల మధ్య సమన్వయంతో సహాయక, పునరుద్ధరణ చర్యలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ, డిఆర్ఓ పి. గ్లోరియా, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



వైఎస్ఆర్సిపి విజయంతోనే అభివృద్ధి సాధ్యం.. డాక్టర్ ధారా సుధీర్



జూపాడుబంగ్లా నవంబర్ 2(నంది పత్రిక) వైఎస్ఆర్సిపి విజయంతోనే జూపాడుబంగ్లా మండలం అభివృద్ధి సాధ్యమవుతుందని నందికొట్కూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త డాక్టర్ దారా సుధీర్ అన్నారు. మండలలో తంగడంచ, భాస్కరపురం గ్రామంలో సోమవారం జెడ్పిటిసి అభ్యర్థి వై నేహా, ఎంపీటీసీ తిరుపాటి మాధవి అభ్యర్థులతో కలసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ దారా సుధీర్ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందాయని, మండలంలో ప్రజా సమస్యల పరిష్కారానికి, గ్రామాలలో మౌలిక వసతులు కల్పనకు నిరంతరం అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. జెడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేస్తున్న వై నేహా,ఎంపీటీసీ ఇరుపాటి మాధవి అభ్యర్థి కు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జూపాడుబంగ్లా మండలం మరింత అభివృద్ధి చేయడం కొరకు సహరించాలని గ్రామస్తులను కోరారు. గ్రామాల్లోకి ప్రచార రథం చేరుకోగానే మహిళలు పార్టీ కార్యకర్తలు వారికి ఘన స్వాగతం పలికారు. భవిష్యత్తులో ప్రజలకు సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలన్నా మరోసారి జగనన్న పాలన రావాలన్నారు. వైఎస్ఆర్సిపి తోనే బడుగు బలహీన మైనార్టీ అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రజలు ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ తోకల కృష్ణారెడ్డి, కాటంరామిరెడ్డి, కేశవరెడ్డి నాగార్జున రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, తిరుమలేశ్వర్ రెడ్డి, కె పుల్లయ్య,, కే కృష్ణుడు, వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి చెకుముకి సైన్సు సంబరాలలో ఆకట్టుకున్న ఇస్రో వారి" స్పేస్ ఆన్ వీల్స్ "





భీమవరం, బ్యూరో చీఫ్ నవంబర్ 2 నంది పత్రిక భీమవరంలోని అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక కేంద్రంలో జరుగుచున్న రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబరాల్లో భాగంగా రెండవ రోజు కార్యక్రమంలో క్షేత్ర పర్యటనలో భాగంగా ఉండి కృషి విజ్ఞాన కేంద్రానికి విద్యార్థులను తీసుకువెళ్లారు. కృషి విజ్ఞాన కేంద్రం ఇంచార్జ్ డాక్టర్ ఏ శ్రీనివాసరావు వ్యవసాయ శాస్త్రవేత్త వినయ లక్ష్మి విద్యార్థులకు మృత్తికల స్వభావం,పంటల దిగుబడికి జలవనరుల సేకరణలో మెలకువలు, పంటలకు వచ్చే చీడల నివారణ , హార్టికల్చర్ కు సంబంధించి అనేక విషయాలను తెలియజేశారు "స్పేస్ పోర్ట్ ఆఫ్ ఇండియా "గా పిలువబడుతున్న సతీష్ ధావన్ స్పేస్ సెంటర్, శ్రీహరికోట నుండి వచ్చిన ఇస్రో వారి" స్పేస్ ఆన్ వీల్స్ " పలువురు విద్యార్థులను ఆకట్టుకుంది. ఇస్రో శ్రీహరికోట నుండి వచ్చిన రిసోర్స్ పర్సన్ కె.మూర్తి నాయక్ విద్యార్థులకు అంతరిక్షం పట్ల అనేక విషయాలను అవగాహన కల్పించారు. రిసోర్స్ పర్సన్ విద్యార్థులకు శ్రీహరికోట నుండి వచ్చిన ప్రత్యేక బస్సులో అంతరిక్షం పట్ల అవగాహన, భారతదేశంలో ప్రధానంగా పంపించిన ఉపగ్రహాలు (ఎస్ ఎల్ వి -3) నుండి నేటి చంద్రయాన్ -3 (జి ఎస్ ఎల్ వి ఎం కె -3) వరకు గల నమూనాల ప్రదర్శన, శ్రీహరికోటలో గల రెండు లాంచ్ ప్యాడ్ ల గురించి సమాచారం, ఉపగ్రహాలు వలన కలిగే ప్రయోజనాలు అయిన సమాచారం నావిగేషన్ గ్లోబల్ పొజిషనింగ్ సిస్టం, వివిధ పరిశోధనలు, షార్ లో జరిగే అభివృద్ధి పనులు తెలియజేసే వీడియో ప్రదర్శన, గగన్ యాన్ ద్వారా మొదటిసారిగా భారతదేశం నుండి ముగ్గురు వ్యోమగాములను డిసెంబర్ 2027 లోపు పంపించడానికి సన్నాహాలు జరుగుచున్నవని తెలియజేశారు. అంతరిక్షయానం గురించి విద్యార్థులు ఎన్నో విషయాలను ఆసక్తిగా గమనించారు. విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో ఈరోజు ప్రయోగాల పోటీ మరియు క్విజ్ పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సురేష్, డాక్టర్ ఎం గేయానంద్, ప్రొఫెసర్ ఎ.రామచంద్రయ్య, ప్రొఫెసర్ కె.లక్ష్మారెడ్డి చెకు ముకి రాష్ట్ర కన్వీనర్ కె ఎమ్ ఎమ్ ఆర్ ప్రసాద్, జెవివి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జామాను రామలక్ష్మణరావు,మల్లుల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు చింతపల్లి ప్రసాదరావు, చెకుముకి జిల్లా కన్వీనర్ రేపాక వెంకన్న బాబు, జిల్లా కోశాధికారి టి.వెంకటేశ్వరరావు, ప్రతి వీరాస్వామి, వై అజయ్ కుమార్, పి శ్రీనివాసరాజు, పి. సీతారామరాజు, జెవివి నాయకులు పి. రాజేష్,అలుగు జాన్సన్, ఎం సోమేశ్వర రావు తదితరులు పాల్గొన్నారుద

ప్రగడవరంలో టీడీపీ ఎన్నికల ప్రచార హోరు

అభివృద్ధి పనులే అజెండాగా ప్రజల్లోకి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్

గ్రామగ్రామాన కూటమి అభ్యర్థుల ప్రచారం.. ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం



విజయవాడ బ్యూరో చీఫ్ నవంబర్ 2 నంది పత్రిక చింతలపూడి మండలం ప్రగడవరం గ్రామంలో టీడీపీ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా సాగుతోంది. చింతలపూడి నియోజకవర్గ ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ప్రచార కార్యక్రమంలో పాల్గొనడంతో పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహం కనిపించింది. గతంలో కంటే భిన్నంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఎన్నికల ప్రచారాన్ని జోరుగా కొనసాగిస్తున్నాయి. గ్రామంలో అడుగడుగునా ప్రజలను కలుస్తూ, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ అభ్యర్థులు ఓట్లు అభ్యర్థిస్తున్నారు.

అభివృద్ధి పనులే ప్రధాన ప్రచారాస్త్రం! కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రగడవరం పరిసర గ్రామాల్లో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించినట్లు టీడీపీ నాయకులు ప్రచారంలో వివరించారు. ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్, ఎంపీ సహకారంతో గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.ముక్కంపాడు గ్రామంలో రూ.40 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం, మాలపల్లి గ్రామంలో రూ.40 లక్షలతో వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఫోనుకుమాడు గ్రామంలో సీసీ రోడ్లు, శ్మశానవాటికల అభివృద్ధితో పాటు సబ్‌స్టేషన్ ఏర్పాటుకు నిధులు మంజూరైనట్లు వివరించారు.అలాగే ప్రగడవరం హరిజనపేట అభివృద్ధికి నిధులు కేటాయించడం, అంకంతల్లి గుట్టపై విద్యుత్ స్తంభాల ఏర్పాటు, గొల్లగూడెంలో ఎంపీ, ఎమ్మెల్యే నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం వంటి అంశాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు.

ఓటర్ల మద్దతుపై అభ్యర్థుల ఆశలు! గ్రామాల అభివృద్ధికి తాము చేసిన కృషిని గుర్తించి ఎన్నికల్లో తమకు మద్దతు ఇవ్వాలని ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులు ఓటర్లను కోరుతున్నారు. ప్రజల సమస్యల పరిష్కారం, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యమిస్తామని వివరిస్తున్నారు. ఎన్నికల ప్రచారంతో గ్రామాల్లో రాజకీయ వాతావరణం వేడెక్కింది. టీడీపీ శ్రేణులు ఇంటింటి ప్రచారంపై దృష్టి సారిస్తూ ఓటర్లను కలుస్తున్నాయి. ఈ ప్రచార కార్యక్రమంలో టీడీపీ నాయకులు తాళ్లూరి చంద్రశేఖర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, రాజా రెడ్డి, కేటీఆర్, మానేపల్లి రాజారావు, మహాలక్ష్ముడు, నల్లగొపు కృష్ణమూర్తి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





ఆకివీడు నగర పంచాయతీ, నరసాపురం మున్సిపాలిటీల్లో ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు పూర్తి....

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం బ్యూరో చీఫ్ నవంబర్ 2 నంది పత్రిక పశ్చిమగోదావరి జిల్లాలో ఆకివీడు నగర పంచాయతీ, నరసాపురం మున్సిపాలిటీలకు నవంబర్ 1వ తేదీన నిర్వహించిన పోలింగ్‌కు సంబంధించి నవంబర్ 3వ తేదీన చేపట్టనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని ఛాంబర్ నుండి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రెండు మున్సిపాలిటీల్లో ఓట్ల లెక్కింపు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన కౌంటింగ్ సిబ్బంది నియామకం, పోలీసు బందోబస్తు, మీడియా ప్రతినిధులకు అవసరమైన ఏర్పాట్లు సహా అన్ని ముందస్తు చర్యలు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మొదట పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపుతో ప్రక్రియ ప్రారంభమవుతుందని, అనంతరం బ్యాలెట్ బాక్సుల్లోని ఓట్లను వెలికితీసి మొదటి దశలో ఛైర్మన్ పదవికి సంబంధించిన ఓట్లను వేరు చేస్తారని వివరించారు. రెండో దశలో వార్డులకు సంబంధించిన ఓట్ల లెక్కింపు చేపడతారని తెలిపారు.

పట్టభద్రులు తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలి

- కాంగ్రెస్ కార్యకర్తలు ఓటు నమోదు చేయించడంలో కీలక పాత్ర పోషించాలి,

- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి,

శాయంపేట నవంబర్ 02 నంది పత్రిక: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి పట్టభద్రుడి ఓటు ఎంతో విలువైనదని అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ తప్పనిసరిగా తమ ఓటును నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు ఈరోజు శాయంపేట మండల కేంద్రంలో ముఖ్య నాయకులతో కలిసి పట్టభద్రుల ఇంటింటికి తిరిగి ఓటు నమోదు గురించి వివరించి ఓటును నమోదు చేసుకుని ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు ఓటు నమోదు ప్రక్రియ నవంబర్ 6 తో ముగుస్తుందని మండలంలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పట్టభద్రుల ఓటు నమోదు చేయించడంలో కీలక పాత్ర పోషించాలన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువత కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను పట్టభద్రులకు వివరించి అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు చిందం సాయికుమార్ మైలారం ఉపసర్పంచ్ మస్కే కుమారస్వామి నాయకులు తడుక కుమారస్వామి శ్రీనివాస్ గోడిశాల రాజేందర్ సుకుమార్ శివ సుమన్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

రాజరాజేశ్వరి పరపతి సంఘం 8వ వార్షికోత్సవం

వరంగల్ మున్సిపాలిటీ పరిధిలోని 41 డివిజన్ విశ్వనాథ కాలనీ ఫేస్ 2 లో నవంబర్ ఒకటో తారీకు ఆదివారం రాజరాజేశ్వరి పరపతి సంఘం 8వ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు గాన్నోజు రుక్మాచారి. ప్రధాన కార్యదర్శి కంకణాల రాజు మాట్లాడుతూ. ఎన్ని ఒడిదుడుకులు వచ్చిన రాజరాజేశ్వరి పరపతి సంఘం 8 సంవత్సరాలు పూర్తి చేయడానికి సహకరించిన కమిటీకి. సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోవు ముందు రోజుల్లో నూతన కమిటీ ఇదే స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్తూ పరపతి సంఘం అభివృద్ధికి తోడ్పడాలని కోరారు గడిచిన 8 సంవత్సరాలు అధ్యక్షుడిగా గన్నోజరుక్మాచారి వ్యవహరించి రాజరాజేశ్వరి పరపతి సంఘాన్నికి.ఎన్ని సమస్యలు వచ్చినా అవమానాలు భరిస్తూ పరపతి సంఘం సమస్యలు తీర్చుతూ. లాభాల బాటలో ముందుకు తీసుకువెళ్లిన అధ్యక్షుడు గన్నో రుక్మాచారి ని ఘనంగా సన్మానించారు. అధ్యక్షుడికి సహాయ సహకారాలు అందించిన ప్రధాన కార్యదర్శి కంకణాల రాజు. కోశాధికారి మల్యాల నరేందర్ ను పరపతి సంఘం సభ్యులు శాల్వాతో సత్కరించారు. అనంతరం రాజరాజేశ్వరి పరపతి సంఘం. నూతన కమిటీ ప్రమాణ స్వీకారం చేశారు.

మురుసు తుఫాన్ ప్రభావం సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నాం జిల్లా కలెక్టర్ వేట్రి సెల్వి



ఏలూరు, బ్యూరో చీఫ్ నవంబర్, 2 నంది పత్రిక: మురసు తుఫాన్ ప్రభావం సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు తెలిపారు. రాష్ట్రంలో తుఫాన్ సన్నద్ధతపై జిల్లా కలెక్టర్లతో సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో మురసు తుఫాన్ కారణంగా భారీ వర్షాలు, తీవ్ర గాలులు వీచే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్రంలో ప్రాణ, ఆస్థి నష్టాల నివారణపై జిల్లాల కలెక్టర్లు ముందస్తు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, తుఫాన్ కారణంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సీఎం కలెక్టర్లను ఆదేశించారు. రిజర్వాయర్లు, చెరువులు నీటిని నింపేలా సమర్థ నీటి నిర్వహణ చేపట్టాలని ముఖ్యమంత్రి కలెక్టర్లను ఆదేశించారు. ఏలూరు జిల్లా కలెక్టరేట్ నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి జిల్లాలో తుఫాన్ సన్నద్ధతపై తీసుకుంటున్న ముందస్తు జాగ్రత్త చర్యలను సీఎం కి తెలియజేసారు. మురసు తుఫాన్ ప్రభావం సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు క్షేత్రస్థాయిలో యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని, జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నామన్నారు. వివిధ శాఖలతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని, తుఫాన్, భారీ వర్షాల కారణంగా జిల్లాలో ఎటువంటి ప్రాణ, ఆస్థి నష్టాలు సంబంవించకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

5 వేల మందికి పైగా విద్యుత్ ఉద్యోగులతో మంత్రి గొట్టిపాటి టెలీకాన్ఫరెన్స్

‘మురసు’ను ఎదుర్కొనేందుకు విద్యుత్ శాఖ సర్వసన్నద్ధం

గరిష్ఠంగా 120 కి.మీ. వేగంతో గాలులు వీచే అవకాశం.. ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరి

ఆసుపత్రులు, అత్యవసర సేవలకు విద్యుత్ అంతరాయం లేకుండా జనరేటర్ బ్యాకప్

ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే సిబ్బందికి వసతి, భోజన సదుపాయాలు కల్పించాలి

సిబ్బంది భద్రతకు తొలి ప్రాధాన్యం..

తుపాను తగ్గిన వెంటనే పునరుద్ధరణ పనులు

అమరావతి బ్యూరో చీఫ్ నవంబర్ 2 నంది పత్రిక

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ‘మురసు’ తుపానును సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు విద్యుత్ శాఖ పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలని రాష్ట్ర ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులను ఆదేశించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించేందుకు పటిష్ఠమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఏపీసీపీడీసీఎల్ పరిధిలో తుపాను ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉందని పేర్కొంటూ, ఆ సంస్థ పరిధిలోని సీఎండీ నుంచి క్షేత్రస్థాయి లైన్‌మెన్ వరకు 5 వేల మందికి పైగా ఉద్యోగులతో సోమవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. తుపాను సన్నద్ధత, విద్యుత్ వ్యవస్థ రక్షణ, ప్రజలకు అవగాహన, పునరుద్ధరణ ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు.

గత అనుభవాలతో పటిష్ఠ కార్యాచరణ

గతంలో అర్జెట్ తుపాను సమయంలో ఎదురైన సమస్యలను సమీక్షించి, అవి పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, లైన్లకు జరిగే నష్టాన్ని ముందుగానే అంచనా వేయాలని చెప్పారు. అవసరమైన స్తంభాలు, కండక్టర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, మరమ్మతు పరికరాలు, వాహనాలు, యంత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. తుపాను తీరం దాటే సమయంలో గరిష్ఠంగా గంటకు 120 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నందున అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి విద్యుత్ డివిజన్ పరిధిలో ప్రత్యేక కంట్రోల్ రూములు ఏర్పాటు చేసి, పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. తుపాను ప్రభావం తగ్గిన వెంటనే సురక్షిత పరిస్థితులను అంచనా వేసి, క్షేత్రస్థాయిలో పునరుద్ధరణ పనులు ప్రారంభించాలని స్పష్టం చేశారు.

ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలి

తుపాను సమయంలో విద్యుత్ ప్రమాదాల నివారణపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని మంత్రి గొట్టిపాటి ఆదేశించారు. మీడియా, సిటీ కేబుల్, సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయడంతో పాటు ప్రతి విద్యుత్ ఉద్యోగి తన వాట్సాప్ స్టేటస్‌లోనూ భద్రతా సూచనలు ఉంచాలని కోరారు. స్థానిక సోషల్ మీడియా గ్రూపుల్లోనూ సమాచారాన్ని విస్తృతంగా పంచుకోవాలన్నారు. తెగిపడిన విద్యుత్ తీగలను తాకరాదని, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లకు దూరంగా ఉండాలని ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ప్రమాదకర పరిస్థితులు కనిపిస్తే వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించేలా ప్రచారం చేయాలన్నారు.

ఉద్యోగుల ప్రాణ భద్రతకు ప్రాధాన్యం

విపత్కర పరిస్థితుల్లో విధులు నిర్వహించే విద్యుత్ సిబ్బంది భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు సేవలు అందించడం ఎంత ముఖ్యమో, అదే సమయంలో ఉద్యోగులు తమ ప్రాణాలను కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు. ప్రతికూల వాతావరణంలో తగిన భద్రతా ప్రమాణాలు పాటించకుండా విధులు నిర్వహించరాదన్నారు. రక్షణ పరికరాలు అందుబాటులో ఉంచుకుని, సురక్షిత పరిస్థితులు నిర్ధారించిన తర్వాతే మరమ్మతు పనులు చేపట్టాలని సూచించారు.

ఆసుపత్రులకు జనరేటర్ బ్యాకప్

తుపాను సమయంలో ఆసుపత్రులు, ఇతర అత్యవసర సేవలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆదేశించారు. అవసరమైన చోట జనరేటర్ బ్యాకప్ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ప్రజారోగ్యం, రెవెన్యూ, విద్యుత్ శాఖలు సమన్వయంతో పనిచేస్తే తుపాను ప్రభావాన్ని సమర్థంగా ఎదుర్కోవచ్చని పేర్కొన్నారు.

ఇతర రాష్ట్రాల సిబ్బందికి ప్రత్యేక ఏర్పాట్లు

పునరుద్ధరణ పనుల కోసం తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల నుంచి వచ్చే విద్యుత్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వసతి, నాణ్యమైన భోజనం, తాగునీరు, రవాణా సదుపాయాలు కల్పించాలని మంత్రి సూచించారు. ఇందుకోసం ముందుగానే స్థానికంగా అందుబాటులో ఉన్న కల్యాణ మండపాలను గుర్తించి సిద్ధం చేసుకోవాలని అధికారులకు తెలిపారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితులను ఉన్నతాధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలకు అనుగుణంగా ప్రజల భద్రత, విద్యుత్ ఉద్యోగుల సంక్షేమం, విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు అత్యధిక ప్రాధాన్యమిస్తూ ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు.

మీ ఒక్క ఓటు 5 సంవత్సరాల భవిష్యత్తును నిర్ణయిస్తుంది

గ్రామంలో సుమారు రూ.83 లక్షలతో అభివృద్ధి - ఎస్సీ ఏరియా అభివృద్ధికి సుమారు రూ.30 లక్షలు మంజూరు

- గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం కల్తీ మద్యం సరఫరాతో సుమారు 34 వేల మంది చనిపోయారు

మంత్రి కొలుసు పార్థసారథి



నూజివీడు, బ్యూరో చీఫ్ నవంబరు 2 నంది పత్రిక ఆగిరిపల్లి మండలం సూరవరం, కృష్ణవరం గ్రామాలలో జెడ్.పి.టి.సి. ఎమ్.పి.టి.సి. ఎన్నికల ప్రచారం ఎంతో హుషారుగా సాగింది.

ఈ సందర్భంగా గ్రామాలలో మంత్రి మాట్లాడుతూ ... జనసైనికులకు, వీరవనితలకు నా హృదయపూర్వక నమస్కారం. మీ ఒక్క ఓటు భవిష్యత్తుకు నాంది. ఓటు అంటే కాగితం కాదు, మీ బాధ్యత, మీ గ్రామాభివృద్ధికి నాంది అన్నారు.గత ప్రభుత్వం అభివృద్ధిని పూర్తిగా మరిచిందని, గత ప్రభుత్వం 15వ ఫైనాన్స్ నిధులను మళ్లించిందని దుయ్యబట్టారు. కానీ గొప్ప నాయకుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గ్రామాభివృద్ధికి సుమారు రూ.11 వేల కోట్లు మంజూరు చేశారన్నారు.గత ప్రభుత్వం ప్రతిపక్షాలను బూతులు తిట్టడమే పనిగా పాలన సాగించారన్నారు. ట్విట్టర్:// ణఎ.జవీ పవన్ కళ్యాణ్ రాజ్యాంగంపై గౌరవంతో పంచాయతీ ప్రెసిడెంట్ తీర్మానం లేనిదే ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయడానికి వీలులేకుండా జీవో. తెచ్చిన నాయకుడని పేర్కొన్నారు. పంచాయతీ నిధులు పంచాయతీ లైట్లు, డ్రైనేజీలు, రోడ్లు, త్రాగునీరు కోసమే ఖర్చు పెట్టేలా 13 వేల గ్రామాలకు సుమారు రూ.11 వేల కోట్లు మంజూరు చేశారని అన్నారు.దూరదృష్టితో పోలవరం ప్రాజెక్టును త్వరలో పూర్తి చేసి జాతికి అంకితం చేస్తున్నామని, రాష్ట్రంలో సుమారు 39 మధ్య తరహా, భారీ నీటి పారుదల ప్రాజెక్టులకు అంకురార్పణ చేశారన్నారు.ముఖ్యమంత్రి పలుకుబడితో మన రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయని, ఇప్పటికే రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులతో పరిశ్రమలు స్థాపించారని, 8 లక్షల ఉద్యోగ కల్పన జరుగుతుందని అన్నారు.గత ప్రభుత్వం కల్తీ మద్యం అమ్మకాల ద్వారా సుమారు 34 వేల మంది అభాగ్యులు చనిపోయారని తెలియజేశారు.కాపు కళ్యాణ మండపానికి రూ.1 కోటి మంజూరు చేశామని, ఈద్గా దర్గాకు రూ.50 లక్షలతో అభివృద్ధి చేస్తున్నామని, రాజ, దీజ కళ్యాణ మండపాల నిర్మాణం కూటమి ప్రభుత్వంలో నిర్మిస్తున్నామని తెలిపారు.మీ పవిత్రమైన ఓటును కూటమి అభ్యర్థులకు ఓటు వేసి రాష్ట్ర భవిష్యత్తును కాపాడాలని, ఇది కేవలం కాగితం కాదని, మీ యొక్క భవిష్యత్తు అని గుర్తుంచుకొని సరైన నాయకులకు ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభ్యర్థులు ధనలక్ష్మి, జోషి తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల విభేదాలతో పిల్లల పడే కష్టాలే కథాంశం!

- ‘నా పెండ్లికి ఎవరు అమ్మానాన్నలు’ సినిమా షూటింగ్ ప్రారంభం,

- కళా సంఘాల సమైక్య అధ్యక్షుడు రమణయ్య చేతుల మీదుగా రెండో రోజు షూటింగ్ ప్రారంభం,

- డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు రానున్న కరోనా క్రియేషన్స్ చిత్రం,



హనుమకొండ, నవంబర్ 02 నంది పత్రిక కుటుంబ బంధాలు, తల్లిదండ్రుల మధ్య విభేదాలు, వాటి ప్రభావంతో పిల్లలు ఎదుర్కొనే మానసిక సంఘర్షణలు, సమస్యల ఇతివృత్తంతో తెరకెక్కుతున్న ‘నా పెండ్లికి ఎవరు అమ్మానాన్నలు’ సినిమా రెండో రోజు షూటింగ్ సోమవారం ప్రారంభమైంది. కళా సంఘాల సమైక్య అధ్యక్షుడు రమణయ్య క్లాప్ కొట్టి చిత్రీకరణను ప్రారంభించారు.కరోనా క్రియేషన్స్ బ్యానర్‌పై అశోక వేముల నిర్మాతగా వ్యవహరిస్తూ, ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. కుటుంబంలో తల్లిదండ్రులు విడిపోతే పిల్లలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటారు? వారి భవిష్యత్తుపై ఎలాంటి ప్రభావం పడుతుంది? అనే సున్నితమైన అంశాలను కథాంశంగా ఎంచుకుని ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ చిత్రానికి పున్ని పాదం దర్శకత్వం వహిస్తుండగా, ఫైవ్ స్టార్ ఎండీ డీఓపీగా, తిప్పర్తి అంజిబాబు మేకప్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సీనియర్ నటులు రాధిక, చంద్రమౌళి, శ్రీదేవి, అంగడి రమేష్, సగ్నికా, లక్ష్మీకళ, తాటిపాముల రాజనర్సు తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. చిత్రీకరణ పూర్తి చేసుకుని త్వరలోనే కరోనా క్రియేషన్స్ యూట్యూబ్ ఛానల్ ద్వారా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. ప్రేక్షకులందరూ ఈ చిత్రాన్ని ఆదరించి ఆశీర్వదించి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో దర్శకులు మల్లికార్జున్, దామెర రాజేష్, కొరియోగ్రాఫర్, మేకప్ మ్యాన్ బీర్క లక్ష్మణ్, తాటిపాముల రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరంలోని ప్రసిద్ధ శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామివారిని దర్శనం

మహారాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజేష్ అగర్వాల్, గడ్చిరోలి జిల్లా కలెక్టర్ అవిశాంత్ పండా సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలోని ప్రసిద్ధ శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న వారికి అర్చకులు, దేవాదాయ శాఖ అధికారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.అనంతరం బాలాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. పూజల అనంతరం అభిషేక మండపంలో అర్చకులు వేదాశీర్వచనం అందించి, స్వామివారి శేషవస్త్రాలతో అతిథులను సత్కరించారు. దర్శనం అనంతరం త్రివేణి సంగమం సమీపంలోని సరస్వతీ పుష్కర ఘాట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా రాబోయే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని భక్తుల సౌకర్యార్థం చేపడుతున్న ముందస్తు ఏర్పాట్లు, ఘాట్ల అభివృద్ధి పనుల వివరాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వారికి వివరించారు.అనంతరం పునర్నిర్మాణంలో ఉన్న శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులను మహారాష్ట్ర సీఎస్ రాజేష్ అగర్వాల్, గడ్చిరోలి కలెక్టర్ అవిశాంత్ పండా, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. పనుల పురోగతి, నిర్మాణ నాణ్యత, చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆలయ పునర్నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, దేవాదాయ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి లో ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను పరిష్కరించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను జాప్యం లేకుండా పరిష్కరించడానికి అధికా జ్ఞరులు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆద శించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి వివిధ సమస్యలపై వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 78 అర్జీలు అందినట్లు తెలిపారు. ప్రజావాణికి వచ్చే అర్జీదారుల సమ్మకాన్ని నిలబెడుతూ, బాధితుల సమస్యలను పరిశీలించి వారంలోగా తగిన చర్యలు పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. స్వీకరించిన ప్రతి అర్జీని వెంటనే సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్‌మెంట్ చేయడం జరిగిందని, అర్జీలపై తీసుకున్న చర్యలు మరియు పరిష్కార స్వభావాన్ని తప్పనిసరిగా ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పరిష్కారంలో నిర్లక్ష్యం వహించినా లేదా జాప్యం చేసినా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలక అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఆర్ఓ వసంత కుమారి మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ నగర్ గుడిసెవాసులకు పట్టాలు ఇవ్వాలి

- 30 ఏండ్లుగా నివసిస్తున్న పేదలకు పక్కా ఇండ్లు కట్టించాలి,

- కేసీఆర్ హయాంలో పేదలకు ఇండ్ల పట్టాలు ఇచ్చాం,

- పేదల గుడిసెలను కూల్చుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి,

- పార్లమెంట్ మాజీ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్,

వైఎస్సార్ నగర్ గుడిసెవాసులకు పట్టాలు ఇవ్వాలని పార్లమెంట్ మాజీ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు.వైఎస్సార్ నగర్ గుడిసెవాసులు, నిరుపేదలకు పట్టాలు ఇచ్చి, పక్కా గృహాలు నిర్మించాలనే డిమాండ్‌తో సోమవారం బీఆర్ఎస్ పార్టీ, సీపీఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ నిర్వహించారు.

అనంతరం ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేత

కాజీపేట చౌరస్తా నుంచి ఎమార్వో కార్యాలయం వరకు ఈ ర్యాలీ కొనసాగింది.ఈ సందర్భంగా పార్లమెంట్ మాజీ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ... వైఎస్సార్ నగర్ గుడిసెవాసులకు పట్టాలు ఇవ్వాలన్నారు.30 ఏండ్లుగా నివసిస్తున్న పేదలకు పక్కా ఇండ్లు కట్టించాలికేసీఆర్ హయాంలో పేదలకు ఇండ్ల పట్టాలు ఇచ్చాం పేదల గుడిసెలను కూల్చుతున్నవారిపై చర్యలు తీసుకోవాలి దాదాపు మూడు నాలుగు దశాబ్దాలుగా వైఎస్సార్ నగర్‌లో పేదలు గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారు ఇక్కడ దేవాలయాలు, ప్రజలకు ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన రోడ్లు, విద్యుత్ దీపాలు, మౌలిక వసతులు, నల్లా నీళ్లు ఉన్నాయి వైఎస్సార్ నగర్ గుడిసెవాసులు ఉంటున్న స్థలం వాస్తవంగా సీలింగ్ ల్యాండ్ సర్వే నంబర్ 70, 71, 72 భూమి విషయంలో రికార్డులు మారుతున్నాయి.అధికారులు, ప్రజాప్రతినిధులు చిత్తశుద్ధి ఉంటే పేద ప్రజలకు పట్టాలు, ఇండ్లు కట్టించి ఇవ్వాలి వైఎస్సార్ నగర్ గుడిసెవాసులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందిప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ మీడియాతో మాట్లాడుతూ...పథకాల పేర్లు మార్చుడు కాదు పేదల బతుకులు మార్చాలికాంగ్రెస్ నాయకులే గుడిసెలు వేయించి, నేడు అవే గుడిసెలను అదే కాంగ్రెస్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కూల్చుతున్నాడు లిల్లీపుట్ నాయిని రాజేందర్ రెడ్డి కూల్చివేతలు ఆపి, నిర్మాణాలు చేపట్టుభూ కబ్జాదారులతో నాయిని నీ డీల్ ఎంత భూ కుంభకోణంలో నీ వాటా లేకుంటే పేదలకు అండగా నిలువు

నేను ఎప్పుడు పేదలపక్షపాతినేలిల్లీపుట్ గాడు ఒకడు చిల్లర విమర్శలు చేస్తున్నాడు

చిత్తశుద్ధి ఉంటే పేదలకు న్యాయం చేయాలి, పేదలపొట్టకొట్టొద్దుఇక్కడే రైల్వే రిటైర్డ్ అధికారుల కోసం కార్యాలయం కట్టాము 30 ఏండ్ల క్రితం స్వర్గీయ ప్రణయ్ భాస్కర్ గారు, విజయ రామారావు గారు, కడియం శ్రీహరి గారు ఈ అర్బన్ సీలింగ్ ల్యాండ్‌లో బస్టాండ్ కట్టాలని ప్రతిపాదనలు పంపారు...2014 ఎన్నికల సమయంలో నేను, నాటి ఎంపీ అభ్యర్థి కడియం శ్రీహరి ప్రచారంలో ఇక్కడి గుడిసెవాసులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు...మరి ఇప్పుడు కేసీఆర్‌కి వెన్నుపోటు పొడిచి పోయిన కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నాడు కదా... పేదల సమస్య పట్టదా...కమిట్మెంట్ ఎక్కడ పోయింది కడియం శ్రీహరి

కడియం వెన్నుపోటు పొడిచి పార్టీలు మారుతున్నారు

కాంగ్రెస్ నాయకులే వైఎస్ఆర్ పేరిట కాజీపేటలో గుడిసెలు ఏర్పాటు చేయించారు కాంగ్రెస్ నాయకులే ముఠాగా ఏర్పడి భూ దోపిడికి తెరలేపారు.వైఎస్ఆర్ నగర్ వద్ద ఉన్న కాంప్లెక్స్ కి 15 ఏండ్లలో రాని పర్మిషన్ నాయిని ఎమ్మెల్యే కాగానే ఎలా వస్తుంది పోలీసులు వినయ్ భాస్కర్ తోడ్కుల్ తీస్తామని బెదిరుస్తున్నారని అంటున్నట్టు మా నాయకులు చెబుతున్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం లాఠీలు, తూటాలకు ఎదురువెళ్లి పోరాడం ఎవరైతే అధికారులు ఎవడి అండ చూసుకొని చిల్లర చేష్టలు చేస్తున్నారో వారికి మా ప్రభుత్వం రాగానే సరైన పద్ధతి లో సమాధానం ఉంటుంది ఏ ఒక్క గుడిసెవాసి కూడా భయపడకండి మీ పక్షాన నేను పోరాడుతాను సీపీఎం నాయకులు కారు ఉపేందర్, సాంబయ్య, జనసేన పద్మజ, పూలే సంఘం కేడల ప్రసాద్, డీబీఎఫ్ మాదాసు సురేష్ మాట్లాడుతూ... వైఎస్సార్ నగర్ గుడిసెవాసులకు అండగా ఉంటామని అన్నారు. పేద ప్రజలకు పట్టాలు ఇచ్చి పక్కా ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాలకులు పేద ప్రజలకు అండగా ఉండాలి తప్ప, బడాబాబులకు, భూ భకాసురులకు అండగా నిలుస్తున్నారని విమర్శించారు. 30 ఏండ్లు ఉంటున్న వైఎస్సార్ నగర్ గుడిసెవాసులపై దాడులు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి, పోలీసు, రెవెన్యూ వ్యవస్థ పేదలకు అండగా నిలవాలని డిమాండ్ చేశారు.వైఎస్సార్ నగర్ గుడిసెవాసులకు ప్రాణహాని ఉందినీరటి పావని, వైఎస్సార్ నగర్ గుడిసెవాసి దాదాపు 30 ఏండ్లు కాజీపేట పట్టణంలోని వైఎస్సార్ నగర్లో గుడిసెవాసులుగా నివసిస్తున్నాం. ఇక్కడే పుట్టాం ఇక్కడే పెరిగాం, మాకు పట్టాలు ఇచ్చి పక్కా ఇండ్లు కట్టించి ఇవ్వాలి. బీఆర్ఎస్ ప్రభుత్వ 10 ఏండ్ల హయాంలో మాకు ఎటువంటి ఇబ్బంది తలెత్తలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మాకు బెదిరింపులు ఎదురవుతున్నాయి. మా గుడిసెలపైకి జేసీబీలు వస్తున్నాయి. మాకు కొందరి నుంచి ప్రాణహాని ఉంది.

కాసేపు ఉద్రిక్తత.... బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్సార్ నగర్ గుడిసెవాసులకు పట్టాలు ఇవ్వాలని, పక్కా ఇండ్లు కట్టించి ఇవ్వాలన్నడిమాండ్‌తో చేపట్టిన ర్యాలీ కాజీపేట ఎమ్మార్వో కార్యాలయానికి రాగా...

జిల్లాలో హెచ్ఐవీ, ఎయిడ్స్ నియంత్రణకు చేపట్టిన చర్యలు

హెచ్ఐవీ, ఎయిడ్స్ నియంత్రణలో సాధించిన ప్రగతిని కొనసాగిస్తూ, జిల్లాను సురక్షిత ప్లస్ స్థాయికి తీసుకెళ్లేలా అధికారులు, వైద్య సిబ్బంది సమస్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు.సోమవారం ఐడీఓసీ సమావేశపు హాలులో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మన్ సమారోహ్ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ అర్గనైజేషన్ (నాకో) చేపట్టిన మొబిలైజేషన్ ఎయిడ్స్ సురక్ష కార్యక్రమంలో భాగంగా 95:95:95 లక్ష్యాలను సాధించి జయశంకర్ భూపాలపల్లి జిల్లా సురక్షిత జిల్లాగా గుర్తింపు పొందినట్లు వివరించారు. జిల్లాలో హెచ్ఐవీ,ఎయిడ్స్ నియంత్రణకు చేపట్టిన చర్యలను గుర్తించిన కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ జిల్లా యంత్రాంగాన్ని అభినందించినట్లు తెలిపారు.ఈ లక్ష్యాల సాధనకు కృషి చేసిన వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధుసూదన్ ను, ప్రోగ్రాం అధికారిని,సిబ్బందిని, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను కలెక్టర్ శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హెచ్ఐవీ,ఎయిడ్స్ నియంత్రణకు అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, చికిత్స, బాధితులకు అవసరమైన సేవలు నిరంతరాయంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు సాధించిన విజయంతో సంతృప్తి చెందకుండా మరింత పటిష్టమైన కార్యాచరణతో ముందుకు సాగాలని, జిల్లాను సురక్షిత ప్లస్ స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యంగా పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములైన అన్ని శాఖలు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేస్తూ హెచ్ఐవీ,ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, దిశ సీఎస్ఓ సారయ్య, డీఎంవీడీఓ సాయి, ఐసీటీసీ కౌన్సిలర్ రమేష్, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

‘రుద్రవనం పీఎస్‘ (జీ 5) సిరీస్ రివ్యూ!

నరేశ్ అగస్త్య ఒక వైపున తన బాడీ లాంగ్వేజ్ కి తగిన కథలను .. పాత్రలను ఎంచుకుంటూనే, మరో వైపున సిరీస్ లను చేస్తూ వెళుతున్నాడు. తాజాగా ఆయన చేసిన మరో వెబ్ సిరీస్ గా ‘రుద్రవనం పీఎస్‘ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. క్రైమ్ తో ముడిపడిన ఈ మిస్టరీ థ్రిల్లర్, తమిళ సిరీస్ ‘విలాంగు‘కి రీమేక్. చారు వాకన్ .. బెనర్జీ .. రవీంద్ర ముఖ్యమైన పాత్రలను పోషించారు. శశిధర్ మున్నంగి దర్శకత్వం వహించిన ఈ సిరీస్, 7 ఎపిసోడ్స్ గా అక్టోబర్ 30వ తేదీ నుంచి స్ట్రీమింగ్ అవుతోంది. ‘రుద్రవనం‘ పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్ స్పెక్టర్ గా ‘శివ కుమార్‘ (నరేశ్ అగస్త్య) పోలీస్ ఆఫీసర్ గా పనిచేస్తూ ఉంటాడు. ఆయన భార్య ‘శ్రావణి‘ గర్భవతిగా ఉంటుంది. ప్రేమించి .. తల్లిదండ్రులను ఎదిరించి తనతో వచ్చేసిన ఆమెను అతను ఎంతో అపురూపంగా చూసుకుంటూ ఉంటాడు. భార్యకి డెలివరీ డేట్ దగ్గర పడుతూ ఉండటంతో, ఓ పదిరోజుల పాటు సెలవు పెట్టే ఆలోచనలో ఉంటాడు. అదే సమయంలో ఓ మూడు కేసులు అతని ముందుకు వస్తాయి. ఫణీంద్ర అనే వ్యక్తి తన కూతురు పెళ్లి కోసం దాచిన 25 లక్షల విలువైన బంగారాన్ని దొంగలు కాజేస్తారు. ఇక తన తమ్ముడు ‘చంద్రం‘ కనిపించడం లేదంటూ ఎమ్మెల్యే భైరవుడు (రాజా రవీంద్ర) చెప్పిన మరుసటి రోజునే, అడవిలో ఒక చోట తల లేని శవం బయటపడుతుంది. అది తన తమ్ముడిది కాదనీ, తన తమ్ముడి చేతికి ఒక వ్రేలు ఉండదని భైరవుడు అంటాడు. అదే నిజమైతే చంద్రం ఏమైనట్టు? అది చంద్రం శవం కాకపోతే బయటపడిన శవం ఎవరిదీ? అనే ఒక సందేహం శివకుమార్ లో తలెత్తుతుంది. ఈ కేసుల కారణంగా శివకుమార్ సెలవు పెట్టలేని పరిస్థితి ఏర్పడుతుంది. ఈ రెండు శవాలకు సంబంధించిన ఆధారాలను సేకరిస్తున్న సమయంలోనే, మరో ఆరు హత్యలు జరిగినట్టుగా శివకుమార్ దృష్టికి వస్తుంది. మొదటి జరిగిన రెండు హత్యలకు .. ఆ తరువాత జరిగిన ఆరు హత్యలకు మధ్య ఎలాంటి సంబంధమైనా ఉందా అనే ఒక డౌట్ తో శివకుమార్ ముందుకు వెళతాడు. ఆ అన్వేషణలో అతనికి ఎలాంటి నిజాలు తెలుస్తాయి? ఆ హత్యలను చేసింది ఎవరు? అందుకు గల కారణాలు ఏమిటి? అనేది కథ. అడవికి కాస్త దగ్గరలో ఉన్న ఒక విలేజ్ .. అక్కడ వరుసగా జరుగుతున్న హత్యలు .. హంతకుడిని పట్టుకోవడానికి .. హత్యలకు గల కారణాలను తెలుసుకోవడానికి పోలీస్ అధికారులు చేసే ప్రయత్నాలను కలుపుకుంటూ ఈ కథ ముందుకు వెళుతూ ఉంటుంది. హత్యకి గురైనవారిలో ఎమ్మెల్యే తమ్ముడు కూడా ఉండటంతో, పోలీస్ అధికారులపై మరింత ఒత్తిడి పెరుగుతూ ఉంటుంది. వాళ్లని పరిగెత్తిస్తూ ఉంటుంది.



‘ఓ మైసా రే’.. రష్మిక

‘మైసా’ నుంచి ఫస్ట్ సింగిల్ విడుదల



‘నేషనల్ క్రష్’ రష్మిక మందన్న ప్రధాన పాత్రలో నటిస్తున్న పాన్-ఇండియా చిత్రం ‘మైసా’ నుంచి మేకర్స్ కీలక అప్‌డేట్ విడుదల చేశారు. ఈ సినిమా నుంచి ‘ఓ మైసా రే’ పేరుతో తొలి పాట లిరికల్ వీడియోను సోమవారం ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. మహిళా శక్తిని, ఆత్మగౌరవాన్ని చాటి చెప్పేలా ఈ పాట సాగుతూ శ్రోతలను విశేషంగా ఆకట్టుకుంటోంది. ప్రముఖ సంగీత దర్శకుడు జేక్స్ బిజోయ్ స్వరపరిచిన ఈ గీతానికి, సుప్రసిద్ధ గీత రచయిత సుద్దాల అశోక్ తేజ శక్తివంతమైన సాహిత్యాన్ని అందించారు. గాయని సింధుజ శ్రీనివాసన్ తన గాత్రంతో పాటకు ప్రాణం పోశారు. కథానాయిక పాత్రలోని ధైర్యం, తెగువ, పోరాట స్ఫూర్తిని ఈ పాట ప్రతిబింబిస్తోంది. ముఖ్యంగా, ఈ లిరికల్ వీడియోలో రష్మిక మునుపెన్నడూ చూడని సరికొత్త అవతారంలో కనిపించి అందరినీ ఆశ్చర్యపరిచారు. శక్తివంతమైన గోండు గిరిజన మహిళగా ఆమె లుక్ చాలా పవర్‌ఫుల్‌గా ఉంది. బృందా మాస్టర్ కొరియోగ్రఫీ పాటకు అదనపు ఆకర్షణగా నిలిచింది. రవీంద్ర పుల్లే దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని అన్‌ఫార్ములా ఫిలింస్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. రొటీన్ పాత్రలకు భిన్నంగా రష్మిక చేస్తున్న ఈ ప్రయోగంపై సినీ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. ప్రస్తుతం ఈ పాట సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతూ సినిమాపై అంచనాలను భారీగా పెంచేసింది. ‘మైసా’ చిత్రాన్ని నవంబర్ 27న తెలుగుతో పాటు హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో పాన్-ఇండియా స్థాయిలో విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

పబ్లిక్‌లో ‘కావ్య, కావ్య’ అరుపులు

సిగ్గుతో నవ్వేసిన అనిరుధ్!

ప్రముఖ సంగీత దర్శకుడు, గాయకుడు అనిరుధ్ రవిచందర్‌కు అభిమానుల నుంచి ఓ సరదా అనుభవం ఎదురైంది. నిన్న జరిగిన ‘చెన్నై రన్స్ 2026’ ఈవెంట్‌లో ఆయన పాల్గొన్నారు. అక్కడ అభిమానులతో అనిరుధ్ మాట్లాడుతుండగా, ఒక్కసారిగా వారు కాబోయే భార్య కావ్య మారన్ పేరుతో “కావ్య, కావ్య” అంటూ నినాదాలు చేయడం ప్రారంభించారు. దీంతో అనిరు ధ్ సిగ్గుతో నవ్వుతూ కనిపించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఈ కార్యక్ర మంలో అనిరుధ్.. నయనతార నటించిన ‘కొలమావు కోకిల’ సినిమాలోని తన పాప్యులర్ సాంగ్ ‘కల్యాణ వయసు’ను ఆలపించారు. ప్రస్తుతం ఆయన పెళ్లికి సిద్ధమవుతున్న తరుణంలో ఈ పాట పాడటం, దానికి అభిమానులు కావ్య పేరుతో నినాదాలు చేయడం ఆసక్తికరంగా మారింది. అభిమానుల అల్లరిని చూసి అనిరుధ్ కూడా నవ్వుతూ వారిని ఉత్సాహపరిచారు. ఈవెంట్ ముగి శాక హాజరైన వారితో సెల్ఫీ కూడా దిగారు. సన్ గ్రూప్ ఛైర్మన్ కళానిధి మారన్ కుమార్తె అయిన కావ్య, ఐపీఎల్ ఫ్రాంచైజీ సన్‌రైజర్స్ హైదరాబాద్ సీఈఓగా వ్యవహరిస్తున్నారు. వీరి వివాహం నవంబర్ 10, 11 తేదీల్లో గ్రీస్‌లో అత్యంత సన్నిహితుల మధ్య జరగనుంది. అనంతరం నవంబర్ 21న చెన్నైలో భారీ రిసెప్షన్ ఏర్పాటు చేయనున్నారు. కావ్య తల్లిదండ్రులు కళానిధి, కావేరి మారన్‌లు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిసి రిసెప్షన్‌కు స్వయంగా ఆహ్వానించారు. ఇప్పటికే పెళ్లి పనులు వేగంగా జరుగుతున్నాయి. ఐవరీ, పౌడర్ బ్లూ రంగుల్లో రూపొందించిన వీరి ఆహ్వాన పత్రిక అందరినీ ఆకట్టుకుంది. ఈ రిసెప్షన్‌కు ప్రధాని మోదీ, తమిళనాడు సీఎం జోసెఫ్ విజయ్ సహా రాజకీయ, వ్యాపార, సినీ, క్రీడా రంగాలకు చెందిన పలువురు ప్రముఖులను ఆహ్వానించినట్టు సమాచారం.



అందరినీ మెప్పించాలంటే ఐస్‌క్రీమ్ అమ్ముకోవాలి..

విమర్శకులకు రెహమాన్ సమాధానం!

‘రామాయణం’ సినిమాలోని పాటలపై వస్తున్న విమర్శలకు ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ స్పందించాడు. అందరినీ సంతృప్తిపరచడం సాధ్యం కాదని వ్యాఖ్యానించాడు. ఈ సందర్భంగా యాపిల్ సహ వ్యవస్థాపకుడు స్టీవ్ జాబ్స్ చెప్పిన మాటలను గుర్తుచేసుకున్నాడు. “అందరినీ సంతృప్తిపరచాలనుకుంటే ఐస్‌క్రీమ్ అమ్ముకోండి” అని ఆయన అన్నట్లు తెలిపాడు.నితేశ్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ‘రామాయణం’ చిత్రానికి ఏఆర్ రెహమాన్, హాలీవుడ్ సంగీత దర్శకుడు హాన్స్ జిమ్మర్ కలిసి సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమాలోని ‘మంగళ్ రంగ్’ పాట ఇటీవల విడుదలైంది. అర్జిత్ సింగ్, శ్రేయా ఘోషల్ ఆలపించిన ఈ పాటపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ముఖ్యంగా సంగీతం శైలిపై కొందరు విమర్శలు చేశారు. ఈ నేపథ్యంలో రెహమాన్ తన అభిప్రాయాలను వెల్లడించాడు.తాను రూపొందించే సంగీతానికి మొదటి విమర్శకుడిని తానేనని రెహమాన్ చెప్పాడు. తాను సృష్టించిన ప్రతిదీ అద్భుతమని అనుకోనని, ఓ పాట రూపకల్పన వెనుక నెలల తరబడి ఆలోచన, కృషి ఉంటాయని వివరించాడు. ఏదైనా ఒక నిర్ణయానికి ఒక్క రోజులో రాలేమని అన్నాడు. కొన్ని పాటలు పచ్చడిలా కాలం గడిచేకొద్దీ మరింత నచ్చుతాయని అభిప్రాయపడ్డాడు. పాటలోని ఒక్క అంశాన్ని మాత్రమే చూసి నిర్ణయానికి రావద్దని సూచించాడు.ఈ సినిమా సంగీతం కోసం భారీ స్థాయిలో పని చేస్తున్నట్లు రెహమాన్ తెలిపాడు. భారతీయ వెర్షన్‌తో పాటు హాలీవుడ్ వెర్షన్ కోసం కూడా సంగీతం రూపొందిస్తున్నామని చెప్పాడు. ఐదు భాషల్లో ఈ ప్రాజెక్టు ప్రేక్షకుల ముందుకు రానుందని వెల్లడించాడు.రణ్‌బీర్ కపూర్ రాముడిగా, సాయిపల్లవి సీతగా, యశ్ రావణుడిగా నటిస్తున్న ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా విడుదల చేయనున్నారు. తొలి భాగం 2026 నవంబర్ 5న, రెండో భాగం 2027 దీపావళికి విడుదల చేయాలని చిత్రబృందం ప్రణాళిక రూపొందించింది.



ప్రభాస్ పెళ్లి ఎందుకు చేసుకోవట్లేదు?

అసలు కారణం చెప్పిన రాజమౌళి!



పాన్-ఇండియా స్టార్ ప్రభాస్ వయసు 47 ఏళ్లకు చేరుకున్నా ఇంకా బ్యాచిలర్‌గానే కొనసాగుతున్నాడు. అతడిపెళ్లి కోసం అభిమానులు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. అయితే, ప్రభాస్ ఎందుకు వివాహం చేసుకోవడం లేదనేదానిపై దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి గతంలోనే ఒక ఆసక్తికరమైన కారణాన్ని వెల్లడించాడు. ప్రభాస్ పెళ్లి చేసుకోకపోవడానికి అతడి బద్ధకమే ప్రధాన కారణమని ఆయన సరదాగా వ్యాఖ్యానించారు. కొన్నేళ్ల క్రితం ‘కాఫీ విత్ కరణ్’ షోలో ప్రభాస్, రానా దగ్గుబాటితో కలిసి రాజమౌళి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరణ్ జోహార్ అడిగిన ప్రశ్నకు జక్కన్న బదులిస్తూ “ప్రభాస్ చాలా సిగ్గరి, అంత త్వరగా ఎవరితోనూ కలవడు. ఒక అమ్మాయిని వెతికి, ఆమె తల్లిదండ్రులతో మాట్లాడి, ఒప్పించడం లాంటి పనులన్నీ అతనికి చాలా కష్టంగా అనిపిస్తాయి. అందుకే అతను పెళ్లి చేసుకోవడం లేదు” అని వివరించాడు.అంతేకాదు, అదే షోలో ప్రభాస్ కంటే ముందే రానా దగ్గుబాటి పెళ్లి చేసుకుంటాడని రాజమౌళి జోస్యం చెప్పాడు. ఆయన చెప్పినట్టే, రానా 2020 ఆగస్టు 8న హైదరాబాద్‌కు చెందిన మిహీకా బజాజ్‌ను వివాహం చేసుకున్నాడు. దీంతో రాజమౌళి అంచనా నిజమైంది. ఇదే ఎపిసోడ్‌లో, ప్రభాస్‌కు బాలీవుడ్ నుంచి ఏ హీరోయిన్‌ను సెట్ చేస్తావని కరణ్ అడగ్గా, రానా వెంటనే కత్రినా కైఫ్ పేరు చెప్పాడు. దీనిపై ప్రభాస్ స్పందన కోరగా, ఆయన సిగ్గుతో ఆ ప్రశ్నను దాటవేశాడు. ఇక చాలా ఏళ్లుగా తన ‘బాహుబలి’ సహనటి అనుష్క శెట్టితో ప్రభాస్‌కు ప్రేమాయణం ఉందంటూ వార్తలు వస్తున్నప్పటికీ, తామిద్దరం మంచి స్నేహితులం మాత్రమేనని వారు చాలా సందర్భాల్లో స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో ఆఫ్ఘానిస్థాన్ సంచలనం

ఆఫ్ఘనిస్థాన్ క్రికెట్ జట్టు అంతర్జాతీయ ప్రస్థానంలో అరుదైన మైలు రాయిని అందుకుంది. తాజాగా ఐసీసీ విడుదల చేసిన వన్డే ర్యాంకింగ్స్‌లో ఆఫ్ఘనిస్థాన్ ఆరో స్థానానికి చేరుకుంది.



శ్రీలంకను వెనక్కి నెట్టి మరీ అత్యుత్తమ ర్యాంక్‌ను కైవసం చేసుకుంది. ఈ ఘనతతో ఆఫ్ఘనిస్థాన్.. ఇంగ్లండ్, వెస్టిండీస్, బంగ్లాదేశ్ వంటి బలమైన జట్ల కంటే మెరుగైన స్థానంలో నిలిచింది. ఆఫ్ఘనిస్థాన్ ఖాతాలో ప్రస్తుతం 94 పాయింట్లు ఉన్నాయి. ఈ జట్టు గత కొంత కాలంగా వన్డే ఫార్మాట్లలో చక్కగా రాణిస్తోంది. ఆ జట్టు ఇప్పటివరకు ఆడిన 191 వన్డేల్లో 96 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. ప్రధానంగా 2023 వన్డే ప్రపంచ కప్‌లో పాకిస్థాన్, శ్రీలంక వంటి జట్లపై చిరస్మరణీయ విజయాలు సాధించింది. ఆ తర్వాత సౌతాఫ్రికాతో జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను 2-1తో కైవసం చేసుకుని చరిత్ర సృష్టించింది. 2024లో జరిగిన టీ20 వరల్డ్ కప్‌లో తొలిసారి సెమీ ఫైనల్‌కు చేరుకుంది. అలానే స్వదేశంలో బంగ్లాదేశ్‌తో జరిగిన వన్డే సిరీస్‌ను 3-0 తో ఆఫ్ఘన్ వైట్‌వాష్ చేసింది. ఐర్లాండ్ పర్యటనలో ఐదు మ్యాచుల వన్డే సిరీస్‌లో నాలుగు మ్యాచ్‌లను గెలుచుకోవడమే కాకుండా.. జింబాబ్వే, బంగ్లాదేశ్‌తో జరిగిన ట్రై సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఈ అద్భుత ప్రదర్శనల కారణంగానే వన్డే ర్యాంకింగ్స్‌లో ఆఫ్ఘన్ జట్టు ఉత్తమ ర్యాంక్ సాధించింది. కాగా వన్డే ర్యాంకింగ్స్‌లో తొలి రెండు స్థానాల్లో భారత్, న్యూజిలాండ్ కొనసాగుతున్నాయి.

బిజినెస్

రెండేళ్లలో మార్కెట్‌లోకి 2000 కొత్త కంపెనీలు.. సెబీ ఛైర్మన్ కీలక వ్యాఖ్యలు



భారత క్యాపిటల్ మార్కెట్లలోకి రాబోయే రెండేళ్లలో సుమారు 2000 కొత్త కంపెనీలు ప్రవేశించే అవకాశం ఉందని సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) ఛైర్మన్ తుహిన్ కాంత పాండే అంచనా వేశారు. భారత్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం మార్కెట్‌లో నెలకొన్న సానుకూల ధోరణి ఈ అంచనాలకు బలం చేకూరుస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ఆర్థిక సంవత్సరం (2026-27) ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ మధ్య కాలంలో 189 కంపెనీలు స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ అయి, రూ. 98,038 కోట్లు సమీకరి ంచాయి. గత ఏడాది ఇదే కాలంలో 186 కంపెనీలు కేవలం రూ. 71,085 కోట్లు మాత్రమే సేకరిం చాయి. ఇటీవలి జియో ప్లాట్‌ఫామ్స్ ఐపీఓ ద్వారా రూ. 30,213 కోట్లు సమీకరించడం మార్కెట్ ఉత్సాహాన్ని ప్రతిబింబిస్తోంది. ప్రిఫరెన్షియల్ ఇష్యూలు, క్యూఐపీలతో కలిపి ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 914 కంపెనీలు మొత్తం రూ. 3.15 లక్షల కోట్ల నిధులను సమీకరించాయి. దేశంలోని అనేక మధ్య శ్రేణి కంపెనీలకు ఈక్విటీ మార్కెట్ల ద్వారా నిధులు పొందే సామర్థ్యం ఉందని, అయితే లిస్టింగ్‌కు ముందు ఆర్థిక నివేదికల నాణ్యత, కార్పొరేట్ పాలన వంటి అంశాలను మెరుగు పరచుకోవాలని పాండే సూచించారు. ఈ దిశగా అర్హత ఉన్న కంపెనీలకు అవసరమైన తోడ్పాటును అందించాలని సీఐఐ, ఫిక్కీ వంటి పారిశ్రామిక సంస్థలను సెబీ కోరినట్లు ఆయన తెలిపారు. ఇండిపె ండెంట్ డైరెక్టర్ల పాత్రపై కూడా సెబీ ప్రత్యేక దృష్టి సారించింది. కేవలం నిబంధనల పాటింపునకే పరిమితం కాకుండా, మైనారిటీ ఇన్వెస్టర్లతో సహా వాటాదారులందరి ప్రయోజనాలను కాపాడటంలో వారు క్రియాశీలక పాత్ర పోషించాలని పాండే స్పష్టం చేశారు. సైబర్ సెక్యూరిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలి జెన్స్, సుస్థిరత వంటి ఆధునిక అంశాలపై కూడా వారు అవగాహన పెంచుకోవాలని సూచించారు. ప్రస్తుతం బీఎస్ఈలో సుమారు 5,300 కంపెనీలు నమోదై ఉన్నాయి.

20 నిమిషాల్లో రూ.52,000 కోట్లు ఆవిరి!.. బినాన్స్‌పై చరిత్రలోనే అతిపెద్ద సైబర్ దాడి



ప్రపంచంలోనే అతిపెద్ద క్రిప్టోకరెన్సీ ఎక్స్ఛేంజ్ అయిన బినాన్స్‌పై చరిత్రలోనే అతిపెద్ద సైబర్ దాడి జరిగింది. కేవలం 20 నిమిషాల వ్యవధిలో హ్యాకర్లు సుమారు 6.3 బిలియన్ డాలర్ల (దాదాపు రూ. 52,000 కోట్లు) విలువైన క్రిప్టో ఆస్తులను దొంగిలించారు. ఈ భారీ హ్యాకింగ్ ఘటన తర్వాత బినాన్స్ తన సేవలను తిరిగి ప్రారంభించింది. వినియోగదారులకు నష్టం వాటిల్లకుండా చోరీకి గురైన ఆస్తులలో 95 శాతాన్ని తమ సొంత నిధులతో భర్తీ చేసినట్లు ప్రకటించింది. అక్టోబర్ 29న న్యూయార్క్ కాలమానం ప్రకారం, రాత్రి సమయంలో ఈ దాడి జరిగింది. బహుళ బ్లాక్‌చెయిన్‌లలోని హాట్ వాలెట్ల నుంచి హ్యాకర్లు వేగంగా నిధులను ఖాళీ చేశారు. ఈ దాడి వెనుక ఉత్తర కొరియా ప్రభుత్వ ప్రాయోజిత హ్యాకింగ్ యూనిట్ 'ట్రేడర్‌ట్రైటర్' (లాజరస్ గ్రూప్‌గా కూడా పిలుస్తారు) ఉందని అమెరికా ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్‌బీఐ) ఆరోపించింది. ఇదే గ్రూప్ 2025లో బైబిట్ ఎక్స్ఛేంజ్‌పై జరిపిన దాడిలో 1.5 బిలియన్ డాలర్లను దొంగిలించినట్లు గతంలో ఆరోపణలు ఉన్నాయి. బినాన్స్ సహ వ్యవస్థాపకురాలు, కో-సీఈవో యి హే అబుదాబిలోని తన నివాసంలో సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' చూస్తుండగా ఈ విషయం తెలుసుకుని వెంటనే అప్రమత్తమయ్యారు. సుమారు 100 మంది నిపుణులతో ఒక 'గ్లోబల్ వార్ రూమ్' ఏర్పాటు చేసి నష్ట నివారణ చర్యలు చేపట్టారు.

యూపీఐ ఆల్ టైమ్ రికార్డ్.. రోజువారీ లావాదేవీలు లక్ష కోట్లు!



భారత డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) సరికొత్త చరిత్ర సృష్టించింది. అక్టోబర్ నెలలో తొలిసారిగా యూపీఐ ద్వారా జరిగిన సగటు రోజువారీ లావాదేవీల విలువ రూ.1 లక్ష కోట్లు దాటింది. పండుగల సీజన్‌లో వినియోగదారులు భారీగా కొనుగోళ్లు జరపడంతో డిజిటల్ చెల్లింపులు రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) విడుదల చేసిన డేటా ప్రకారం.. అక్టోబర్‌లో యూపీఐ ద్వారా మొత్తం రూ.31.53 లక్షల కోట్ల విలువైన లావాదేవీలు జరిగాయి. నెలవారీ లావాదేవీల విలువ రూ.30 లక్షల కోట్ల మార్కును దాటడం ఇదే మొదటిసారి. ఇంతకుముందు 2026 మే నెలలో నమోదైన రూ.29.9 లక్షల కోట్లే అత్యధికం. లావాదేవీల సంఖ్య పరంగా చూస్తే, అక్టోబర్‌లో 25.47 బిలియన్ల ట్రాన్సాక్షన్లు జరిగాయి. అంటే రోజుకు సగటున 821 మిలియన్ల లావాదేవీలు నమోద య్యాయి. సెప్టెంబర్ నెలలో రోజువారీ సగటు లావాదేవీల విలువ సుమారు రూ.98,000 కోట్లుగా ఉంది. ప్రస్తుత పండుగల సీజన్ అమ్మకాలే ఈ రికార్డు స్థాయి పెరుగుదలకు ప్రధాన కారణంగా నిలుస్తోంది. దీనికి తోడు అక్టోబర్ నెలలో 31 రోజులు ఉండటం కూడా నెలవారీ లావాదేవీల సంఖ్య పెరగడానికి దోహదపడింది. ప్రస్తుతం దేశంలోని మొత్తం డిజిటల్ చెల్లింపుల్లో యూపీఐ వాటా సుమారు 89 శాతంగా ఉంది. దీంతో ఇది దేశంలోనే అత్యంత ఆధిపత్య చెల్లింపుల వేదికగా కొనసాగుతోంది.ఎండీఆర్ ఛార్జీల వాయిదా ప్రభావం యూపీఐ లావాదేవీలపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) ఛార్జీలను ప్రవేశపెట్టాలని ప్రతిపాదనలు వస్తున్న తరుణంలో ఈ రికార్డు వృద్ధి నమోదు కావడం గమనార్హం. వాస్తవానికి ఈ ఛార్జీలను ఎన్‌పీసీఐ గత నెలలోనే అమలు చేయాలని భావించింది. అయితే, పండుగల సీజన్‌లో అమ్మకాలపై ప్రభావం పడుతుందని వ్యాపార సంఘాలు, ఫిన్‌టెక్ కంపెనీలు, పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్ల నుంచి విజ్ఞప్తులు రావడంతో దీపావళి తర్వాత వరకు ఈ నిర్ణయాన్ని వాయిదా వేసింది. నవంబర్ రెండో వారంలో దీపావళి ఉండటంతో ఆ తర్వాతే ఎండీఆర్ ఛార్జీల అమలుపై స్పష్టత రానుంది.

కుల్దీప్ ను సిరీస్ మొత్తం పక్కనబెట్టడం ఆశ్చర్యంగా ఉంది: వెంకటపతిరాజు

టీమిండియా మేనేజ్‌మెంట్ వైఖరిపై భారత మాజీ స్పిన్నర్, సెలెక్టర్ వెంకటపతిరాజు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. ముఖ్యంగా మణికట్టు స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌కు తుది జట్టులో అవకాశాలు ఇవ్వకపోవడాన్ని తప్పుబట్టాడు. న్యూజిలాండ్‌తో ఇటీవల ముగిసిన ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో సిరీస్ గెలిచిన తర్వాత కూడా కుల్దీప్‌కు ఒక్క మ్యాచ్ కూడా ఆడే అవకాశం కల్పించకపోవడం తనను ఆశ్చర్యపరిచిందని అన్నాడు. వచ్చే ఏడాది జరగనున్న వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని కుల్దీప్‌కు మరిన్ని అవకాశాలు ఇవ్వాలని వెంకటపతిరాజు సూచించాడు. సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్ ఏర్పాటు చేసిన వర్చువల్ సమావేశంలో ఐఏఎన్ఎస్‌తో వెంకటపతిరాజు మాట్లాడుతూ, "పరిమిత ఓవర్ల క్రికెట్‌లో మణికట్టు స్పిన్నర్లు ఎంత విలువైన ఆస్తి అనేది మనందరికీ తెలుసు. అలాంటి ఆటగాడిని మూడు ఫార్మాట్లలోనూ జట్టులోకి తీసుకున్నప్పటికీ, బెంచ్‌కే పరిమితం చేయడం ఆశ్చర్యంగా ఉంది. అతడికి అంతర్జాతీయ మ్యాచ్‌లలో అవకాశం ఇవ్వనప్పుడు, కనీసం దేశవాళీ క్రికెట్ ఆడుకోవడానికైనా అనుమతించాలి. ఏ స్పిన్నర్ అయినా ఎక్కువ మ్యాచ్‌లు ఆడితేనే బౌలింగ్‌పై నియంత్రణ సాధిస్తాడు" అని స్పష్టం చేశాడు. ప్రస్తుత భారత బౌలింగ్ లైనప్‌లో వైవిధ్యం లోపించిందని, అందుకే ప్రత్యర్థి బ్యాటర్లు సులభంగా ఎదురుదాడికి దిగుతున్నారని రాజు విశ్లేషించాడు. "కుల్దీప్‌కు మరిన్ని అవకాశాలు ఇవ్వాలి. ఒకటి రెండు మ్యాచ్‌లు ఓడినా ఫర్వాలేదు. కానీ, అంతర్జాతీయ మ్యాచ్‌లలో ఒత్తిడిని తట్టుకుని బౌలింగ్ చేస్తేనే అతను మెరుగవుతాడు. ప్రస్తుతం అతను అంతర్జాతీయ క్రికెట్ ఆడటం లేదు, దేశవాళీ క్రికెట్‌కూ దూరంగా ఉంటున్నాడు. ఇది సరైన పద్ధతి కాదు" అని అభిప్రాయపడ్డాడు. ఇదే సమయంలో ఆల్-రౌండర్ అక్షర్ పటేల్ ప్రదర్శనపై కూడా రాజు స్పందించాడు. "అక్షర్ చాలా కాలంగా జట్టులో ఉన్నాడు. మంచి ఆల్-రౌండర్. కానీ ఇటీవల అతని బౌలింగ్‌లో వైవిధ్యం కాస్త తగ్గింది. గతంలో



చాహల్-కుల్దీప్ లేదా అశ్విన్-జడేజా లాంటి స్పిన్ జోడీలు మ్యాచ్‌లను గెలిపించేవి. ఇప్పుడు అక్షర్‌కు మరో ఎండ్‌లో వికెట్లు తీసే బౌలర్ మద్దతు కొరవడింది. అతను తన బాధ్యతను గుర్తించి మరింత మెరుగ్గా రాణించాలి" అని సూచించాడు. రవీంద్ర జడేజాను వన్డే జట్టు నుంచి తప్పించడం చూస్తుంటే, జట్టు యాజమాన్యం అతని విషయంలో ఓ నిర్ణయం తీసుకున్నట్లు కనిపిస్తోందని రాజు వ్యాఖ్యానించాడు. రాబోయే ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ అనుభవం జట్టుకు చాలా కీలకమని, వారు ఫిట్‌గా ఉన్నంత కాలం జట్టుకు విలువైన సంపద అని అన్నాడు. ప్రపంచకప్‌కు ముందు వారు వీలైనన్ని ఎక్కువ మ్యాచ్‌లు ఆడాలని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం భారత జట్టు బ్యాటింగ్‌తో పోలిస్తే బౌలింగే ప్రధాన ఆందోళనగా మారిందని, సరైన బౌలింగ్ కాంబినేషన్‌ను కనుగొనడంపై సెలెక్టర్లు, జట్టు యాజమాన్యం దృష్టి పెట్టాలని వెంకటపతిరాజు హితవు పలికాడు.

రైజింగ్ స్టార్స్ ఆసియా కప్: భారత-ఏ కెప్టెన్‌గా తిలక్ వర్మ.. జట్టులో హేమాహేమీలకు చోటు!

ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) నిర్వహించనున్న పురుషుల రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ కోసం భారత-ఏ జట్టును బీసీసీఐ సెలక్షన్ కమిటీ ప్రకటించింది. యువ సంచలనం తిలక్ వర్మకు జట్టు సారథ్య బాధ్యతలు అప్పగించగా, ఐపీఎల్‌లో రెండుసార్లు టైటిల్ గెలిచిన జట్టులో కీలక పాత్ర పోషించిన రజత్ పటిదార్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఈ టోర్నమెంట్ నవంబర్ 19 నుంచి 29 వరకు ఖతార్‌లోని దోహా వేదికగా జరగనుంది. 15 మంది సభ్యులతో కూడిన ఈ జట్టులో కీలక ఆటగాళ్లకు చోటు దక్కింది. వికెట్ కీపర్లుగా ప్రభ్‌సిమ్రన్ సింగ్, కుమార్ కుశాగ్ర ఎంపికయ్యారు. వారితో పాటు అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ, రింకూ సింగ్, ప్రిన్స్ యాదవ్, సూర్యాంశ్ షెడ్గే, షాబాజ్ అహ్మద్, హర్ష్ దూబే వంటి ప్రతిభావంతులైన ఆటగాళ్లు జట్టులో ఉన్నారు. గాయం కారణంగా కొంతకాలంగా ఆటకు దూరమైన సీమ్ బౌలింగ్ ఆల్-రౌండర్ హర్షిత్ రాణా పూర్తి ఫిట్‌నెస్ సాధించి జట్టులోకి పునరాగమనం చేశాడు. తనుష్ కోటియన్, విప్రాజ్ నిగమ్, అర్షద్ ఖాన్‌లతో జట్టు కూర్పు సమతూకంగా కనిపిస్తోంది. గత ఏడాది దోహాలో జరిగిన టోర్నీలో పాల్గొన్న భారత-ఏ జట్టుతో పోలిస్తే ఈసారి సెలక్టర్లు భారీ మార్పులు చేశారు. గత జట్టు నుంచి కేవలం వైభవ్



సూర్యవంశీ, సూర్యాంశ్ షెడ్గే, హర్ష్ దూబే మాత్రమే తమ స్థానాలను నిలబెట్టుకున్నారు. గత కెప్టెన్ జితేష్ శర్మ, వైస్ కెప్టెన్ నమన్ ధిర్‌లతో పాటు పలువురు ఆటగాళ్లను వివిధ కారణాలతో ఎంపిక చేయలేదు.

స్పోర్ట్స్

2008 నాటి పరిస్థితులు వేరు.. ఇప్పుడు ఐపీఎల్ క్యాలెండర్ మార్చాలి: లలిత్ మోదీ



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) వ్యవస్థాపకుడు లలిత్ మోదీ, టోర్నమెంట్ నిర్వహణలో భారీ మార్పులకు పిలుపునిచ్చారు. ప్రస్తుతం మార్చి-మే నెలల మధ్య జరుగుతున్న ఐపీఎల్‌ను అక్టోబర్-ఏప్రిల్ మధ్య కాలానికి మార్చాలని, జనవరిలోనే ప్రారంభించి మ్యాచ్‌ల సంఖ్యను 94కి పెంచాలని సంచలన ప్రతిపాదన చేశారు. ఈ మార్పులకు వీలుగా అంతర్జాతీయ క్యాలెండర్‌ను సర్దుబాటు చేసేందుకు ఐసీసీ చైర్మన్ జై షా చొరవ చూపాలని ఆయన కోరారు.క్రిక్‌బజ్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో లలిత్ మోదీ తన ప్రణాళికలను వివరించారు. "2008లో ఐపీఎల్ ప్రారంభిం చినప్పుడు ఏప్రిల్-మే నెలలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి, ఇప్పుడు పరిస్థితులు మారాయి. అప్పట్లో ఎనిమిది జట్లతో 59 మ్యాచ్‌లు ఉండేవి, కానీ ఇప్పుడు బీసీసీఐ జట్ల సంఖ్యను 10కి పెంచింది. 10 జట్లతో పూర్తిస్థాయి హోమ్ అండ్ అవే పద్ధతిలో టోర్నీ నిర్వహించాలంటే 94 మ్యాచ్‌లు అవసరమవుతాయి. ఇది పాత ఫార్మాట్‌తో పోలిస్తే దాదాపు 60% అధికం" అని ఆయన పేర్కొన్నారు. టోర్నమెంట్ చివరి దశలో వేడి, తేమ కారణంగా ఆటగాళ్లు, ప్రేక్షకులు ఇబ్బంది పడుతున్నారని మోదీ అన్నారు. మ్యాచ్‌ల సంఖ్య పెరిగినప్పుడు, అదే తక్కువ సమయంలో టోర్నీని ముగించడం వల్ల ఆటగాళ్లపై తీవ్ర ఒత్తిడి పడుతుందని, దీన్ని అధిగమించాలంటే సుదీర్ఘ సీజన్ అవసరమని వాదించారు. "ఫుట్‌బాల్ లీగ్స్ మాదిరిగా వారాంతపు మ్యాచ్‌లు, సరైన సమయాలు, సౌకర్యవం తమైన స్టేడియం వాతావరణం కల్పించడం ద్వారా అభిమానులకు మెరుగైన అనుభూతిని అందించవచ్చు" అని ఆయన తెలిపారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com